
# తెలుగు జ్యోతి

తెలుగు కళా సమితి వారి సారస్వత మాస పత్రిక

# Telugu Jyothi

*A Literary Magazine*
*from The Telugu Fine Arts Society, Inc.*

GREETINGS FOR NEW YEAR & SANKRANTHI TO OUR READERS



పాఠకులకు నూతన వత్సర సంక్రాంతి శుభాకాంక్షలు

**TFAS Home Page URL address: http://shell.idt.net/~jonnada1**

Bulk Rate
US Postage

Address Correction Requested

**January 1997**

# ABSON IMPORTS, INC.

**1628 Oak Tree Road, Suite #4**
**Edison, NJ 08820 (opp. Burger King)**
**Tel: (908) 205-1515; Fax: (908) 205-1516**

email: absil@aol.com

**On other days by appointment only**

నాణ్యత కలిగి అపురూప నైపుణ్యతతో తీర్చిదిద్దిన


మా షోరూమును సందర్శించండి

మీ సలహాలు మాకు అత్యంత ప్రీతికరం

**We carry Freshwater Pearls, Coral, Goldstone, Jade & Semi-Precious Beads, Readymade Semi-Precious Stone Necklaces ... and much, much more! You are invited to come and visit our new showroom and**

## TAKE ADVANTAGE OF OUR GOOD QUALITY & PRICES

***On Other Days By Appointment Only***



**From the President:** January 1997

Dear Members/Guests:

Let me first wish you a happy, healthy and very prosperous New Year! We are fast approaching the milennium with all the ensuing changes.

Last year, we continued the pattern of organizing programs that was established when our association was founded in 1984 with me as its Founder-President. At that time, we patterned our activities to meet needs of our young children, who were going through Sunday Telugu Schools, learning classical music (both vocal and instrumental), Bharatanatyam dance and various other art forms. In order to provide a stage for these youngsters and any of their talented parents, we decided to organize two programs per year - one was Ugadi and the other Deepavali. This formula worked very well for my generation and helped our children immensely as they were growing up.

Now, children of our generation have grown, completed their college education, pursuing various careers and someeven got married. Further, my generation is making plans for their sunset years. Interest in our association activities ahs diminished as the needs of our generation are changing. This is manifesting itself as low turn out at our programs. This change in "market conditions" for our "products" was first observed by predecessor Mr. Satyam Srikonda, even though trends were there before him.

Based on my last year's experience, I observed that as an organization, we need to adapt to changing circumstances if we want to survive beyond the year 2001. We need to introduce change now, in order to make it relevant to the next generation and give them opportunities to organize programs that shall meet their needs and those of their children. This year, instead of Ugadi, we plan to have a program organized by this generation. We are also planning to take a market segment view of our community's interests and plan to introduce various other programs that meet needs of different market segments (including my generation). This effort will succeed only if our next generation is willing to becme agents of change and take a leadership role in organizing our association's activities. I sincerely encourage them to do so for their children's sake. We are living in a very complex society and, based on our generation's experience, we should emphasize that community affiliation is essential to survive in these changing times.

In summary, we want to make 1997 a year of change for TFAS and to make TFAS relevant for the next generation!

Rama K. Jonnada
President, TFAS

**TFAS Home Page URL address: http://shell.idt.net/~jonnada1**


Tel:(212) 888-3900

Fax: (212) 888-4783

**SVR SECURITIES, INC.**
155 E. 55TH STREET..SUITE 4K
NEW YORK, NY 10022
Member NASD/SIPC

Vaikunta Murty Gulivindala
*President*

(800) 469-5592

*SVR* is successful brokerage house offering a wide range of investment choices. Our investment philosophy consists of capital preservation, growth, personalized service and client satisfaction.

SVR

*Investment Choices*

*STOCKS & BONDS
*Treasuries & Options
*IRA and Pension Plans
*Mutual Funds
*Zero Coupon Bonds & CD's

*Accounts Insured up to $50 million*

*Clearing Agent*
*Pershing/DLJ Secutities*

*Traders and Broker Inquiries welcome!*

# తెలుగు జ్యోతి

************************************

సంపుటి:14 జనవరి 1997 సంచిక:1

************************************

## THE TELUGU FINE ARTS SOCIETY, INC.

(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)
450 Westend Ave. # 60, North Plainfield, NJ 07060

తెలుగు కళా సమితి



**Board of Trustees**
**1996 & 1997**

*President*
Dr. Rama K. Jonnada
77 Hillcrest Av.
Morristown, NJ 07960
P: (201) 267-1764
F: (201) 455-0874
e-mail: jonnada1
@chelsea.ios.com

*Secretary*
Mr. Raghav Ponnaluri
450 West End Av. # 60
No. Plainfield, NJ 07060
P: (908) 754-2063

*Treasurer*
Mr. Seshu Tatikola
P : (908) 238-1681
F: (908) 613-8842

**Committees**

*Special Programs*
Dr. D. Srinivasa Rao
P: 914-838-0840
e-mail: dsr@vnet.ibm.com

*Telugu Jyothi Publshing*
Mr. Diwakar Peri
(908) 346-1794

**Editor, Telugu Jyothi**
Dr. Kidambi Raghunath
1 Woodlake Drive
Piscataway, NJ 08854
P: (908)-463-0876
F: (908)-463-1221
e.mail:raghu@webspan.net

**Associate Editor**
Dr. Murty Bhavaraju
1061 Vail Road
Parsippany, NJ 07054
P: (201) 334-4586
F: (201) 334-9086
**email: murtypbhavaraju**
**@worldnet.att.net**


## మామాట

పాఠకులందరకూ నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు. తెలుగు కళాసమితి మొదలుపెట్టి 13 సంవత్సరాలయింది.ఇది తెలుగు జ్యోతి 157వ సంచిక. ఇన్ని సంవత్సరాలుగా అమెరికాలో ఎన్నో ఒడిదుడుకులకు తట్టుకుని ప్రతినెలా క్రమం తప్పకుండా వెలువడుతున్న సంచిక ఇది ఒక్కటేనంటే అతిశయోక్తి కాదు. దీని వెనుకనున్న సంపాదకవర్గపు, రచయితల, పాఠకుల సహాయసహకారాలే ఈ విజయానికి కారణం. తెలుగు కళా సమితి అమెరికాలోని తెలుగువారికి తెలుగు సంస్కృతి, సాహిత్యము, చరిత్రలకు చేరువకావాలని, మన భావితరమునకు మన రీతులను తెలియజెప్పడానికి వెలువడింది. అయితే ఆనాటి తెలుగువారు, వారి పిల్లలు కార్యక్రమాలలో విరివిగా పాల్గొంటూ మన సంస్కృతికి దగ్గరయ్యారు. కానీ, వర్తమానంలో కార్యక్రమాలలో ఆహూతుల సంఖ్య క్రమక్రమంగా తగ్గుతూవస్తున్నది. ఈనాటి తెలుగువారు అసలు ఎక్కడా కనపడడంలేదు. అంటే వారికీ, వారి పిల్లలకూ మన సంస్కృతి అవసరంలేదా అని ప్రశ్నించుకోవలసి వస్తున్నది. ఆనాడు యేడాదిలో రెండు మూడు వనవిహారకార్యక్రమాలు ఉండేవి. అందరూ ఉత్సాహంగా పాల్గొని సుహృద్భావానికి పరస్పర సమాలోచనలకు, పిల్లలలో సంఘీభావ పెంపుదలకు తోడ్పడేవి. అయితే రానురానూ ఈ వనవిహారాలకు వచ్చేవాళ్ళ సంఖ్య తగ్గిపోవడంవల్ల వాటిని మానివేయడం జరిగింది. సంవత్సరంలో రెండు కార్యక్రమాలను - ఉగాది, దీపావళి- ఏర్పాటు చేయడం జరిగింది. అయితే ఈ రెండు కార్యక్రమాలలో కూడా వస్తున్నవారి సంఖ్య తగ్గిపోయింది. ఇందుకుతోడు ఆడిటోరియమ్, పోస్టల్, భోజన ఖర్చులు మూడింతలు పెరిగాయి. కార్యక్రమాలకు సహాయం చేసేవారి సంఖ్యకూడా తగ్గింది. వంటలు చేసే వారెవరూ ముందుకు రాకపోవడం వల్ల గత మూడు సంవత్సరాలుగా వ్యాపారస్థులకు ఈ ప్రక్రియనందజేయడం జరిగింది. అందువల్ల కూడా ఖర్చులు పెరిగాయి. తెలుగు జ్యోతి ఖర్చులు కూడా పెరుగుతున్నాయి. ఇప్పుడు ప్రతి ప్రతికి రెండు డాలర్లపైనే అవుతున్నది. అయితే ఎక్కువమంది ఆర్థికంగానూ, స్వచ్ఛందసేవాపరంగానూ సహాయాలనందించ గలుగుతే మన సమితి, మన జ్యోతి నిరాటంకంగా, నిరంతరంగా కొనసాగుతుంది. మీ ఆలోచనలను మాకు చెప్తారుగా...........

ఇప్పటికింతేమరి..ఇట్లు తమనేస్తం..........కి.ర.

## విషయసూచిక


| | |
|---|---|
| 1. From the President......... | 3 |
| 2. మామాట.................. | 4 |
| 3. తోడయ్యే వయసు...కథ...కోరుకొండ సత్యానంద్. | 5-7 |
| 4. సంక్రాంతి శోభ......గేయం.... సుప్రభ..... | 7 |
| 5. Be Happy! Be Happy!..Poem....Srinivas | 7 |
| 6. హైదరాబాదులేఖ......ముదిగొండ శివప్రసాద్..... | 9 |
| 7. సంక్రాంతి...గేయం....లక్ష్మిరావు కాళ్ళకూరి.......... | 10,11 |
| 8. కారణం...కథ... వేమూరి వేంకటేశ్వరావు...... | 13,-15 |
| 9. ఇల్లాలి ముచ్చట్లు....పురాణం సీత .... | 17 |
| 10. రూమ్.....కవిత......వాసు........ | 19 |
| 11. రాజాలక్ష్మి అవార్డుల సమాచారం..... | 20,21 |
| 12. ఇరవయ్యోశతాబ్దం కవులు..కల్లూరి శ్యామల....... | 23 |
| 13. సత్యవాక్కు...పద్యములు..శంకరమంచి శ్యాంప్రసాద్... | 25 |
| 14. శ్రీ మెహరుబాబాను..పాట...మంత్రవాది శ్రీరామ్మూర్తి..... | 25 |
| 15. ప్లీజ్....హెల్ప్....గేయం...దివాకర్ పేరి....... | 25 |
| 16. మెఱపులు....వేమూరి వేంకటరామనాధము.... | 26,27 |
| 17. Calendar Information....Penta Venkata Rao | 28,29 |
| 18. భయం...కథ.....మాధవ్...... | 30,31 |
| 19. Matrimonials....... | 33 |
| 20. కాటువేసిన కాలం...గేయం..దూపాటి..... | 34 |
| 21. Something called love....Bulusu Lakshman..... | 34 |
| 22. శతావధానం....గేయం.... సుప్రభ...... | 34 |
| 23. క్రొత్త చిగుర్లు..గేయం.. సునీత.... | 35 |
| 24. ఎవరురా గతి నీకు..కథ...ఒగేటి ఇందిరాదేవి... | 36,37 |
| 25 Application Form............ | 32 |


EDITORIAL COMMITEE: We are in the process of reorganizing this committee. A new committee will come into existence in February, 1997.

++++++++++++++++++++++++++++++++++++++++++++++++


ADVERTISEMENT DONATIONS:
Inside full page: $300, Half Page:$175, Quarter Page: $100 per year. For cover ads please calll the editor. Our year starts in January and we usually prorate the ads thru December.


**************************************************

The articles published and the views expressed are those of the authors only and not necessarily reflect the opinions of either the editors or The Telugu Fine Arts Society.

==========================================



We acknowledge with thanks Mr. Thotakura Raghu, Editor and the Management of Andhra Jyothi weekly and Mr. K.V. Govinda Rao, Editor of Wisdom Magazine for permitting us to publish articles from their magazines.........TFAS & TJ Committees.


==========================================

# తోడయ్యే వయసు

నాకు అమ్మ తప్ప నాన్న తెలీదు. నేను పుట్టిన కొన్నాళ్ళలోనే ప్రమాదవశాత్తూ పోయారట నాన్న. అమ్మకు నేను. నాకు అమ్మ. అమ్మ చాలా తెలివైంది. చాకచక్యం గలది. అందుకే ఒంటరి జీవితం నెగ్గుకు రాగలిగింది.

న్యూజెర్సీ కథ



– కోరుకొండ సత్యానంద్

అలాంటి అమ్మ దగ్గర నేనో విషయం దాచాను. దాన్నెలా అమ్మకు చెప్పాలో తెలియక తిమమక పడుతున్నాను. భయపడుతున్నాను కూడా.

అదే అన్నాను ఉత్తమ్‌తో.

"మన స్నేహం మనకు తెలియకుండానే ప్రేమగా మారిపోయింది. కానీ మన గురించి అమ్మకు ఎలా చెప్పాలో తెలియడంలేదు ఉత్తమ్"

"నువ్వేమీ చెప్పకు. మీ అమ్మగారివి పరిచయం చెయ్యి చాలు. మిగతాదంతా నేనే చెప్తాను."

"అమ్మో ..."

"భయం ఎందుకు హర్షితా. నేను మాట్లాడకపోయినా నీ మాటల్లో మీ అమ్మగారేమిటో తెలిసింది. నిన్ను జీవితాంతం ప్రేమించగలననీ, పోషించగలననీ నిరూపించుకోగలిగితే మన ప్రేమను కాదనరు."

"మరి మీ డాడీ ఒప్పుకుంటారా?"

"తప్పకుండా – అమ్మా నాన్నా చేస్తే ప్రతీ ఒక్కరూ పెళ్ళి చేసుకుంటారు. భార్య అని ఒకమ్మాయిని తెచ్చి ప్రక్కన పెడితే ఎవరైనా ఏలుకుంటారు. ప్రేమించే హృదయంతో, ఏలు

కౌగలిగే ధైర్యంతో కోరుకున్నవాళ్ళని సొంతం చేసుకోవడం అందరూ చేయలేరు – అని ఒక సారి మా కజిన్తో అంటుంటే విన్నాను. కాబట్టి మా డాడీ కాదనరన్న నమ్మకం నాకుంది"

ఉత్తమ్ మాటలు విన్నాక నాకు ధైర్యం వచ్చింది. డిగ్రీ అయిపోయాక అమ్మకు ఉత్తమ్‌ని పరిచయం చేద్దామని అనుకున్నాను.

డిగ్రీ పరీక్షలు అయిపోయాయి. ఇంక రేపో మాపో సమయం చూసుకొని ఉత్తమ్‌ని తీసుకెళ్ళి అమ్మకు పరిచయం చేద్దామనుకుంటున్నాను. సరిగ్గా అలాంటి సమయంలో అమ్మ 'ఆ' విషయాన్ని చెప్పింది.

ఆ విషయం చెప్పిన అమ్మ అయితే అలాగే, ఎప్పటిలాగే, మామూలుగానే వుండగలిగింది గానీ నేను మాత్రం రాత్రంతా నిద్రలేకుండానే గడిపాను. ఆలోచనల్తోనే కాదు, ఆవేదనతో కూడా!

రాత్రి పదిగంటలవుతుందేమో, కిచెన్లో పని పూర్తిచేసుకొని అమ్మ నా దగ్గరకు వచ్చింది. చదువుతున్న మాగజైన్లోంచి అమ్మ వైపు చూశాను. అమ్మ చూపు ఎప్పటిలాగానే ప్రశాంతంగా వుంది. అయితే, నావైపు తదేకంగా చూస్తున్నట్టుగా వుంది.

"ఏంటమ్మా ...?" అన్నాన్నేను. అమ్మేమీ మాట్లాడలేదు. నావైపే చూస్తూంది. చదువుతున్న పుస్తకాన్ని ప్రక్కన పడేశాను.

"అమ్మా. అదోలా వున్నావేంటి?" అమ్మ వైపు తిరిగి అడిగాను.

"నీతో ఓ విషయం చెబుదామనుకుంటున్నానమ్మా..."

"ఏంటమ్మా?" ఆసక్తిగానూ, అదోలానూ అడిగాను.

"విన్న వెంటనే కంగారుపడకు. స్థిమితపడి ఆలోచించు. నీ అభిప్రాయం మీదే నా నిర్ణయం ఆధారపడి వుంటుంది."

సౌమ్యంగా వుండే అమ్మ కంఠంలో నాకు తెలిసిన అమ్మ మనసుని క్రమ్మేస్తూ మరో క్రొత్త మనసు కన్పిస్తుంటే విచలితురాల్ని అయ్యాను. నా ఫీలింగ్స్‌తో ఎటువంటి సంబంధమూ పెట్టుకోకుండా అమ్మ పెదవులు కదిలాయి.

"అమ్మా" గట్టిగా అరిచాననుకున్నాను. కానీ పూడుకుపోయిన గొంతులో స్వరం చిక్కుకుపోయి బయటకు వచ్చింది కాదు.

నా ముఖంలో భావం అర్థం చేసుకుందేమో ... "ముందే చెప్పాను కదా" నా కళ్ళలోకి చూస్తూ "ఆలోచించకుండా నీ అభిప్రాయం చెప్పకు. అవసరమైన సమయం తీసుకొని ఆలోచించు. అన్నివిధాలా సంతృప్తిపడ్డాకే నీ అభిప్రాయం చెప్పు" అని అటుప్రక్కకి తిరిగి పడుకుంది.

అమ్మ రోజూ లైటార్పి పడుకొనేది. అమ్మ మరచిపోతే నేను ఆర్పేదాన్ని. లైటుంటే నిద్రపట్టని నాకు రాత్రంతా ఆలోచనల్తోనే నిద్రపట్టిందికాదు.

నాలుగురోజుల తర్వాత అమ్మ అడిగింది. "నేను చెప్పిన విషయం ఆలోచించావా?"

"ఇంకా ఏమీ ఆలోచించలేదు"

"ఆలోచించమని చెప్పి నాలుగురోజులయ్యింది కదా?"

"... ... ..."

"కాదంటే చెప్పెయ్. నేనూ చెప్పేస్తాను."

"ఒప్పుకున్నట్టు చెప్పేసే వుంటావు కదా?"

"చెప్పేను. నువ్వొప్పుకుంటేనే నేనొప్పుకుంటానని చెప్పేను."

"మరి నా విషయం?"

"నీకెలాంటి లోటూ రాదు. నీ జీవిత గమనంలో ఏ తేడా వుండదు. అందుకు హామీ ఇస్తాను. ఇప్పిస్తాను."

"... ... ..."

"ఆలోచించుకోడానికి టైముంది. తొందరేం లేదు. నీ ఆలోచన తర్వాతే ఏదైనా మొదలవుతుంది."

"ఆలోచించేదేమీ లేదు. చెప్పాల్సిన విషయం ఒకటుంది."

"ఏమిటి?"

"నేను ఉత్తమ్ అనే అబ్బాయిని ప్రేమించాను. ఇద్దరమూ పెళ్ళి చేసుకుందామనుకున్నాము"

అమ్మ ఏ మాత్రం ఆశ్చర్యపోయినట్లు లేదు. చిన్నగా నవ్వినట్లు మాత్రం అన్పించింది. నేను సీరియస్‌గానే వున్నాను.

"నీ మంచి చెడ్డలు చూడాల్సినదాన్ని. అంతే కాదు. నీ ఇష్టాఇష్టాల్ని నెరవేర్చాల్సినదాన్ని కూడా. ఆ అబ్బాయిని తీసుకురా. మాట్లాడతాను"

"ముందు నీ విషయం ఆ అబ్బాయికి చెప్పాలి. అతను అందుకు అంగీకరిస్తేనే అతన్ని నీకు చూపిస్తాను."

"ఆ అబ్బాయి అంగీకరించాలా?"

"అక్కర్లేదు. ఆ అబ్బాయికి ఇష్టం లేకపోతే నన్ను మరచిపొమ్మని చెప్తాను"

"నాకోసం త్యాగం చేస్తున్నావా?"

"కాదు. నీకు అడ్డు రాగూడదని అనుకుంటున్నాను."

"నువ్వు నాకెప్పుడూ అడ్డు కావు. నేనెప్పుడూ అలా అనుకోలేదు. ఏదెలా జరిగినా మనం కలిసి వుండేలాగే నా నిర్ణయాన్ని మలుచుకుంటాను. అలసిన నా మనసు సేదనాశిస్తూంది. అది స్వార్థం కాదు. అందుకే నీ ముందు పెదవి కదిపాను. అదీ అర్థం చేసుకుంటావనే. నిన్నెప్పుడూ దూరం చేసుకోను. నీ జీవితాన్ని కూలద్రోయను. నీ మనసునీ, నీ ప్రేమనూ చంపెయ్యను..."

అమ్మ గొంతులో తొణికిసలాడిన భావానికి నేను చలించిపోయాను. అమ్మ కళ్ళముందు పెరిగిన నేను అమ్మను అర్థం చేసుకోలేకపోయానేమోనని, అమ్మను కష్టపెట్టానేమోనని బాధ కలిగింది నాకు ఆ క్షణంలో. అమ్మ కళ్ళల్లో అయితే నీళ్ళు తిరగలేదుగానీ నా కళ్ళు మాత్రం సజలాలైనాయి.

మర్నాడు ఉత్తమ్‌ని కలిశాను. తన ధోరణిలో మాట్లాడుకుంటూ వెళ్ళిపోతున్న ఉత్తమ్‌తో అసలు విషయం మాట్లాడ్డానికి అవకాశం చిక్కింది కాదు చాలాసేపు. ఉత్తమ్ మాటల్ని కట్ చేస్తూ కాస్త సీరియస్‌గానే అన్నాను... "ఈరోజు నీతో ఓ విషయం చెప్దామని వచ్చాను. కాస్త వింటావా?"

ఉత్తమ్ వాక్ప్రవాహం ఆగింది. నవ్వుతున్న ముఖంలో అలర్ట్‌నెస్ చోటుచేసుకుంది. "ఏమిటి?" అని అడిగాడు.

"అమ్మ ... అదే మా అమ్మ ..." తల వంచుకొని "పెళ్ళి చేసుకోవాలనుకుంటూంది" చెప్పాల్సింది సింపుల్‌గా, సూటిగా చెప్పేయగలిగానుగానీ గొంతులో అదేమిటో చాలా మార్పొచ్చింది. ఉత్తమ్ ఏమీ మాట్లాడకపోయేసరికి తలెత్తి చూశాను. ఉత్తమ్ నావైపే చూస్తున్నాడు.

ఆశ్చర్యపోతాడనుకున్నాను. భయపడ్డాను కూడా, నన్నో పురుగుని చూపినట్టు చూస్తాడేమోనని. కానీ ఆశ్చర్యపోవడం నావంతయ్యింది. "నువ్వేమైనా తప్పు చేశావా?" అని అడగడంతో.

ఉత్తమ్ అడిగింది అర్థంకాలేదు నాకు.

"ఏమీ లేదు. తప్పు చేసినందాన్లా తలదించుకొని చెప్తుంటేనూ ..."

"అవును అమ్మ చెప్పిన మాటలు విన్నప్పుడు నాకైతే ఆశ్చర్యమే కలిగింది. నోట మాట రాలేదు. మెదడు మొద్దుబారిపోయింది చాలా సేపు"

"అయితే నేనూ నీలాగే ఫీలవ్వాలన్నమాట"

ఏమిటన్నట్లు ఉత్తమ్ వైపు చూశాను. నా చేతిని తన చేతిలోకి తీసుకొని "మా డాడీ

కూడా పెళ్ళి చేసుకుంటున్నారు" ఉత్తమ్ తల దించుకోలేదు, నా కళ్ళల్లోకి చూసి చెప్పాడు. చెప్తున్నప్పుడు గొంతులో ఎలాంటి మార్పూ కలగలేదు.

నేను మాత్రం "అరె, మీ డాడీ కూడానా?"

"అవును. నిన్ననే చెప్పారు. ఇక్కడ్నుంచి మనం వెళ్ళబోయే ముందు చెప్దామనుకున్నాను. అంతలో నువ్వూ ఇలాంటి న్యూసే చెప్పావు. గమ్మత్తుగా వుంది కదూ? ఇంతకూ మీ కాబోయే డాడీ ఎవరు?"

"తెలీదు. అమ్మకూడా చెప్పలేదు. నా అభిప్రాయాన్ని చెప్పమంది. నేను సరేనంటే అతనికి చెప్తుందట. అతన్ని అప్పుడు చూపిస్తుందేమో"

"మా డాడీ కూడా ఆమెని చూపించలేదు. త్వరలో చూపిస్తానన్నారు. ఇంతకూ నీ అభిప్రాయాన్ని మీ అమ్మగార్కి చెప్తావా?"

"లేదు. నీ అభిప్రాయం తెలుసుకొని చెప్తానని చెప్పేను."

"అంటే మన విషయం మీ అమ్మగారితో చెప్పేసావన్నమాట. పోన్లే. ఈ రకంగానైనా నీకు ధైర్యం వచ్చింది."

"ఇంతకూ అమ్మతో ఏం చెప్పమంటావ్?"

"ఈ విషయంలో నా అభిప్రాయం దేనికి. నేను కాదంటే మీ అమ్మగార్ని వ్యతిరేకిస్తావా?"

"కాదు. నిన్ను వదులుకుంటాను."

"అమ్మో పైకి కన్పించవుగానీ నువ్వు చాలా డేంజర్ సుమా. నన్నే వదులుకుంటావా, నువ్వు లేకుండా నేను బ్రతకగలనా?" ఉత్తమ్ అన్న తీరుకి, అభినయానికీ నవ్వలేకుండా వుండలేకపోయాను. ఉత్తమ్ అంతలోనే గంభీరంగా మారిపోయాడు.

"హర్షితా. ప్రేమైనా ఇష్టమైనా ఏర్పడ్డానికి మనసేగానీ వయసుతో నిమిత్తం లేదు. నిజానికి ఒకరికొకరు తోడయ్యేది వయసులో వున్నప్పుడు కాదు. వయసుడిగినప్పుడు. ఆకర్షణ ప్రేమై, అది పరిపక్వమయ్యేదీ అప్పుడే. మీ అమ్మగారు, మా డాడీలాంటి వాళ్ళలా కొంతమందికి ఆ అదృష్టం వుండదు. శారీరక సేవలకే కాదు, మానసిక సేదకూ తోడు కావాల్సింది ఇప్పుడే. నిజమైన ప్రేమ ఉద్భవించేదీ ఇప్పుడే. కొడుకులైనా, కూతుళ్ళైనా దాన్ని అర్థం చేసుకోవాలి. సహకరించాలి. వాళ్ళ మనసెరిగి ప్రవర్తించాలి ..."

ఉత్తమ్ అలా మాట్లాడుతుంటే చలించిపోయాను. ఇంత లోతుగా ఆలోచించగలడని ఎప్పుడూ అనుకోలేదేమో, రెప్పలు వేయకుండా అలా చూస్తూ వుండిపోయాను.

ఆ నెలలో డిగ్రీ రిజల్ట్సు వచ్చాయి. ఫస్ట్క్లాసొచ్చింది నాకు. ఆ సంవత్సరంలోనే ఉత్తమ్కీ, నాకూ పెళ్ళి జరిగింది. మమ్మల్ని ఉత్తమ్ తల్లిదండ్రులూ, మా అమ్మానాన్నలూ మనస్ఫూర్తిగా ఆశీర్వదించేరు.

ఆ రెండు క్రొత్త జంటల కళ్ళల్లో వెలుగు మా రెండు జతల కళ్ళల్లో ప్రతిఫలించింది!

# సంక్రాంతి శోభ

వచ్చింది వచ్చింది సంక్రాంతి పండుగ
తెచ్చింది తెచ్చింది శోభలను మెండుగ

పైడివన్నెలతోడ ధాన్యరాశులతోడ
పల్లెసీమలు అన్ని పొంగిపొరలుచునుండ

ముద్దబంతులతోడ రంగవల్లులతోడ
గొబ్బిముద్దల తోడ వాకిళ్ళు అలరారుచుండ

హరినామభజనలు హరిదాసుకీర్తనలు
వాడవాడలయందు మారుమ్రోగుచునుండ

పచ్చనీ గడపలతో మెండైన సిరులతో
ప్రతియిల్లు గ్రామాల పొంగారుచునుండ

రంగురంగుల వస్త్రాల చిరుగంట మువ్వల
గంగిరెద్దులు యెన్నొ వీధివీధుల తిరుగాడ

చిరుతవామనుడై శౌరి బలిని త్రొక్కిన కథలు
ఉత్తరాయణ కాలమున భీష్ముడందిన గతులు
మనసు మనసునరోజు తారాడుచుండ

భోగిమంటల తోడ బొమ్మకొలువులతో
పశులసంపద తోడ పాడిపంటల తోడ

వన్నెవన్నెల విరుల పొంగిపొరలెడు సిరుల
గ్రామసీమలు యన్ని నేడు వర్ధిల్లుచునుండ

వచ్చింది వచ్చింది "సంక్రాంతి పండుగ
తెచ్చింది తెచ్చింది శోభలను మెండుగ

– సుప్రభ

**Morristown, NJ**

# Be Happy! Be Happy!!

ఇలా invalid ఎన్నాళ్ళు?....ఎన్నేళ్ళో??
మా ఆవిడ మాత్రం మీరు చేయగలిగిందేమీలేదు!
ఉన్నదానికే, మాటామంతీ ఉందిగా,
సంతోషించండి.....Be happy.. అంటుంది.

నాకన్నా పసివాడే నయం
మాటలేకపోయినా నడవగలడు
తిండి తినగలడు, నవ్వగలడు!
నాకు నవ్వుదామన్నా రాదే! ఏం చూసి నవ్వాలి?

నా పనులు నేను చేసుకోలేనే!
కాగితం మీద కలం పెట్టలేనే!
ఉద్యోగం, కారు డ్రైవింగు లేదే!
మరి దేన్ని చూసి నవ్వాలి!! కానీ,
మా ఆవిడ మాత్రం....Be happy.. అంటుంది.

ఈ మధ్య గుండెకు మరమ్మత్తు,
ప్రోస్టేట్కు రిపేర్లతో
దైనిక ప్రకియలకే లోటొచ్చింది.
ఈ స్ట్రోక్తో మాటిమాటికి బుర్రలో షీజర్స్,
చేతుల్లో స్పాజమ్స్, టెన్షన్స్, వీట్ని భరించలేని నేను
ఉన్నట్టుండి వచ్చే కోపతాపాలనరికట్టలేని నేను
ఏం చూసి Be happy గా ఉండాలి!

పోనీ పిల్లలమీద, సంసారం మీద మోజు వదలుకొని
బైరాగుల్లో చేరుదామంటే
ఈ సన్నాసి సైంటిస్టు, నడవలేని ప్రబుద్ధుడు
వాళ్ళకక్కూడా అక్కర్లేదట!

ఆయినా మా ఆవిడ మాత్రం
బెంగపడకు, Be happy అనడం మాత్రం మానలేదు!

So I am Happy!!

--- శ్రీనివాస్
Rockland, NY

(న్యూజెర్సీలో నవంబరు 1996లో జరిగిన సాహిత్య సమూహపు మాసిక సమావేశంలో చదివిన రచన)

■ అబద్ధం

"నేనీ వాక్యం పూర్తి చేసిన క్షణంలో నువ్వే వచ్చి అబద్ధం చెబితే వంద రూపాయలిస్తాను."

"అదేమిట్రా! అయిదు వందలిస్తానని అంతలోనే వందకు తగ్గించావ్"

–డాక్టర్ ఆర్. విజయకుమార్, రెడ్డి


When you journey home, discover the India you've never seen.
India beckons you home with the promise of reunions and remembered places. It is a chance to visit the scenes of stories passed down through the generations. And trace the steps of your forefathers through the ancient monuments and temples of your heritage.
India takes you on an adventure through history and tradition, culture and custom. A journey that reaches from the heights of the Himalayas to the beaches of Goa. From modern Bombay to the sands of Rajasthan. A journey from past to present that enriches your future.
Srinagar
Delhi
Jaipur
Agra
Khajuraho
Varanasi
Ahmedabad
Kanha National Park
Nagpur
Orissa
Calcutta
Bombay
Bhubaneswar
Puri
Panaji
Goa
Bangalore
Madras
Mysore
Cochin
Trivandrum
india
Experience the adventure
☐ Yes! Please send me information on the India I've never seen before.
Name
Address
City
State
Zip
Mail to: Government of India Tourist Office
30 Rockefeller Plaza, 15 North Mezzanine
Dept. MH, New York, NY 10112
Or call: New York 212-586-4901
Los Angeles 213-380-8855

# హైదరాబాదు లేఖ – జనవరి 1997

ఇది స్వతంత్రభారత స్వర్ణోత్సవ సంవత్సరం. దేశమంతా గొప్ప పండుగలు జరుగబోతున్నాయి. తుఫాను వల్ల రాష్ట్రం ఆర్థికంగా బాగా క్రుంగిపోయింది. ఒకటవతేదీ జీతాలు ఇవ్వడానికి డబ్బులేదు. తుఫాను బాధితుల సహాయార్థం సినీతారల క్రికెట్ భారీ డబుల్ మ్యాచ్ పెద్దయెత్తున జరిగింది. బెంగుళూరులో ప్రపంచ అందాలసుందరి పోటీలలో గ్రీకుసుందరి ప్రథమస్థానం సంపాదించింది. ఐతే ఈ పోటీలు జరుపగూడదంటూ తీవ్ర ఆందోళనలు, నిరసనలు వ్యక్తమైనాయి. రాష్ట్రంలో నక్సలైట్ల హింసాకాండ పెచ్చు పెరిగిపోయింది. తుఫానువల్ల రాష్ట్రంలో మృతులైనవారి సంఖ్య వేయి రెండువేల మధ్యలో వుంది. కార్తీకమాస ఉత్సవాలు, అయ్యప్పదీక్షలతో డిసెంబరునెల సందడిగా ఉండినది. ఇటీవల రంగమణి అనే కళాకారిణిని కలిశాను. ఆమె తండ్రిగారు అహమ్మదాబాదులోనీ సారాబాయి సంస్థలో ఉన్న నృత్యగురువు. ఆమె 'సింహనందిని', 'మయూరము' పద్మావతి అనే మరుగుపడ్డ ఒక నృత్యకళను పునరుద్ధరించింది. నర్తకి దేవీనృత్యం చేస్తూండగా అడుగులతో సింహంబొమ్మను వస్త్రంపై చిత్రించడం ఇందలి ప్రత్యేకత. దేవులపల్లి కృష్ణశాస్త్రి శతాబ్ది ఉత్సవాలు కిన్నెర ఆర్ట్థియేటర్స్ వారు నిర్వహించారు. తెలుగుజ్యోతిలో ధారావాహికంగా వచ్చిన ఆవాహన నవలను ప్రశంసిస్తూ వచ్చిన అభినందనలకు కృతజ్ఞుణ్ణి. ఆంధ్రదేశంలోని వారపత్రికలకన్నా తెలుగుజ్యోతి సాహిత్యప్రమాణాలు ఉన్నతంగా ఉన్నాయని ఇక్కడివారు అభిప్రాయపడుతున్నారు. భగవాన్ సత్యసాయిబాబా 71వ జన్మదినవేడుకలు దేశమంతా ఎంతో వైభవంగా జరిగాయి. ఇంగ్లీషులో పారడాక్స్ అనే అలంకారం ఉన్నది. తెలుగులో దానిని విరోధాభాసం అంటారు. మన సాహిత్యప్రపంచపరిస్థితి అలావుంది. వైభవంగా ఒకవైపు లైబ్రరీలు గ్రంథాలయవారోత్సవాలు జరుపుతూ మరొకవైపు క్రొత్తపుస్తకాలు కొనడంపై నిషేధించారు.

పి.వి.నరసింహారావుగారి రాజకీయజీవితం దాదాపు ముగిసినట్లే. ఆయన కోర్టులో నిలబడి సాక్ష్యంచెప్పారు. ఒక మాజీ ప్రధాని ఇలా నిలబడడం ఇదే ప్రథమం. కక్షసాధింపులో భాగంగా తమిళనాడు మాజీముఖ్యమంత్రిణి జయలలిత ఆస్తులు జప్తుచేసి అరెస్టుచేశారు. ఒడలు బండ్లుకావడమంటే ఇదే. హైదరాబాదులో డిసెంబరు ఆరున మతకల్లోలాలఫలితంగా జనజీవనం అస్తవ్యస్థమవుతున్నది. హిందీప్రముఖసినీతారల ఇండ్లమీద ఇన్‌కంటాక్సుదాడులు జరిగాయి. ధనుర్మాససందర్భంగా శ్రీ టి.కె.వి.రాఘవన్ చేసిన తిరుప్పావై ప్రవచనాలు ఎంతో ప్రశంసలను అందుకున్నాయి. సాధనసాహితీస్రవంతివారు శ్రీ జొన్నలగడ్డ కృష్ణప్రసాద్ రచించిన ఆరిపోనిచేవ్రాలు అనే గ్రంధావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. సంజయ్‌కిశోర్ కళారాధన సంస్థపక్షాన సావిత్రిఫోటో ఎగ్జిబిషన్ పెద్ద ఎత్తున నిర్వహించారు. శ్రీమతి వాణిశ్రీ ముఖ్యఅతిథిగా రావడం చాలా ఔచిత్యంగా వుంది.

ప్రముఖ రాజకీయనాయకుడు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ మర్రి చెన్నారెడ్డి, చలనచిత్ర నిర్మాత–దర్శకుడు తమ్మారెడ్డి కృష్ణమూర్తి, రచయిత కాటూరి విజయసారథి, పత్రికాసంపాదకుడు పురాణం సుబ్రహ్మణ్యశర్మ, ఉర్దూ తెలుగు కవి కాళోజీ రామేశ్వరరావు, ప్రసిద్ధ చలనచిత్రనటుడు ప్రభాకరరెడ్డి, రచయిత్రి ఊటుకూరి లక్ష్మీకాంతమ్మ గారలు కన్నుమూశారు.

డిసెంబరు ఆఖరున హైదరాబాదులో ప్రపంచ తెలుగు సమాఖ్య సభలు డిసెంబరు చివరివారంలో జరిగాయి. వివిధదేశాలనుండి తెలుగు ప్రతినిధులు వచ్చారు. తర్వాతి సభలు ఢిల్లీలో జరుగవచ్చు. (మీసాల) అన్నమయ్య చిత్రం తిరుమలకొండపై షూటింగ్ జరుపకూడదంటూ కోర్టు ఉత్తర్వులు జారీచేసింది. డిసెంబరులో హైదరాబాదులో జరిగిన చారిత్రకనవల శ తజయంతి ఉత్సవాలలో తెకస మాజీ ఉపాధ్యక్షురాలు శ్రీమతి కొచ్చెర్లకోట నిర్మల ముఖ్యాతిథిగా పాల్గొన్నారు. కిన్నెరసంస్థ తరఫున శ్రీమతి మద్దాళి ఉషాగాయత్రి శిష్యురాలు, శ్రీమతి రత్నమాల, శ్రీ సత్యనారాయణశర్మగారి పుత్రిక కుమారి నోరి శారద రంగప్రవేశం పరిణతంగా ఉన్నది. ప్రముఖ రచయిత కప్పగంతుల మల్లికార్జునరావుగారి షష్టిపూర్తి ఉత్సవం వైభవంగా జరిగింది. జనవరి సంక్రాంతి సంబరాలు, రేగిపండ్లు, గంగిరెద్దులు, ముగ్గులు – అన్నీ మామూలే. మరిన్ని విశేషాలతో వచ్చేనెలకలుద్దాం. ప్రవాసాంధ్రులం దరికీ నివాసాంధ్రుల పక్షాన 1997 నూతన సంవత్సర శుభాకాంక్షలతో.......

మీ ప్రొఫెసర్ ముదిగొండ శివప్రసాద్, ఎం.ఏ. పి.హెచ్.డి – 2-2-647/132B, Central Excise Colony, Hyderabad - 500 013, AP, P: 761 4668.

---

## చారిత్రక నవల – శతజయంతి ఉత్సవాలు

హైదరాబాదులో జనవరి 3, 1997న 'చారిత్రక నవల – శతజయంతి' ఉత్సవాలు వైభవంగా జరిగాయి. 'సుచరిత' అనే సాహితీ ప్రేరక సంస్థ తెలుగు మొదటి పదం 'నాగబు' చిహ్నంగా, చారిత్రక నవలా చక్రవర్తి ప్రొఫెసర్ ముదిగొండ శివప్రసాద్ గారి ఆధ్యక్షులుగా ప్రారంభించారు. తెలుగు నవలా ప్రక్రియ ప్రారంభమై నూరేండ్లు దాటింది. తొలి తెలుగునవల చారిత్రకం. ఈ నూరేండ్లుగా దుగ్గిరాల రాఘవచంద్రయ్య, మొసలికంటి సంజీవరావు, చిలకమర్తి, విశ్వనాథ, నోరి, అడవి బాపిరాజు, పిలకా గణపతిశాస్త్రి, వసుంధర చారిత్రక నవలావికాసానికి తోడ్పడ్డారు. ఇటీవలికాలంలో ముదిగొండగారు రచించిన శ్రీ పదార్చన, శ్రావణి, అనుభవమండపము, శ్రీలేఖ, నాగానిక, తంజావూరు విజయము, వసంతగౌతమి ప్రసిద్ధినొందాయి. స్వాతంత్ర్యానికి పూర్వం దేశంలో స్వాతంత్రోద్యమభావం ఉండేదికాబట్టి అప్పటి పఠితలు సమృద్ధిగా ఉండేవారు. కానీ నవీనకాలంలో ఈ నవలలను చదివించడం కష్టమవుతున్నది. మన చరిత్రను పునర్మించుకోవలసిన బాధ్యత ప్రతి భారతీయుని మీద ఉన్నది. మీ అందరి సహకారం యిందుకై లభిస్తుందని ఆశిద్దాం.

# సంక్రాంతి

సంక్రాంతి సంక్రాంతి సంబరాల సంక్రాంతి
సంపదల సంక్రాంతి సంతోషాల సంక్రాంతి
శ్రీలక్ష్మి నిలిచింది ముంగిట మందహాసాన
ధనలక్ష్మి ధాన్యలక్ష్మియై వాకిట ధనుర్మాసాన
చిరునవ్వుల సిరుల చిన్నారులతో
ముసిముసి నవ్వుల ముద్దరాళ్ళతో
పెద్దరికపు హోదాతో ఇంటి పెద్దలు
పేదవారి పంటపండ పాలికాపులు
అరమరికలేక జరిపారు సంబరాల సంక్రాంతి ।।

గొబ్బెమ్మలు:
తెలతెలవారె మావిచిగురుల కోయిల కూతలతో
గణగణలాడె గుడిగంటల మ్రోతలతో
కణకణలాడె చలిమంటల వెలుగులలో
ముత్యాల ముగ్గులు పెట్టె కన్నెపిల్లలు
ముద్దబంతులను మధ్యన పెట్టిన గొబ్బెమ్మలు
"మొగలిపువ్వంటి మొగుడినివ్వవే...
పనసపండంటి పిల్లల్నివ్వవే" అనే కోరికతో
పకపకనవ్వులతో, గుసగుసల మెరిసే కన్నులతో
సందడితో సందెగొబ్బెమ్మను పిల్లగొబ్బెమ్మతో
సంబరముగ గొబ్బితట్టి కొలిచిరి
పసుపు కుంకుమలతో పూజచేసి కొబ్బరిముక్కా, బెల్లమ్ముక్కా
పెసరపప్పు నైవేద్యముచేసి ఆరగించిరి అందమ్ముగా. ।।

హరిదాసు:
"హరిలో రంగ హరీ హరి! హరిలో రంగ హరీ హరి"!
హరిదాసే వచ్చి నిలిచెను హరిలో రంగ హరి
హరికి దాసుడను, అందరిలో జూతును హరిని.
అందరికి హరికథలు జెప్పడమే నాపని
అక్షయపాత్రలో యాచించిన భక్ష్యములే
పక్షపాతములేక పదుగురికి పంచడమే నా లక్ష్యము
మోక్షమునకు దారిచూపుటయే నా శిక్షణ
హరిలో రంగ హరి హరి ! హరిలో రంగ హరి హరి!"
అందెల రవళితో చేటనిండుగా ధాన్యపురాశితో గృహలక్ష్మి
నిండుగా నింపె హరిదాసుని అక్షయపాత్రను

గంగిరెద్దు:
గంటల గణగణల మెడలదండల గలగలలా
"అంబా, అంబా" అని అరిచే డూడూ బసవన్నా! గంగిరెద్దు బసవన్నా
చలికంబళ్ళలో నుదుటి విభూతిరేఖలలో
ఢం, ఢం, ఢం అని డమరుక మ్రోగే
భం, భం, భం అని శంభుదాసుడు శంఖము ఊదే
తూ, తూ, తూ అని సన్నాయి పలికే
పరుగునవచ్చె పార్వతమ్మ, డూ డూ బసవన్నకు మ్రొక్కె
తడిమి పసిడిచేతులతో బసవన్న గంగడోలు
దానమిచ్చె ఇంటి పెద్ద ఇలవేలుపుకు ఇరుచేతులా
అమ్మగారికి దణ్ణంపెట్టు, అయ్యగారికి దణ్ణంపెట్టు. ।।

క్రొత్త అల్లునిరాక:
వినిపించె రైలుకూత దూరాన
పంపించె రైలుకు ఎద్దుబండిని బిరాన
ఎదురుచూసె అత్తమామలు క్రొత్తల్లుడి కోసము
ఎదురుచూపులు జూసెను సిగ్గుతో కూతురు మగనికోసము
మరదళ్ళు ఆటపట్టుటకు సిద్ధపడిరి బావగారిని
కొంటె బావమరదులు కొండెములు సేకరించిరి బావమీద
అయ్యో! బండి తిరిగివచ్చె, ఒంటిగా తిరిగివచ్చె
బావరాడాయె బిక్కమొగమువేసె చిన్నదాని మోము అయె చిన్నమంత
ఏమాయె ఏమాయెనని తల్లడిల్లిరందరూ.
ఇంతలో బుర్రుబుర్రు మోటారుబైకు వినిపించె
అంతలో బర్రుబర్రుమని ముంగిట బైకు ఆగె
అందమైన చిన్నవాడు చలువకళ్ళజోడుతో దిగె
మందిలోని చిన్నవారు కనులప్పగించిరి
ఇంటిలోని పెద్దవారు నిశ్చేష్టులైరి
మగనిజూసి మతిపోయి సిగ్గనిపించి కూతురు పారిపోయె
తెప్పరిల్లిన పెద్దవారు ఆదరించారు ఇంటల్లుని
చెప్పమనిరి చిన్నవారు మోటారుబైకు గురించి బావని
గద్దించిరి పెద్దవారు చిన్నవారిని తరువాతని
రక్షించిరనుకున్నాడు బావ భార్యతో ముద్దుగా గడపొచ్చని
మరుదులు మరిచిరి ఆటపట్టించుట బావ కానుకలు జూసి
అత్తమామలందించిరి సంక్రాంతి కానుకలు క్రొత్తల్లుని ఆశీర్వదించి
ముచ్చటైన సంక్రాంతి మూడురోజుల సంక్రాంతి. ।।

పంచాంగశ్రవణ బ్రాహ్మణులు:
వేంచేశారు పంచాంగపు బ్రాహ్మణ పండితులు
కూడారు పదిమంది బంధుమిత్రులు
పాదాభిషేకము చేశారు పాదాభివందనము జేశారు
ఆసనములిచ్చారు దండ ప్రణామములు జేశారు
వేదపఠనము గావించారు పండితులు
నిక్కబొడిచారు చెవులు, కనులప్పగించారు అందరూ
తిలకించారు సంక్రాంతి పూజలు
మంగళవచనములు పలికారు బ్రాహ్మలు
ఆశీర్వదించారు క్రొత్తదంపతులని ఆదినం
దీవించారు పిన్నపెద్దని అంతమున
సత్కరించారు ఇంటి పెద్దలు పండితులని సంభావనలతో
ఆదరించారు బీదబిక్కిని దానధర్మములతో. ।।

**విందుభోజనము:**

వంట ఇంటి ఘుమఘుమలలో తిరుగమోత చిటపటలలో
పరిచారు లేలేత ఆకుపచ్చని అరటి ఆకులు
వడ్డించారు లేలేత వన్నెచిన్నెల మువ్వ వంకాయ కూర
పసుపుపచ్చని క్రొత్త సన్నబియ్యపు పులిహోర
ఎర్రని ఆవకాయ, కమ్మని ముద్దపప్పు
తెల్లని పెరుగుపచ్చడి, గోధుమవన్నె బంగాళదుంప వేపుడు
కరకరలాడె అప్పడం పువ్వులు, నోరూరె ఊరు మిరపకాయలు
చక్కెరపొంగలి, పాయసము, బంతుల్లాంటి బూందిలడ్డూలు
క్రొత్తల్లుడి చవులూర గారెలు, ఆంధ్రుల గుంటూరు గోంగూర
కొరివికారము, పులుసు దప్పళం
కమ్మని నెయ్యితో పదహారణాల భోజనమే సంక్రాంతి భోజనం
బ్రాహ్మలు, పిన్నలు, పెద్దలు, తోటివాండ్రు, సాటివాండ్రు, పాలెగాండ్లు
అందరూ
"అన్నమే పరబ్రహ్మ" మని ఆనందంగా ఆరగించారు విందు.॥

**తాంబూల సేవ:**

తమలపాకులు, వక్క, సున్నముల తంబూలమే
ఏలకులవంగాల పచ్చకర్పూరపు కిళ్ళీలే
నమిలి ఒకరినొకరు ఎర్రబడ్డ నాలుక చూపించి
గేలిచేసిరి, అల్లరిచేసిరి, వెక్కిరించిరి
బావగారి నోరు పండనందున కొంటెబావమరిది
అక్కగారి నాటపట్టించిరి బావ ఘాటు ప్రేమగురించి
అత్తగారు కునుకుతీయ చనుదెంచిరి, మామగారు పాలిగాండ్ల నదిలింప
కుర్రకారు బజారున పడ్డారు కోడిపందాలకు
కన్నెపిల్లలు కదిలె బొమ్మలకొలువు తీర్చిదిద్ద
క్రొత్తల్లుడు తనగదికి పోయె పెండ్లాముకు సైగజేసి
కూతురు సరస్వతి వెంటబోయె సిగ్గుపడి
ఇదిచూసి ఎక్కడి వారక్కడే గప్‌చుప్.॥

**బొమ్మలకొలువు:**

కట్టిరి మెట్టు మెట్టు, చక్కటి జరీచీర పరిచారు
పెట్టిరి బొమ్మ బొమ్మ, కథలే అల్లిరి
రామకథ, సత్యభామ కథ చేసిరి
కోమటి సెట్టిని పెట్టిరి, కొంటె కోణంగిని పెట్టిరి
మట్టిపార్కులే చేసిరి, డాములే కట్టిరి
బావతెచ్చిన ఐఫేలు టవరు పెట్టిరి
దానికి కాపలా బ్రిటిష్ సేనని పెట్టిరి
పక్షిబొమ్మలు, పండ్లబొమ్మలు
లక్కవరం లక్కపిడతలు, కొండపల్లి బొమ్మలు
ఎన్నెన్నో ఏరి ఏరి కూర్చి కూర్చి పెట్టిరి
దడిగా ముగ్గులేసిరి కాలుదాటకుండా
దీపాలే పెట్టిరి చేయితగలకుండా
రంగురంగల బొమ్మలకొలువు ముచ్చటగా మెరయుచుండె.॥

**పేరంటం:**

పట్టుపావడాలు కట్టిరి వల్లెవాటులు వేసిరి
పట్టుకుచ్చుల జడను చామంతులతో వేసిరి
కనకాంబరాలు ముడిచారు మెరిసేనగలే మెడలో వేశారు
ఎదురుజూసె పేరంటాలకోసము తెలుగు ఆడబడుచుల కోసము
సుందరమ్మ వచ్చింది సుతారంగా సీతతో
లలితమ్మ వచ్చింది జాణ జానకమ్మతో
పట్టుచీరల పాపమ్మ, అప్పడాల అనసూయమ్మ
చీరాల చిట్టెమ్మ, తెనాలి అత్తమ్మ, బొంబాయిలక్ష్మి, మద్రాసుమామి
వేంచేశారు తెలుగు ఆడబడచులు సంబరంగా
ముచ్చటగా దిద్దేరు ముఖానకుంకుమ
ముద్దుగా పూసేరు పాదాలకు ఛాయపసుపు
అందమైన చేతులకు అద్దేరు అత్తరులు
మక్కువగా మెడలకు రాసేరు గంధాలు
పసందుగా పన్నీరుజల్లేరు పడతులమీద
నవ్వులపువ్వుల జల్లులతో ముడిచేరు పూలు మగువలు
ముదముగా పాడిరి మంగళహారతులు
నానబోసిన శెనగల, రేగుపండ్ల, చెరుకుముక్కల వాయనాలు
ఆనందముగా మూటగట్టిరి తమ జేబురుమాలలో
పోయివత్తమని శెలవు దీసికొనిరి తిప్పునడకలతో.॥

**సందెవేళ:**

సందెవేళ గొల్లమందలు వెనుదిరిగేవేళ
సంపదాల సంక్రాంతి సంబరంగా సాగె
దీపాలువెలిగాయి జోరువాద్యాలు మ్రోగాయి
పిన్న, పెద్ద, పిల్ల, జెల్ల జేరిరి "తందాన తానని".॥

**బుర్రకథ:**

"తందాన తాన దేవనందనాన! తందాన తాన దేవనందనాన
బుర్రకథ జెప్పెదము, భళా భళి॥
బుర్రలకే కథ జెప్పెదము.... తందాన తాన దేవనందనాన
చిన్న బుర్రలకు, బుడతలకు, పెద్దబుర్రలకు, బుగతలకు....." ॥

**ముగింపు:**

సంక్రాంతి సీకట్ల ఏళ, సంబరాల సీకట్ల ఏళ
సంకురాత్రి బుర్రకథ ఇనేసి, మట్టసంగ ఇంటికెళ్ళి
బుర్రమీద ముసుగేసి, బుల్లి బుజ్జి తలలతో
నిద్దరోడా చిన్నోడా! నిద్దరోవే చిన్నదానా!
పెద్దాళ్ళంతా పెద్దమనసుతో ముందు సంకురాత్రి
ఇంతకంతా పెద్దగా సెయ్యాల, పేదమనసులను పెద్దగా సూడాల
దండాలు తల్లీ! దండాలు తండ్రి! దండాలు శ్రీలక్ష్మి ! సంకురాత్రమ్మా! ॥

*– శ్రీమతి లక్ష్మీరావు కాళ్ళకూరి*
**Lexington, KY**

# Arya International Communications Corporation

ARYA COM™

# Call India 59¢ Per Minute

**24 Hours / 7 Days a Week**

**$ 100 Prepaid Calling Card**

**ANY TIME / ANY DAY**

- *No Switching* • *No Monthly Fee*
- *No Minimum Usage Required*
- *Call From Any Phone To Any Number In INDIA*

**Make check for $ 100 payable to ARYA COMMUNICATIONS and mail to the address below:**

## *ARYA INTERNATIONAL COMMUNICATIONS CORP.*

261 Central Avenue, Jersey City, NJ 07307

Tel: (201) 792-9600 • Fax: (201) 792-9659

# 1-800-746-3920

*Wanted: Agents/Distributors*

**MAJOR MERGE OF THE TWO LEADING COMPANIES**

*Mr. SRINIVAS POLAVARAPU*

**PACIFIC CONTRACTS, INC.**

*PARSIPPANY, NEW JERSEY*

&

*Mr. VISHNU DEVNANI*

**INT'L TEL. & COMMUNICATIONS**

*JERSEY CITY, NEW JERSEY*

# కారణం?

వేమూరి వేంకటేశ్వరరావు

ఉదయం తొమ్మిదింపావు. ఆసుపత్రి ఎమర్జెన్సీ వార్డులోకి ఆదరా బాదరాగా పేషెంటుని తోసుకొచ్చేరు.

తెల్ల పిల్ల. పాతికేళ్లు ఉంటాయేమో. నొప్పో, మరేమో తెలియదు కానీ, పిల్ల మాత్రం మెలికలు తిరిగి పోతోంది. నోటి వెంబడి కొద్దిగా నురుగ వస్తోంది.

నాడి బాగా జోరుగా, అంటే నిమిషానికి 130 సార్లు, కొట్టుకుంటోంది. బ్లడ్ ప్రెషరు చాల తక్కువగా ఉంది. మనిషికి ఏమిటి వచ్చిందో వైద్యులకి అర్థం అవలేదు. అయినా సరే ఎమర్జెన్సీ వార్డులో ఉన్న డాక్టర్లు చేతనయినంత చేసి చూసేరు. రెండు గంటల సేపు హోరా హోరీ పోరాటం జరిగిన తర్వాత పిల్ల చెయ్యి జారిపోయింది.

ఆసుపత్రిలో చేర్చిన ఇరవై నాలుగు గంటల లోపుగా రోగి చచ్చిపోతే శవపరీక్ష చేసి చావుకి కారణం నిర్ధారణ చెయ్యాలని మా ఆసుపత్రిలో ఒక ఆచారం ఉంది. అందుకని మర్నాడు తెల్లారి ఎనిమిదయేసరికల్లా, శవాన్ని పరీక్ష చేసి చావుకి కారణం నిర్ణయించమని నాకు కాగితం అందించేరు.

నేను మా ఊరికి `మెడికల్ ఎగ్జామినర్`ని. `కోరొనర్` అని కూడ అంటారు. భారత దేశంలో గవర్నమెంటు డాక్టరు ఉద్యోగం లాంటి ఉద్యోగం. `లాంటి` అని ఎందుకన్నానంటే `కోరొనర్` అంటే `కిరీటానికి సంబంధించిన వైద్యుడు` అని అర్థం. ఇతను కాని ఈమె కాని మరణ విచారణాధికారి. ఎవరైనా అకస్మాత్తుగా కానీ, అర్థం కాని కారణం వల్ల కానీ చచ్చిపోతే అ చావుకి కారణం నిర్ణయించవలసిన బాధ్యత `కోరొనర్` ది.

చేతికందించిన కాగితం విప్పి చూసేను. పిల్లకి పాతికేళ్లుట. అంత వరకూ బాగానే ఉన్న పిల్ల అకస్మాత్తుగా, ఎవరికీ అర్థం కాని జబ్బుతో చచ్చి పోయిందంటే ఎవరో, ఏదో మోసం చేసి ఉంటారని అనుమానించడం సహజం. అందుకని దెబ్బలు కానీ, సూదితో పొడిచిన తూట్లు కానీ ఏమయినా ఉన్నాయేమోనని శవం శరీరాన్ని జాగ్రత్తగా పరిశీలించి చూసేను. ఏమీ కనిపించ లేదు. జబ్బు చేసిన లక్షణాలూ ఏమీ బయటకి కనిపించ లేదు.

శవాన్ని ఒత్తిగిల్లింపించి వీపు భాగం పరీక్ష చేసేను. అక్కడ కూడా తూట్లు, దెబ్బలూ ఏమీ కనబడలేదు. కానీ, పాలిపోయిన తెల్లటి శరీరం మీద పేత పేసినట్లు ఎర్రటి మరకలు కనిపించేయి – వీపు మీద. ఆశ్చర్యం వేసింది. మనిషి వెల్లకిల్లా పడుక్కున్నప్పుడు ప్రాణం పోతే శరీరంలోని రక్తం అంతా అడుక్కి, అంటే వీపు వేపుకి, చేరి గడ్డ కడుతుంది. అప్పుడు, కమిలిన వేలు నీలంగా మారినట్లు, ఆ వీపు మీద నీలం రంగు మచ్చలు కనిపిస్తాయి. కానీ పేత పేసినట్లు ఎర్రగా మరకలు పట్టిందంటే అది విపరీత లక్షణమే.

ఎర్రటి మరకలు పట్టిందంటే, దానికి మూడు వంతుల ముప్పాతిక వరకూ కారణం కార్బన్ మోనాక్సైడు అనే విష వాయువుని పీల్చడం.

ఇక్కడ రసాయన శాస్త్రంలో చిన్న పాఠం అవసరం. మనం నిశ్వసించే గాలిలో కార్బన్ డైయాక్సైడు ఉంటుందని అందరికీ తెలుసున్న విషయమే. ఒక కార్బన్ డైయాక్సైడు – లేదా బొగ్గుపులుసు వాయువు – బణువులో ఒక కర్బనపు అణువు, రెండు ఆక్సిజను అణువులు ఉంటాయని కనీసం హైస్కూలు వరకూ చదివిన వారికి తెలుస్తుంది. కాని కార్బన్ మోనాక్సైడు బణువులో ఒక కర్బనపు అణువు, ఒకే ఒక ఆక్సిజను అణువు ఉంటాయి. ఇలా తక్కువ అయిన ఆక్సిజను అణువు కోసం కార్బన్ మోనాక్సైడు ఎప్పుడూ తహ తహ లాడుతూ ఉంటుంది.

అంటే, కార్బన్ మోనాక్సైడుకి `ఆక్సిజన్ దాహం` ఎక్కువ. ఈ ఆక్సిజన్‌నే మనం తెలుగులో ఆమ్లజని అనీ, ప్రాణవాయువు అనీ అంటాం. ఎక్కడ ఆక్సిజన్ ఉంటే అక్కడకి వెళ్లి దానిని పట్టుకుని వేలాడుతుందీ కార్బన్ మోనాక్సైడు వాయువు. ఈ వాయువుని మనం పీల్చేమంటే అది ఊపిరితిత్తుల నుండి రక్తం లోకి వెళుతుంది. అక్కడ రక్తంలో రక్తచందురం అనే రసాయనం తారస పడగా, ఈ కార్బన్ మోనాక్సైడు ఆ రక్తచందురంలోని ఆక్సిజన్‌ని పట్టుకుని మరి ఆ పట్టు వదలదు. ఇలా తన చేతులు నిండిపోవడంతో ఊపిరితిత్తుల నుండి జీవ కణాల వరకూ ఆక్సిజన్‌ని మోసుకెళ్లే రక్తచందురం ప్రాణవాయువుని జీవకణాలకి అందివ్వలేదు. అందువల్ల మరణం సంభవిస్తుంది.

ఈ రక్తచందురాన్ని ఇంగ్లీషులో `హిమోగ్లోబిన్` అంటారు. రక్తచందురంలో ఆక్సిజన్ ఉన్నంత సేపూ అది ఎర్రగా ఇటిక రంగులో ఉంటుంది. అందుకనే కార్బన్ మోనాక్సైడు ప్రభావం వల్ల చచ్చిపోయిన వారి శరీరంలోని రక్తం గభిమని నీలి రంగులోకి మారదు; ఎర్రగా ఉండిపోతుంది. అదే ప్రక్రియ ఈ చచ్చిపోయిన అమ్మాయి విషయంలో జరిగిందనీ, అందువల్లే వీపు ఎర్రగా ఉండిపోయిందనీ నా అనుమానం.

కార్బన్ మోనాక్సైడు రంగు, రుచి, వాసన లేని విష వాయువు. కర్బనం అసంపూర్ణంగా దహనం అయినప్పుడు పుడుతుందీ వాయువు. చలి దేశాలలో తలుపులు వేసుకొని, ఇంట్లో చలికాగడం కొరకు మంట వేసుకుంటే ఇటువంటి వాయువు పుట్టే సావకాశం ఉంది. చలికాలంలో కారులో హీటరు పెట్టుకుని, తలుపులు వేసుకుని కూర్చున్నా ఇటువంటి ప్రమాదం జరగొచ్చు. ఈ అమ్మాయి ఇటువంటి కారణం వల్లే చచ్చిపోయి ఉంటే ఆ ఇంట్లో ఇంకా ఉంటూన్న వాళ్ల ప్రాణాలకి కూడా హాని కలిగే సావకాశం ఉంది. ఈ అనుమానాన్ని మనస్సు నుండి పారదోలుదామని ఆ శవం నుండి కొంచెం రక్తం మచ్చుకి తీసి ప్రయోగశాలకి పరీక్ష చెయ్యడానికి పంపేను.

ప్రయోగశాలలో `కోయాక్సీమీటరు` అనే పరికరం ఒకటి ఉంది. దానిలో ఒక్క చుక్క రక్తం వేసి పరీక్ష చేస్తే రక్తంలో ఎంత కార్బన్ మోనాక్సైడు ఉందో అది లెక్క కట్టి చెప్ప కలదు. కోయాక్సీమీటరు `రీడింగు` 27.8 ఉంది. ఇది ప్రాణాంతకమైన మట్టం కాక పోయినా ప్రమాదకరమైనదే. అంటే పిల్ల ఆసుపత్రికి వచ్చే ముందు ఇంటి దగ్గరో, మరెక్కడో కార్బన్ మోనాక్సైడు పీల్చి ఉండాలి. అక్కడ ఇంకెవరైనా ఉంటే వాళ్ల ప్రాణానికి కూడ ప్రమాదమే.

వెంటనే ఇళ్లని తనిఖీ చేసే సిబ్బందిని పిలిపించి ఆ పిల్ల ఇంటికి పంపించేను. అమెరికాలో ఇళ్లకి నేలమాళిగలు ఉంటాయి. వీటిని `బేస్‌మెంట్లు` అంటారు. ఈ నేల మాళిగలలో ఇంటిని వేడిచెయ్యడానికి ఒక కొలిమి, నీళ్లు కాగబెట్టడానికి ఒక డేగిసా లాంటిది ఉంటాయి. ఈ రెండు పరికరాలనీ వేడి చెయ్యడానికి ఇంధనపు వాయువుని కానీ, ఖనిజ తైలాన్ని కాని వాడతారు. ఈ రెండింటిలో ఏది సరిగ్గా పని చెయ్యక పోయినా కార్బన్ మోనాక్సైడు నిష్యందం, లేదా `లీకు`, అయే సావకాశం ఉంది. అందుకని ఇనస్పెక్టరు

నేలమాళిగలోకి వెళ్లి అతి జాగ్రత్తగా అంతా పరీక్షించి చూసేడు. ఎక్కడా నిష్యందం అయిన కార్బన్ మోనాక్సైడు అవశేషాలు కనిపించ లేదుట. అంతే కాకుండా, నిజానికి 27.8 మట్టంలో ఉన్న కార్బన్ మోనాక్సైడు ప్రాణాలు తీసే మోతాదు కాదు. కనుక ఈ పిల్ల చచ్చిపోడానికి కార్బన్ మోనాక్సైడు కారణం కాదని నిర్ధారణ చేసుకున్నాను.

కథ కంచికి వెళ్ల కుండా ఇంటికి వచ్చేసింది. ఇంత వరకూ చేసిన పనంతా కంచి గరుడ సేవ అయింది. పేత పేసినట్లు శరీరం ఎర్రగా ఉండడానికి కార్బన్ మోనాక్సైడు కారణం కాక పోతే సయనైడు అనే విషం కారణం అయి ఉండాలి.

సయనైడు శరీరంలోని జీవ కణాలలో చేరి, రక్తంలో ఉన్న ఆమ్లజనిని కణాలలోకి రాకుండా అడ్డేస్తుంది. అందుమూలంగా ప్రాణం పోతుంది. / సయనైడు వల్ల ప్రాణం పోయిందో లేదో తెలుసుకోడానికి మొన్న మొన్నటి వరకు మూడు రోజులు పట్టేది. ఇంతకంటె జోరుగా పరీక్ష తెమల్చడానికి ఈ మధ్యే మరొక ప్రత్యేకమైన పద్ధతి కనిపెట్టేరు. ప్రయోగశాలలో ఈ పరీక్ష చేసే నిమిత్తం నిపుణులు ఒక అద్దుడు కాగితం తీసుకుని దానిమీద ఒకప్రత్యేకమైన మందు మలామా చేస్తారు. ఇలా తయారు చేసిన అద్దుడు కాగితం మీద చచ్చిపోయిన వ్యక్తి శరీరం లోంచి తీసిన రక్తం ఒక బొట్టు వేస్తారు. ఆ రక్తపు బొట్టు మీద గంధకికామ్లం ఒక చుక్క వేస్తారు. రక్తంలో సయనైడు ఉంటే అది ఈ ఆమ్లంతో కలసినప్పుడు హైడ్రొజన్ సయనైడు అనే వాయువు పుడుతుంది. ఈ హైడ్రొజన్ సయనైడు వాయువు అద్దుడు కాగితంలో ఉన్న మందుతో కలిస్తే ఆ కాగితం నీలంగా మారుతుంది. ఈ రకం పరీక్ష చేసి చచ్చిపోయిన పిల్ల శరీరంలో సయనైడు ఉందని మా ప్రయోగశాలలో పనిచేసే తాంత్రికులు తేల్చి చెప్పేరు.

కార్బన్ మోనాక్సైడు కారణంగాఎవరైనా చచ్చిపోతే అది మూడొంతుల ముప్పాతిక ప్రమాద వశాత్తూ జరిగిన సంఘటన అయి ఉంటుంది. సయనైడు కారణంగాఎవరైనా చచ్చిపోతే అది మూడొంతుల ముప్పాతిక హత్య అయి ఉంటుంది. కనుక సయనైడు వల్లనే పిల్ల చచ్చిపోయిందని అనుమానం లేకుండా తేల్చాలి.

మరణానికి సయనైడే కారణం అని నేను చెయ్యబోయే తీర్మానం మీద నమ్మకం కుదుర్చుకుందుకని మరొక రెండు రకాల పరీక్షలు చేయించేను. ఒక దానిని 'మాస్ స్పెక్ట్రొగ్రాఫ్' పరీక్ష అనీ, రెండవ దానిని 'క్రోమటొగ్రాఫ్' పరీక్ష అనీ అంటారు. ఈ రెండు పరీక్షలనీ బట్టి, చచ్చిపోయిన పిల్ల శరీరంలో గుర్రాన్ని చంపడానికి సరిపడే అంత సయనైడు ఉందని తేలింది. అంటే, ఇది ప్రమాదం కాదు. ఎవరో తలపెట్టి పిల్లని ఖూనీ చేసేసేరు.

మనస్సులో అనుమానం బలపడగానే పోలీసులకి ఫోను చేసి విషయం చెప్పేను.

పోలీసు పత్తేదారు పిల్ల ఆసుపత్రికి వచ్చే ముందు ఏమిటి చేస్తున్నాడో కనుక్కుందామని పిల్ల ఇంటికి వెళ్లేడు. పెరట్లో మొక్కలకి గొప్పులు తవ్వుతూ తల్లి కనిపించింది. 'దుఃఖాన్ని దిగ మింగుకోడానికున్న వెయ్యిన్నొక్క పద్ధతులలో ఇదొకటి' అనుకుంటూ తల్లిని సమీపించి, అటువంటి సమయంలో ప్రశ్నలు అడగవలసి వచ్చినందుకు క్షమార్పణ చెప్పుకుని, ప్రశ్నలు అడగడం మొదలు పెట్టేడు.

''పిల్ల ఎక్కడ ఉండేది.''

''ఇంటి దగ్గరే ఉండేది.''

''పిల్ల చదువుకుంటూ ఉండేదా?''

''లేదు. వాళ్ల నాన్న చచ్చిపోయిన తర్వాత చదువు ఆపేసి కిరాణా కొట్లో ఉద్యోగం చెయ్యడం మొదలు పెట్టింది.''

''నాన్న ఎప్పుడు చచ్చి పోయేడు?''

''అప్పుడే రెండేళ్లయింది.''

ఒక పక్క భర్త, మరొక పక్క కూతురు చచ్చిపోయినా మనిషి ఎంతో నిబ్బరంగా కనిపించింది. ఏదో రోల్డు గోల్డు నగలు చేసే కంపెనీలో ఉద్యోగం చేసుకుని కాలక్షేపం చేస్తున్నాదిట.

ఒక పక్క తండ్రి చచ్చి పోయాడన్న దుఃఖం! తల్లి ఉద్యోగంతో రోజల్లా ఇంటి దగ్గర ఉండదు! అటువంటి పరిస్థితులలో పిల్ల దిగాలు పడిపోయి ఆత్మహత్య చేసేసుకుందేమోనని అనుమానం వచ్చి పిల్ల పడక గదిని తనిఖీ చేసి చూసేడు, మన పోలీసు పత్తేదారు. గది వాటాన్ని బట్టి పిల్ల ఆత్మహత్య చేసుకునే రకం అవునో కాదో చెప్ప వచ్చు. గది చూడడానికి దిగాలుగా, చెల్లాచెదురుగా కాకుండా ప్రకాశవంతంగా, ఎక్కడ ఉండ వలసిన వస్తువు అక్కడ ఉంది. గోడల మీద అలంకరణలు కూడా ఉత్సాహవంతంగా, ఆశాపూరితంగా ఉన్నాయి. ఈ పిల్ల ఆత్మహత్య చేసుకునే రకం కాదని, ఎవరో హత్య చేసేరని పోలీసు పత్తేదారు తేల్చుకుని ఆ విషయమే నాకు ఫోను చేసి చెప్పేడు.

ఈ పిల్లకి సయనైడు ఎవరు పెట్టేరో అర్థం కాలేదు. తంతు ప్రకారం జరగ వలసిన పరీక్షలు యధావిధిగా జరుగుతున్నాయి.

ఎవరైనా విషం వల్ల చచ్చిపోయేరని అనుమానం వస్తే ఆ మరణించిన మనిషి మూత్రపిండాలలో ఏదైనా విషం యొక్క అవశేషాలు ఉన్నాయేమో చూడడం రివాజు. అందుకని శవ పరీక్ష చేసిననాడే మూత్రపిండాల నుండి చిన్న కణజాలాన్ని కత్తిరించి ఆ మచ్చుని యధావిధిగా ప్రయోగశాలకి పంపేను. తలీకరించబడ్డ కాంతిలో ఈ కణజాలాన్ని పరీక్షించి, మూత్రపిండాలలో ఆక్సాలిక్ ఆమ్లపు స్పటికాలు ఉన్నాయని తేల్చి చెప్పేరు. మూత్రపిండాలలో ఆక్సాలిక్ ఆమ్లపు స్పటికాలు కనిపించాయంటే అది ఎథిలీన్ గ్లయికాల్ అనే విషపదార్థం తాగితే కనిపించే లక్షణం. ఇందులో అనుమానం లేదు.

కారు ఇంజను వేడి ఎక్కి పోకుండా ఉండడానికి 'రేడియేటర్' లోని నీళ్లలో కలుపుతారు ఈ ఎథిలీన్ గ్లయికాల్ అనే రసాయనాన్ని. కనుక ఇది ఈ అమెరికాలో ప్రతి ఇంట్లోని 'గరాజ్'లోనూ ఉండే పదార్థమే. పై పెచ్చు ఈ ఎథిలీన్ గ్లయికాల్, అన్ని విషాలలా చేదుగా కాకుండా, పంచదార కంటె ఎక్కువ తియ్యగా ఉంటుంది. రేడియేటరు లోని నీళ్లు ఎప్పుడైనా కారి నేల మీద పడినప్పుడు, దానిని వెంటనే కడిగెయ్యకపోతే ఏ కుక్కలో, పిల్లులో వచ్చి ఈ తీపిగా ఉన్న నీటిని నాకి చచ్చిపోవడం కద్దు. అదే విధంగా ఈ పిల్ల కూడ తెలిసో, తెలియకో ఎథిలీన్ గ్లయికాల్ తినడం వల్ల చచ్చిపోయిందని అనుమానం లేకుండా ఢంకా భజాయించి చెప్ప వచ్చు.

ఇంతకీ ఈ పిల్ల ఎథిలీన్ గ్లయికాలు తాగి చచ్చిపోయిందా? సయనైడు తిని చచ్చిపోయిందా? ఈ విషయాన్ని ఎటు తేల్చడమో నాకింకా తెలియ లేదు.

తెలిసీ తెలియని మిడిమిడి జ్ఞానంతో ఈ పిల్ల ఎథిలీన్ గ్లయికాల్ తాగేసి చచ్చిపోయిన పక్షంలో ఆ ఇంట్లో మరొకరెవరేనా ఇదే అజ్ఞానంతో ఇదే పొరపాటు చేసేరంటే వాళ్లకి కూడా ప్రాణాపాయం. అందుకని పోలీసులని తోడు తీసుకుని ఆ పిల్ల ఇంటికి నేనే స్వయంగా వెళ్లేను. గరాజ్‌లో కారు బాగు చేస్తూ ఆ పిల్ల తమ్ముడు కనిపించేడు. కుర్రాడు ముఖం ఆరోగ్యంగా కనిపించ లేదు. చట్ట విరుద్ధమైన 'డ్రగ్గు'లు వాడుతున్నాడేమోనని అనుమానం వచ్చింది. కాని పైకి ఏమీ అనకుండా అతని ఆరోగ్యం గురించే వాకబు చేసేను. నేనడిగే ప్రశ్నలకి భయ పడ్డట్టున్నాడు. అడగ్గానే అభ్యంతరం చెప్పకుండా రక్తం,

మూత్రం మచ్చులు తీసి పరీక్ష కోసం ఇచ్చేడు. అతని శరీరంలో కూడ ప్రమాదకరమైన మట్టంలో ఎథిలీన్ గ్లయికాల్ కనిపించడంతో అప్పా, తమ్ముడూ ఇద్దరూ ఎందుకు ఈ ఎథిలీన్ గ్లయికాల్ తాగేరా అని ఒక ఆలోచన వచ్చింది. లేక, వీళ్లిద్దరి చేతా కిట్టని వాళ్లు ఎవరైనా ఎథిలీన్ గ్లయికాల్ తాగించేరా అని మరొక అనుమానం పట్టుకుంది. లేక, ఇద్దరూ ఎథిలీన్ గ్లయికాల్‌తో కల్తీ అయిన పదార్థాలేమయినా తిన్నారా?

ముందు తండ్రి వెళ్లి పోయాడు. తర్వాత కూతురు హరీ మని పోయింది. ఇప్పుడు కొడుకు వంతా? బతికున్నన్నాళ్లూ జిర్రున చీదెరగని తండ్రి అకస్మాత్తుగా చచ్చిపోయాడన్న మాట మీద నమ్మకం సన్నగిల్లింది. తండ్రి చావుకి అసలైన కారణం ఏమిటా అని చిన్న కుతూహలం మనస్సులో చెలరేగింది.

పిల్ల తండ్రి 'డెత్ సర్టిఫికేటు' తెప్పించి తనిఖీ చేసేను. నలభైఏడు నిండకుండానే చచ్చి పోయాడు. శవపరీక్ష చేయలేదు. చావుకి కారణం 'ఇన్‌ఫ్లుయంజా' కాని 'హెపటైటిస్' కాని అని రాసి ఉంది. వెనక చూపుతో ఆలోచించడం మొదలు పెట్టేను. విషం వల్ల చచ్చి పోయే ముందు కనిపించే లక్షణాలకీ, 'ఇన్‌ఫ్లుయంజా, హెపటైటిస్' లక్షణాలకీ మధ్య కొన్ని పోలికలు లేక పోలేదు. కనుక 'డెత్ సర్టిఫికేటు' రాసిన డాక్టరు పొరపాటు పడడానికి సావకాశం ఉంది. ఇది 'శం' వో, 'రం' వో, తేలాలంటే మరి కొంచెం లోతుగా తవ్వి చూడాలి.

కోర్టు వారు ఇచ్చిన అనుమతి పత్రాన్ని చేతులో పెట్టుకుని, ఖననం చేసిన పేటికని తవ్వించి బయటకి తీయించేను. శవసంరక్షకుడు శవాన్ని ఖననానికి చేయ వలసిన పద్ధతిలో తయారు చెయ్యక పోయినా, శవపేటిక లోపలికి గాలి కాని చొరబడినా, ఈ రెండేళ్లలోనూ లోపలి శరీరం కుళ్లి శిథిలం అయిపోయే సావకాశం ఉంది. అప్పుడు ఈ ప్రయత్నం అంతా వృథా.

శవపేటిక మూత తీసి లోపల చూసేం. అక్కడక్కడ బూజు పట్టింది తప్ప, శరీరం చెక్కు చెదరకుండా బాగానే ఉంది. శవాన్ని పరీక్ష చేసి చూడగా గోళ్ల కింద నల్లటి మరకలు కనిపించేయి. వీటిని ఇంగ్లీషులో 'మీస్ లైన్సు' అంటారు. పాషాణం తిని చచ్చిపోయిన వాళ్ల వేళ్ల గోళ్ల కింద విధిగా ఈ రకం నల్లటి మరకలు కనిపిస్తాయి. ఇవి శరీరంలో పాషాణం, లేదా 'ఆర్సెనిక్', ఉందని చెప్పడానికి కొండ గురుతులు. పాషాణం చిన్న చిన్న మోతాదులలో తింటే వెంటనే చావు రాదు కానీ ఆ ఆర్సెనిక్ గోళ్ల లోనూ, జుత్తు లోనూ ధరావతు చెయ్యబడుతుంది. చెట్టు మానుని అడ్డుగా కోసి, అందులోని చక్రాలని చూసి చెట్టు వయస్సు ఎలా చెప్ప వచ్చో, అలాగే తల వెంట్రుకలలో ఎంత పొడుగు మేర ఈ పాషాణం కనిపిస్తుందో దానిని బట్టి ఆ వ్యక్తి పాషాణం ఎన్నాళ్లు తిన్నాడో, ఎప్పటి నుండి ఎప్పటి వరకూ తిన్నాడో, లెక్క కట్టి చెప్ప వచ్చు. అందుకని శవం గోళ్లు, జుత్తు కత్తిరించి ప్రయోగశాలకి పరీక్ష నిమిత్తం పంపించేను. జుత్తు మచ్చులు కత్తిరించే ముందు ఏ మొన మూల భాగమో, ఏ మొన అగ్ర భాగమో జాగ్రత్తగా గుర్తు వేసి మరీ జాగ్రత్త పడ్డాను. ఎందుకంటే మూల భాగంలో ఉన్న జుత్తు కొత్తగా పుట్టినది, అగ్ర భాగంలో ఉన్న జుత్తు పాత కాలానిది.

గోళ్ల మచ్చులనీ, జుత్తు మచ్చులనీ 'టాక్సికాలజీ' శాలకి పరీక్షకి పంపేను. అక్కడ వాళ్లు ఈ మచ్చులని 1000 డిగ్రీలు సెల్సియస్ వేడి ఉన్న కొలిమిలో పెట్టి కాల్చేసరికి జుత్తూ, గోళ్లూ కాలిపోయి వాటిలో ఉన్న ఆర్సెనిక్ నాళికలో మిగిలింది. అంతే కాదు. జుత్తు మీద జరిపిన పరీక్షని బట్టి, ఈ ఆర్సెనిక్‌ని ఒక పెద్ద మోతాదులో కాకుండా, నెమ్మది నెమ్మదిగా చిన్న చిన్న మోతాదులలో ఎవరో ఈ తండ్రి చేత ఆరు నెలల పాటు తినిపించేరని నిర్ణయం జరిగింది. నా అనుమానం రూఢి అయింది.

పోలీసు పత్తేదారుని పిలిచి నా అనుమానం వెల్లడించేను.

పోలీసు అప్పుడు అన్నాడు. ''అయ్యా! పిల్లని, ఆ పిల్ల తండ్రిని కూడ ఎవరో ఖూనీ చేసేరనడానికి ఒక ఆధారం దొరికింది. 'ఎలా ఖూనీ చేసేరు?' అన్న ప్రశ్నకి సమాధానం దొరికింది? 'ఎవరు చేసేరు? ఎవరికి చేసే అవకాశం ఉంది? ఎందుకు చంపేరు?' అన్న ప్రశ్నలకి సమాధానం ఇంకా దొరక లేదు. వీటన్నిటిని కోర్టులో రుజువు చెయ్యాలంటే ఇంకా ఆధారాలు కావాలి.''

అలా అంటూనే పోలీసు ఏదో జ్ఞాపకం వచ్చినవాడిలా ఆలోచనలో పడిపోయేడు.

''ఏమిటి సంగతి?'' అని అడిగేను.

''ఏమీ లేదు. పిల్ల తల్లి బంగారం మలామా చేసే ఫేక్టరీలో పనిచేస్తున్నానని చెప్పింది. అక్కడ సయనైడు వాడతారు కదా?'' అంటూనే నా సమాధానం కొరకు ఆగకుండా, నా దగ్గర సెలవు తీసుకుని ఆ బంగారం పూత పూసే కార్ఖానాకి ప్రయాణం అయేడు.

అక్కడ ఫేక్టరీ పెద్ద నగలకి బంగారం పూత ఎలా పూస్తారో, ఏయే పరికరాలు వాడతారో, కొన్ని తొట్టెలలో ఉన్న ఆమ్లం, కొన్ని తొట్టెలలో ఉన్న సయనైడు అన్నీ చూపించేడు. సయనైడు దాచిన కొట్టుగది తాళం వేసి ఉంది. ఆ తాళం మేనేజరు దగ్గరే ఉంది. కాని మన డిటెక్టివ్‌కి ఆ కొట్టుగది తలుపు మీద, తలుపుకి వేసిన తాళం కప్ప మీద, తలుపు లోపల, తల్లి యొక్క వేలి ముద్రలు కనిపించేయి!

ఇల్లు సోదా చెయ్యగా ఇంట్లోని బీరువాలలో విషాల మీద, విషాల వాడకం మీద పుస్తకాలు కనిపించేయి. పోలీసులు గద్దించి ప్రశ్నించేసరికి ఎక్కువ మారాం చెయ్యకుండా తల్లి నేరం ఒప్పేసుకుంది.

రకరకాల విషాలు ఒకే సారి వాడితే డాక్టర్లు, పోలీసులు తికమక పడి చావుకి అసలు కారణం కనుక్కోలేక పట్టుకోలేరని అనుకుందిట.

భర్త చేత, పిల్లల చేత మిలియనేసి డాలర్లకి జీవిత భీమా కొనిపించి, ఆ డబ్బు కోసం చంపేసిందిట. డబ్బు కోసం ఆశ పడి కట్టుకున్న మగడిని చంపేసిందంటే పోలీసులు అర్థం చేసుకున్నారు. కానీ, వెధవ డబ్బు కోసం ఆశ పడి కన్న పిల్లలని ఎలా చంపిందో నాకు అర్థం కాలేదు.

''వెధవ దేశం, వెధవ కల్చరూను. ఈ మధ్యనే నార్త్ కేరొలైనాలో సూజన్ స్మిత్ తను కన్న పిల్లలిద్దరిని కారులో కూర్చోపెట్టి, ఆ కారుని చెరువులోకి నడిపించేసి చంపేసింది కదా?'' అని నాలో నేనే అనుకుంటూ విసుక్కున్నాను.

''కన్న పిల్లలని - ఒకళ్లని కాదు, ఇద్దరిని కాదు, ఏడుగురిని - శంతనుడి భార్య గంగ చంపెయ్య లేదూ - మన దేశంలో?'' అని నా అంతరాత్మ అడిగింది.

■ "సినిమా సగం మంచి లేచొచ్చావెందుకు?" అడిగాడు రావు.
"తెరమీద అయిదు సంవత్సరాల అనంతరం అని వేసేసరికి అంతసేపు కూర్చోలేక లేచొచ్చా" చెప్పాడు సుబ్బారావు.

■ హోటల్‌కొచ్చి దోసె ఆర్డరిచ్చాడు అయోమయరావు.
"దోసె మీద వెన్న పెట్టి తీసుకురమ్మంటారా సార్?" వినయంగా అడిగాడు వెయిటర్.
"ఏం? వెన్న పెట్టడానికి మీ దగ్గర ప్లేట్లు, కప్పులూ లేవా?" మండిపడ్డాడు అయోమయరావు.

—గొల్లపూడి శైలజ

Panasonic Littmann™ SHARP CROSS®

Nintendo® SONY Moulinex aiwa SEIKO

PARKER CITIZEN CASIO Canon PRESTO®

AMPLE FREE PARKING

# BUY RITE ELECTRONICS

WE SHIP DAILY NATIONWIDE FOR MAIL ORDERS

*Your Favorite 110V/220V Electronics Store Serving the Community Since 1989*

**WE WILL MATCH OR BEAT ANY ADVERTISED PRICES ON 220V APPLIANCES**

**Call India 59¢/minute 24 Hrs. 7 Days A Week NO SWITCHING REQUIRED**

Panasonic NTSC 4 Head VCR
36 Exp. Film (Kodak)
Sony HF 90 (Box of 10)
T-120 VDS Video Cassettes
Audio Head Cleaner
Video Head Cleaner
Japanese Watch (QTZ)
Hand Held Games
Citizen Mens & Ladies Qtz Watch
Battery Charger 110V/220V
Wet N Dry Grinder 110V/220V
Rechargeable Flashlight 220V
Solar Calculator
Panasonic Speaker Phone
Cordless Phone (Special)
Panasonic VCP PAL
Multi System TV: 21" wiremote
VCR Multisystem Panasonic
35 mm Autofocus Camera
Casio Digital Diary
PAL Camcorders
Indian CDs: Hindi, Punjabi, South Indian, Carnatic
Blood Pressure Monitor Digital
Blood Pressure Monitor Manual
Littman Stethescope
Thermometers Digital (Japanese)
Curling Iron 110V/220V
Binoculars
Citizen Walkman Auto Reverse
Pre-Rec Audio Casss. Large Selec.
Sony AM/FM Cassettes Walkman
Hair Dryer Folding 110V/220V
Clock Radio 110/220V
Charlie/Intimate Spray
Paring Knives
Egg Beater
Potato Peeler
Assorted Perfumes
AM/FM/SW Cassette Recorder 110V/220V
Food Chopper
Hamilton Beach Food Processor 220V
Hamilton Beach 5 Speed Mixer 220V
Hand Blender 220V
Black & Decker Steam Iron 220V
Coffee Grinder
2 Slice Toaster 220V
4 Slice Toater 220V
Toaster/Oven 220V
Osterizer 10 Speed Blade
Popcorn Maker 220V
Ice Cream Maker 220V
5 Cups Rice Cooker 110V/220V (name brand)
Blender/Food Processor Comb.
Sandwich Maker 220V
Duralex Unbreakable Glass
Cross & Parker Pens
Soft Luggage
Tortilla Maker
Roti maker 220V
Expandable Bag (Carry On)
Delsey Hard Case Luggage
Camcorder Carrying Case
Car Radio Cassette Player
Microwave Ovens (220V)
Playing Cards
Asstd. Wall Clock
Casio Data Cal. 50 Telememo
Casio Organs
AM Radio
Name Brand Jeans
Rayban Sunglasses (large variety)
Heating Pads 220V
Coffee Maker 220V
Vacuum Cleaner 220V
CD Player 220V
Atra/Trac II Blades
Gas Lighter
Nintendo 220V PAL
19" Toshiba TV NTSC
27" SONY TV NTSC
220V Emergency Lantern
Azan Alarm Clock
Breadmaker 220V
Brand name Fax 110/220V
Nivea Big Jumbo Size
Electric Kettle

We Sell Low Priced Domestic International Pre-Paid Calling Cards

We thank you for your continued patronage

WE ALSO CARRY LARGE SELECTION OF MUSIC, AUDIO CASSETTES & CDs IN HINDI, CARNATIC, TAMIL, TELEGU, CLASSICAL GHAZALS, DEVOTIONAL & MORE


Carrom Boards Now In Stock

**Authorized Agents For**
•Sumeet Asia Kitchen Machine •Sumeet Domestic Plus
•VIGO Money Transfer Home Delivery to Any Town in India
**BEST EXCHANGE RATES • SAFE • LEGAL • FAST**

**WE DO WORLDWIDE SUPER DIGITAL CONVERSION VHSC-8MM-VHS**

**Parkway Plaza, 1530B Oak Tree Road., Iselin, NJ 08830**
**Tel: (908) 548 9462 • Fax (908) 906 9387**

Oster® American Tourister Samsonite® TDK GLUCOMETER ENCORE® DIABETES CARE SYSTEM LIFESCAN




## పవర్ (కట్)

ఎండిపోయిన కాలవకాని, చెరువుకాని, కుంటకాని, ఏదైనా చూస్తూంటే లోపల్నుంచి మాటల్లో చెప్పలేని భయం పుట్టుకొస్తుంది. నీరు నిండుగా వున్న నదికేసి చూస్తూంటే కళ్ళకెంతో అందంగా వుండి మనసు కెంతో ఆనందంగా వుంటుంది. పరిగెత్తే గుంపుల గుంపుల మబ్బులకేసి చూస్తూంటే ఎన్నో వూహాలు ఆకారాల్ని దించుకుంటాయి. మబ్బులతో మనసు కలిపితే ఎన్నో ఆటలు మనకుమనం ఆడుకోవచ్చు. శ్రీకృష్ణుణ్ణి నీలమేఘశ్యాముడన్నారు. నల్లనివాడన్నారు. పరమశివుణ్ని వైట్‌మాన్ అండ్ పార్వతీదేవిని తెల్లని తల్లి అన్నారు. గరళకంఠుడైన శివశంకరస్వామి వారిని చిత్రకారులెందుకో తెల్లనివాడు, పద్మనయనమ్ముల వాడు అని కీర్తించక సదా నల్లనివాడుగా చిత్రించి భక్తులను మిస్‌గైడ్ చేస్తూ వచ్చారు.

దేవతలు అనగా మేజర్‌గాడ్స్ తపస్సు చేసి మన భక్తితో వాళ్ళని విసిగించి వూదరకొట్టితే ప్రత్యక్షమయి నరుడా ఏమి నీ కోరిక అని అడిగిన వరాల్ని నోర్మూసుకుని వచ్చినట్టు ఇచ్చేస్తారు. వరాలంటే పవర్స్ కదా! పవర్ అంటే శక్తి — ఎలక్ట్రిసిటీని మనం పవరంటున్నాము కాని నిజానికి అట్లకాడలో మాత్రం పవరు లేదా? మీ ఆవిడ అట్లకాడని విసిరిందనుకోండి మీరెక్కడుంటారు? అలవైకుంఠపురంబులోనో - ఆమూల సౌధంబుదాపలో వుంటారు. అట్లకాడే కాదు చెంబు విసిరిందనుకోండి. చెంబే కాదు గరిటో, గదో విసిరిందనుకోండి (నా మొహం, మనిళ్ళలో గద లెక్కడుంటాయి. డ్రామా కంపెనీల్లో చెక్క గదలుంటాయి. మెరుక్కాగితాలంటించినవి.) గదలు బ్రామిన్సు ఇళ్ళలో వుండవు. ఆ మాటకొస్తే ఎవరిళ్ళలో మటుకు ఎందుకుంటాయి. ఎవరేనా గద ధరించి ఆఫీసుకెడతారా? వెళ్ళరుగాక వెళ్ళరు. అసలెవరింట్లో అయినా విష్ణుచక్రం వుందా, ఎందుకుంటుంది? జంతికల గొట్టం వుండచ్చు. దేవతలు అలా ఆయుధాలు ధరించి తిరుగుతారు కాబోలు అనేట్లు బొమ్మల్లో కనబడతారు. అవి వారి సూపర్ పవర్స్ అన్నమాట. మేష్టర్లకి బెత్తంలో పవరున్నట్లు పోలీసువారికి లాఠీలోనూ, ఆడదానికి గరిటెలోనూ, బండివాడికి చెర్నాకోలలోనూ ఇలా రకరకాలుగా పవరుంటుంది. అది లాగేస్తే 'పవర్ కట్' అయి తోక తెగిన నక్కలా అయిపోతాడు.

ఈ రోజుల్లో 'పవర్ కట్' అంటే కరెంట్ తీసెయ్యడం అనే అర్థం వచ్చింది కాని - అంతకంటే నిగూడార్థం మరోటుంది. అది తరవాత చెప్తాను. విద్యుత్‌కోత అంటే విద్యుత్తుని కత్తిపీట ముందేసుకుని పొట్లకాయనో, బీరకాయనో, అరిటికాయనో తరిగినట్లు తరుగుతారనా - కాదు, మనకు పవర్ లేకుండా తీసేస్తారు. దీపాలుంచుకునే హక్కును, వెల్తురులో జీవించే హక్కును చేతులారా తొలగిస్తారు. ఇది మహాపరాధమే - పవరెప్పుడూ గదాధారి గదను (అధికారాన్ని) ధరించే వాడి చేతులో వుంటుంది. వాడు దాన్ని ఉపసంహరిస్తూ వుంటాడు. సంహరించడానికీ, ఉపసంహరించడానికీ యమ తేడా వుంది. ఉపసంహారము అంటే ఎక్కడికో అక్కడికి తెగ్గొట్టి ఇది అయిపోయిందిరా నోర్మూసుకుని పోయి పడుకో అని తోలెయ్యడం. సంహారం అంటే ఏకంగా కటాకట్ బలిచ్చెయ్యడం లాటిది. పవర్ కట్ అంటే పిండితార్థం లోకుల్ని పాలకులకి బలివ్వడం అన్నమాట. దీపాలు తీసేస్తే ఆసుపత్రుల్లో చచ్చేవాళ్ళు చస్తారు, రైళ్ళల్లో, బస్సుల్లో, రోడ్లమీద దొంగతనాలు, దోపిడీలు, కొట్టుకోడాలు, పొడుచుకోడాలు జరిగితే జరుగుతాయి. దీపాల్ని తీసెయ్యడంవలన, శక్తిని ఉపసంహరించడంవలన క్రయిం పెరిగిపోదా? అసలు చీకటి చీకటి పనులకు ప్రోత్సహించును గదా — ఇవతల ఫామిలీ ప్లానింగు పెట్టుకుని అవతల పవర్ కట్స్ విధించడంలో ఏమైనా యింగితం వుందా? చీకటివలన చిలిపి పనులు లావవుతాయా, అవవా? ఈ పవర్ కట్ కాలాన్ని వేస్టు చెయ్యకుండా వుండేవారు వుంటారు - ఆంధ్రప్రదేశ్ జనాభా పెరిగిపోయిందనుకోండి - వుంగా వుంగా - అమ్మా అమ్మా లతో దేశం దద్దరిల్లిపోతుంది. పవర్ కట్‌వల్ల ఇండస్ట్రీల్లో ఉత్పత్తులు పడిపోయినా, మరోచోట ఉత్పత్తులు పెరుగుతాయనడానికిదో ఉదాహరణ.

సహజంగా గవర్మెంటు వాళ్ళు పరమచింతా దీక్షితులు, నిత్య శాడిస్టులు. ఎవరు సంతోషంగా వున్నా వెంటనే పన్నులేసేస్తారు. ఈ శాడిస్టు మృగాలకి పవర్ కట్ ఒక కళాకేళి.

ఈ మధ్యనెక్కడో చదివాను - డాక్టర్లు, దుకాణాల వారూ చిన్న చిన్న జనరేటర్లు కొనుక్కుని ఆపరేషన్లూ, వ్యాపారాలు చేసుకుంటూంటే - కుళ్ళు ప్రభుత్వం వాళ్ళు అంటే విద్యుదధికార్లు 'లాట్ అల్లా మీరు సొంత జనరేటర్స్ పెట్టుకుని పవర్ వాడుకోడానికి వీల్లేదు - అరెస్ట్ చేస్తాం. డొక్క చీరేస్తాం' అని తిండీ, బట్టా ఇవ్వని మొగుడు పెళ్ళాం మీద నోరుచేసుకున్నట్లు నోరుచేసుకుందిట. గుడ్లు ఎర్రచేసిందట!

అమ్మ పెట్టా పెట్టదు, అడుక్కు తినానివ్వదని — కరెంటేమో కోత, వీళ్ళు ఇవ్వరు, ఇవ్వలేరు - (వేళాపాళా లేకుండా సమ్మెలు చేస్తామని బెదిరిస్తూ వుంటారు — వావీవరసా లేకుండా వేళాకోళమాడినట్లు - అవ్వను చూసి వసంతం జల్లినట్లు - ఈ కాస్త ముండా కరెంటుకు తోడు సమ్మె ఓటిట - ఓయి దరిద్ర భారతదేశమా - ఎలాటి సంతానమమ్మా నీది?)

ఈ చిన్న చిన్న బుల్లి బుల్లి జనరేటర్లకు - ముండా గవర్మెంటు పర్మిషనోటి, పైగా మీటరు తగిలిస్తారట - మీటర్ ప్రకారం ఎలక్ట్రిసిటీ బిల్లు కట్టాల్సిందేనట -) వారెవ్వా - ఏమి న్యాయం? ఏమి ధర్మం? ఏమి నీతి? వెనకటికి కోడలు పిల్లకు ముష్టివాడ్ని పొమ్మనే హక్కు లేనట్లు అత్తగారు ఆసీనుని ముష్టివాడ్ని పిలిచి రీయనాక్టు చేసిందట.

మన చవురుతో మన ఇంజన్‌తో మనం కరెంట్ తెచ్చుకుంటే - ఈ గవర్మెంటు కెందుకింత కడుపుబ్బు, కన్నెర్ర, కడుపు మంట, కాలి మంట — అస్సలిలాటి రూల్సు చెయ్యడానికి సిగ్గెందుకు వెయ్యదో అర్థం కాదు.

కరెంట్ కోత వలన కలిగించే అసౌకర్యానికి, అమర్యాదకి, నష్టానికి ప్రజలు దావా వేస్తే — ప్రజల కివ్వాలి నష్టపరిహారం! అవునా కాదా?

ఈ గవర్మెంట్లు పుచ్చిపోయాయి.

ప్రజల పవర్ని ప్రభుత్వాలుగాక ప్రభుత్వాల చేతుల్లోని పవర్ని ప్రజలే కట్ చెయ్యాలి. అజ్ఞానాంధకారం అంధకారాల్లో కెల్ల చెడ్డది కదా!

పవర్ కట్ల పద్మవ్యూహంలో సామాన్యుడి యాతన దేనికి? ఈ పాపం ఎవ్వరిదని వెర్రిగాలి ప్రశ్నిస్తూ వెళ్ళిపోడానికి వీల్లేదు. అడగండి పెద్దసారువాళ్ళని వాళ్ళ జేజెర్ని ... ఏ దేశ చరిత్ర చూసినా ఏమున్నది గర్వకారణం?

—పురాణం సీత

---

**శ్రీ పురాణం సుబ్రహ్మణ్యశర్మ:** గత నలభై అయిదు సంవత్సరాలుగా ప్రముఖ పాత్రికేయులుగా తెలుగువారికి సేవలనందించిన శ్రీ శర్మగారు ఇక మనకు లేరు అనితెలియజేయడానికి బాధ కలుగుతున్నది. చాలాకాలంగా ఆంధ్రజ్యోతి వారపత్రిక సంపాదకులుగా, ఆయన పురాణం సీత పేరుగా రచించిన ఇల్లాలి ముచ్చట్లు తెలుగు పాఠకలోకానికి చిరపరిచితమే. ఆయన 1987 లో ప్రచురించిన పై ఉల్లేఖనం 1997లోని పరిస్థితులకు కూడా అన్వయిస్తున్నదంటే ఆయన ఆలోచనా సామర్థ్యం, సృజనాత్మకత ఏపాటిదో తెలుస్తుంది. 1984 లో మొట్టమొదటి తెలుగు కళా సమితి ప్రారంభ కార్యక్రమం సంక్రాంతి పండుగనాడు ఆయన ముఖ్యాతిథిగా, రాజాలక్ష్మి ఫౌండేషన్ అవార్డు విజేత ప్రతినిధిగా విచ్చేసి మనకు శుభాకాంక్షలు తెలిపారు. తెలుగుజ్యోతి నామకరణానికి కూడా హాజరయ్యారు. మన తెలుగు జ్యోతికి ఆంధ్రజ్యోతికి వారధిగా నిలిచారు. అయిదు సంవత్సరాలక్రితం పార్శ్వ పక్షవాతంతో హైదరాబాదులో విశ్రాంతి తీసుకుంటూండేవారు. ఆయన ఎన్నో నవలలు, కథలు, కథానికలను కూడా రచించారు. తెలుగు కళాసమితి, తెలుగుజ్యోతుల తరఫున ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ, ఆయన కుటుంబానికి సంతాపం తెలుపుతున్నాం.... కి.ర.

# నాన్న చీకటి

–కనక ప్రసాద్, Gainesville, FL

నాన్నకి చిత్రమైన అలవాటు. ఒక్కళ్ళే అలా చీకట్లో కూర్చుంటారు. ఒక్కోసారి నేను ఆలస్యంగా ఇంటికొస్తాను. ఇల్లంతా చీకటిగా ఉంటుంది. నెమ్మదిగా చప్పుడు కాకుండా లోపలికెళ్తాను. అమ్మ పాపం అలిసిపోయి పడుకుని ఉంటుంది. అసలే దానికి ఒ పట్టాన నిద్ర పట్టదు. మెత్తగా అడుగులేసుకుంటూ వెళ్ళి, లుంగీలోకి మారి వంటింట్లోకి మంచినీళ్ళకోసం వెళ్తాను. వంటింట్లోకి అడుగేసి ఫ్రిజ్ దగ్గరికి వెళ్ళబోతే నాన్న కుర్చీని తన్నుకుని బోర్లా పడ్డంత పనవుతుంది. ఆయన వంటింట్లో చీకట్లో కూర్చుని సిగరెట్టు కాలుస్తున్నారు.

'నాన్నా?'

'పెద్దా?!...'

'వెళ్ళి పడుకోకూడదూ...?'

'ఊ...'

కానీ ఆయన పడుకోడానికి వెళ్ళరు. అందరూ పడుకున్న చాలా సేపటికీ ఆయనింకా అక్కడే పడక్కుర్చీలో కూర్చుని సిగరెట్టు కాలుస్తూ ఉంటారు.

మామూలప్పుడు నేను గదిలో కూర్చుని ఏదో చదువుతూంటాను. మా అమ్మ పెరుగు తోడుకోసం పాలు కాచి చల్లారబెడుతుంటుంది. శీను గాడు మేడమీద పడుకోడానికెళ్తాడు. మా చెల్లి హాల్లో టీవీ చూసి చూసి తనూ పడుకోడాని కెళ్తుంది. ఇంకా సేపటికి మా అమ్మా వంటింటి లైటార్పేసి 'శరణు దశరథరామా సకల జీవుల రక్షకా... ఆర్త త్రాణ పరాయణా... అనాథ రక్షకా.. శరణం శరణం శరణం...' అని వల్లించుకుంటూ పడుకోడానికి లేస్తుంది. ఇంకా సేపటికి పదిన్నరా. ఇలాగ నేను మంచీళ్ళకి లేస్తాను. (నాకు మాట్లాడితే దాహం వేస్తుంది.) వంటింట్లోకి మంచినీళ్ళకి వెళ్ళబోయి మళ్ళీ నాన్న కుర్చీని గుద్దుకుని పడ్డంత పనవుతుంది. నేను శలవులకని ఇంటికొస్తే ఈయనిలా చీకట్లో కూర్చుంటారని నేను కల కాసేనా? నాకు ఈ సంగతి మొదట్లో పట్టింపుండేది కాదు. నాన్న మాత్రం రోజూ రాత్రుళ్ళు అక్కడే చీకట్లో శిలా విగ్రహంలాగా... సిగరెట్టు కాల్చుకుంటూ, ఏదో ఆలోచించుకుంటూ.

'ఏటి నాన్నా? పడుకోడానికెళ్ళరా...? '

'ఎల్తాను పెద్దా... '

అనడం అంటారు గాని అక్కడ్నించి వెళ్ళరు. అలా కూర్చుని చీకట్లోకి పరధ్యానంగా చూస్తూ. నాకు బేజారుగా ఉంటుంది. ఏంటో అర్థం కాదు. ఈయన దేని గురించి ఇంత లెక్కన ఆలోచిస్తూ ఉంటాడు? ఒసారి అదే అడిగేను–

'ఏంటి నాన్నా అంత ఆలోచన? ఏటీ?...'

'ఏటీ లేదురా...!'

ఇంక చికాకేసి ఆయన్ని అలాగే వొదిలేసి పడుకోడాని కెళ్ళిపోయాను. నాకు ఎంత సేపటికీ నిద్దర్రాలేదు. దాహం వేసింది. అదిగో. ఆయనక్కడే ఉన్నారు. పేకట్లో సిగరెట్లు అయిపోయేయి కాబోలు. తనుమాత్రం చీకట్లో మడత కుర్చీలో అలాగే కూర్చున్నారు. రెండ్నిమిషాలకి నాకు చీకటి అలవాటైపోయింది. లైటెయ్యకుండానే ఫ్రిజ్ తీసి మంచినీళ్ళు వొంపుకున్నాను. ఆయన్ని దగ్గరసా చూస్తే అలా కళ్ళు తెరుచుకుని గాల్లోకి చూస్తున్నారు. కళ్ళు రెప్పన్నా వెయ్యకుండా. అసలు నేనక్కడికి వచ్చినట్టు ఆయనకి స్పృహ లేదు. నాకు భయం వేసింది. కొంచె గట్టిగానే

'ఏంటి నాన్నా? పడుకోడానికెళ్ళరా...?' అన్నాను.

'ఎల్తాను గోపీ? నువ్వెళ్ళు... ఊ... '

'అది కాదు... ఏటలాగ ఒక్కళ్ళే చీకట్లో కూర్చుంటారు. ఎంతకని...? ఊ...? ఏంటి దేనిగురించి వర్రీ అవుతున్నారు?'

'ఏం లేదు పెద్దా!... ఏటీ లేదూ... రెస్టుకోసం... అంతే! '

ఆయన చెప్పే పద్ధతి చూస్తే నమ్మాలనే అనిపించింది. ఆయన గొంతులో వర్రీ, దుఃఖం ఏమి లేవు. మడత కుర్చీలో అలాగ్గంటలు గంటలు చీకట్లో జీబు జీబుమని... రెస్టేటి రెట్సు?

ఏమై ఉంటుంది?

డబ్బులకోసం కాదు. మాకు డబ్బుకి ఇబ్బంది లేదు. ఆయన హెల్త్ గురించీ కాదు. ఇంట్లో అందరికీ ఒంట్లో బాగానే ఉంది. ఇంక ఏం ఆలోచనో నాకు తోచలేదు. కాని ఏదో చెప్పలేని దిగులు పట్టుకుంది. అలా మొహంలోన ఏ ఫీలింగ్ లేకుండా ప్రశాంతంగా కూర్చుంటారు... రెస్ట్ అంట! అదేం రెస్టు...

ఆయన బుర్రలో ఏంవుందో నాకెలా తెలిసేది? అసలు దేని గురించి ఆలోచిస్తున్నారో... అసలేం ప్రోబ్లెమ్ లేదేమో. ఆయన మామూలుగానే ఉన్నారు... కాని సంగతేంటో తెలీకపోతే నాకే కదా వర్రీ!

ముసిలి పిచ్చా? ఆయనకి ముసిలి పిచ్చేంటి ఇంకా ఏభైనాలుగేళ్ళు. మామూలుగా నలుగుర్లో కుర్చున్నప్పుడు నవ్వుతాలు మనిషే. మిగిలిందంతా మునుపటిలాగే ఉంది. ఇప్పటికీ ఎండలో కూర్చుని పేపరు మొహానికి అడ్డంగా పెట్టుకుని చదువుతారు, వారఫలాలు మొట్టమొదట చూస్తారు, కాంగ్రెస్ పార్టీని తిడతారు. అసలు చూడ్డానిక్కూడా ఏభైల్లో మనిషిలా అనిపించరు. వీధిలో వాళ్ళు కూడా ఆ మాటే అంటారు, 'జగ్గారావు కేటి పెళ్ళి కొడుకులాగున్నాడు.'

అది పగటిపూట. ఈ రాత్రి పూట మాత్రం ఇలాగ చీకట్లో కూర్చుని కళ్ళు రెప్పలు వెయ్యకుండా ఏ మూడో జాము దాకానో సిగరెట్లు కాల్చుకుంటూ కూర్చుంటారు. ఆయనన్నట్టు రెస్ట్ తీసుకోడానికే అయితే మంచిదే. అలాగే అని సరిపెట్టుకుంటాము. కాని ఒకవేళ ఇంకేదేనా అయితే...? అలాగ బెల్లం కొట్టిన దిమ్మలాగ కూర్చుంటారు గానీ మాటైనా మాట్లాడరేమి? ఒనవ్వూ, ఒ ఏడుపూ ఏవీ లేకుండా...

అలా ఎవరికీ చెప్పకుండా మూడు రోజులు చూసేక ఇంక నాకు కోపం వచ్చింది. ఏంటో తెలీని చేతకాని తనానికి ఉడుకుమోత్తనానికి నాకు కోపం...

'ఏంటి నాన్నా? దేనిగురించి... అలాగ బాధపడుతున్నారు...?'

'ఏటిలేదు నాన్నా. ఏట్లేదన్నానా...!'

ఈసారి నేను వదల దల్చుకోలేదు. అటో ఇటో తేలుస్తాను.

'ఏటీ లేదంటారు... ఏటీ లేకపోతే ఎందుకలాగ ఒక్కళ్ళు కూర్చుని చీకట్లోని...? ఇంత రాత్రివేళ...'

'రెస్ట్ తీసుకుంటాను గోపీ! నాకిక్కడే బాగుంది...'

ఇలాగ లాభం లేదు. రేపు మళ్ళా ఈయనిక్కడే నేనక్కడే చీకట్లో రడి...

'బాగుంట్రం కాదు నాన్నా! అలాగ దేనిగురించి ఆలోచిస్తారు? ఎందుకలా ఒక్కళ్ళూ కూర్చుంటారు? ఏటి దేనిగురించి వర్రీ అవుతున్నారు... నాతోటి చెప్పకూడదా...?'

'చెప్పటానికేటి లేదురా! ఏం లేదన్నానా... ఇలాగ రెస్ట్ తీసుకోడానికీ... నువ్వెళ్ళు.'

నా కోపం పోయింది. కాని నాన్న గురించి ఇంకా బెంగగానే ఉంటుంది. కాని ఈ సంగతేదో తెలిస్తే తప్ప పిచ్చెక్కేలా ఉంది. నెమ్మదిగా దగ్గరకెళ్ళి నచ్చచెప్పుతున్నట్టు అడిగేను.

'అలా కాదు నాన్నా! దేని గురించి మీరాలోచిస్తున్నారో అదే చెప్పండి... మీకి వర్రీ అనిసి నేనన్లేదు కదా... ఏంటి మనీ ప్రోబ్లెమ్మా? ఏటి హెల్తా...? ఎవరిగురించి బెంగ పెట్టుకున్నారా...? '

'ఎవరి గురించి కాదన్నానా! ఇలాగ జనరల్‌గా కుచోనుంటాను... ఫలానా దాని గురించని కాదు పెద్దా...'

బాగా రాత్రయిపోయింది. వీధిలో కుక్కలు మొరుగుతున్నాయి. ఇల్లంతా చీకటిగా నిశ్శబ్దంగా ఉంది హాల్లో వెంకట్రమణమూర్తి దగ్గర ఎలక్ట్రిక్ దీపం మెరుస్తూ మెరుస్తూ వెలిగే వెల్తురు తప్ప. నేను సెకెండ్ షో సినిమా చూసి హోటల్‌లో తిని చప్పుడు కాకుండా తాళం తీసుకుని లోపలికొచ్చేను. ఇంట్లోకెళ్ళక ముందే తెలుసు నాన్న వంటింట్లో చీకట్లో కూర్చుని ఉంటాడని.

ఆ చీకట్లోనే ఆయన నడుం వంగిన ఆకారం మరింత నల్లగా తెలుస్తోంది. అదే కుర్చీలో అలాగే కూర్చొని కళ్ళు రెప్పవెయ్యకుండా శూన్యంలోకి చూస్తున్నారు. నేను చీకట్లోనే కాసేపు నిలబడ్డాను. తరవాత మొహమాటం చంపుకుని నాన్న కుర్చీవైపు నడిచి–

'నాన్నగారూ' అన్నాను.

'గోపీ...' అన్నారు. ఆయన గొంతు లోతుగా కలలోలాగ.

నాకేసి చూడ లేదు. కుర్చీలో ఇంతైనా కదల్లేదు.

నేను ఫ్రిజ్ వైపుకి వెళ్ళబోయి మళ్ళీ కుర్చీని తన్నుకుంటానేమోనని వెళ్ళి లైటేసేను. నాన్న నిద్దట్లో పిడుగు పడ్డట్టు తుళ్ళి పడిపోయి లేచి మళ్ళా కూర్చున్నారు.

'ఏం నాన్నా ? ఉలిక్కి పడ్డారు?'

'లైటేసేవా...? లైటింగు మనకి పడదు...'

'లైటేస్తే ఏవి?'

'ఏవి లేదు. లైటింగ్ మనకి పడదు...'

నేను అసహనంగా మంచినీళ్ళు ఒంపుకుని వెంటనే లైటార్పేసేను. మళ్ళీ నాన్నకేసి తిరిగి,

'ఏట్లేదేటి నాన్నా! ఎళ్ళి పడుకోవచ్చు కదా. లేదు మీక్కావాలంటే వొచ్చి హాల్లో కుర్చోండి... '

'ఇక్కడ పెంకుటింట్లో చల్లగా బావుంటుందిరా... ఆ మిద్దింట్లో దీపాలు... లైటింగు మనకి మొదట్నించీ ఎలర్జీ...'

నాకు కొంచెం ఊరటగా అనిపించింది. నాన్న చిన్నప్పుడు వల్లరి గుడబలో కళ్ళాలకెళ్ళి రాత్రుళ్ళు నిద్దర పోయేవాడు. ఏడుగురు పిల్లల సంసారం ఈడవ లేక తాత కాశీ వెళ్ళిపోతే నూర్పులకాడ మా నాన్నే నిద్దర్లు లేకుండా కాపలా కాసేవాడు. యుద్ధం రోజుల్లో బాంబింగప్పుడు జనాలందరూ విశాఖపట్నం వదిలి పట్నాలంట పారిపోతే మా నాన్న మాత్రం కరంటు పోయిన ఇరుకు సందుల్లో నడుస్తూ ఆకాశంకేసీ సముద్రంకేసీ చూసేవాడని మా నానమ్మ చెప్పే కథల జ్ఞాపకం వచ్చేయి. ఆ చీకట్లంట పెరిగిన కుర్రాడే మా నాన్న...

'ఐతే ఏటీ లేదంటూరా? చీకట్లోనే మీకు బాగుంటాదా... '

'ఊ... దీపాలుంటే బుర్ర తోచదురా...'

ఇంక మాటాడకుండా గ్లాసు టేబిల్ మీద పెట్టి నా గదివైపు పోబోయేను. అంతలో జ్ఞాపకం వచ్చింది.

'పోనీ కూచుంటే కూచున్నారు... అలా కూచుని ఏటాలోచిస్తారు నాన్నా?'

'ఫలానా అని లేదు గోపీ!... ఏటీ లేదు!...'

✿✿✿✿✿✿

మూలం: **Jerome Weidman,"My father sits in the dark"**

# రూమ్

తప్పదు గనక అడ్డుపడిన
తాళాన్ని తీసేసి రూంలోకి వెళతాను
తలుపు సందులోంచీ వుత్తరాలు జారిపడితే
వొంగి అందుకోవాలి
లేదా తిన్నగానే వెళ్ళమ్మ
ఈ రూంలో సజీవులూ, నిర్జీవులూ నేనూ
ఒకర్నొకరం బాగా ఎరుగుదుం గనక
తలుపులు మూసుకున్నా — మాకు
సిటీ జంక్షన్‌లో చోద్యం చూస్తున్నట్టే వుంటుంది
రూంలో ఏకాంతం, స్మశాన నిశ్శబ్దం
ఒకప్పుడు కనిపించేవేమో!
ఇప్పుడంతా బాగానే వుంది
ఇందులోనే ఆత్మ నిగ్రహం సాధించాను
ఏకోనేకో నమః అనుకుని సాయం పృష్టించుకోవడం నేర్చుకున్నాను
(ఇందులో రూం సహకారం ఎంతైనా వుంది)
నేను సెల్కిర్క్ లాగ కిందకి దిగకుండా
రూమే నన్ను సేవ్ చేసింది
అసలు—
నేను రూంని ప్రేమించకముందే
రూమే నన్ను ప్రేమించడం నేర్చుకుంది
నా మీద రూం ప్రభావం ఎంతైనా... కాదు, ఎంతో వుంది
ఇంటికి దూరంగా వుంటున్నాను గనక
దీనికి ఉదాహరణ లివ్వగలను
ఇప్పుడు స్టేషన్ ఆవరణ
కథల్లో వినే కాశ్మీరం శాలువాలా కనిపించడం మానేసింది
రెయిళ్ళని తల్చుకుంటే
పూర్వంలా పొగనీళ్ళ కళ్ళు ఎర్రబార్లేదు
చెప్పాముగా!
నేనీ రూంలో ఆత్మనిగ్రహం సాధించానని
నేనీ రూమ్ ఆత్మని
ఈ రూమ్ నా శరీరం
నేనెప్పుడైనా రూంలోంచీ బైటకి రాబోతే - ఆ దృశ్యం
ఉబ్బిన పుట్టుమచ్చ లోంచీ
వెంట్రుక బైట పడ్తున్నట్టుంటుంది
ఒక్కోసారి మనం
పుస్తకం చదువుతూ చదువుతూ
చదివిన వాక్యమే మళ్ళీ చదవబోయినట్టు
నేను రూం బైటకొచ్చి — తాళం వేస్తూ వేస్తూనే
తాళం తీసి రూంలోకి వెళిపోతాను
అదేదో కథలో నక్కకీ, మొసలికీ
చెలియలి కట్టముందు చెలిమి కుదిరినట్టు
నాకూ, నా రూంకీ ఎన్నాళ్ళైనా పొసగుతుంది.

— వాసు

x "నేను ఏదేశాల్లో ఉన్నన్నాళ్ళూ- వారానికి రెండు చొప్పన ఉత్తరాలు వ్రాయమంటున్నావ్... నేనంటే నీకెంత ప్రేమ సుధీ!"
"స్టాంపులు కలెక్టు చేసుకుందామనీ."
– బుద్ధిగం పాండురంగారెడ్డి

x అమాయకురాలైన మరదల్ని దగ్గరకు లాక్కున్న బావ "నీవు ఒక్క ముద్దు ఇస్తే ఈ ప్రపంచం అంతా చూపిస్తాను" అన్నాడు.
మరదలు పిల్ల సంబరపడి వెంటనే ముద్దిచ్చేసింది.
బావ లోపలికెళ్ళి అట్లాసు తీసుకొచ్చి మరదలు కిచ్చాడు.
– బుద్ధిగం పాండురంగారెడ్డి

"నా కన్నీ మా నాన్న పోలికలే వచ్చాయంటే భయమేస్తోంది."
"అదేంటి అలా అంటావు, ఆడ పిల్లకి తండ్రి పోలిక అదృష్టం"
"ఏం. అదృష్టమో! నాన్నలా వంట చేస్తూ, పిల్లల్ని ఆడించవలసి వస్తుందనేనా భయం."
—శిరీష

# 'శ్రీ రాజా – లక్ష్మీ' పురస్కార ప్రదానోత్సవం – 96

**– దూసి ధర్మారావు, Srikakulam, AP**

"భారతీయ సనాతన ధర్మం శాఖోపశాఖలతో విస్తరించిన వటవృక్షం. ఈ శాఖలు వేళ్ళుగామారి మళ్ళీ మహా వృక్షాలై కనిపించే ఈ ధర్మం ఒకేవృక్షం. అది ఒకే విత్తనంలోంచి మొలిచింది. ఈదేశంలోని భిన్నత్వంలోగల మౌలికమైన ఈ ఒక్క నిజాన్ని గుర్తించగలిగిన వారు ఏ విషయంతోను విభేదించరు. ఈదేశంలోని చాలమంది గొప్పవారు, ప్రపంచంలో మానవుడు సాధించగల పరిపూర్ణతకి నిదర్శనాలుగా నిలిచారు. ఈరోజు మనం అటువంటి ఒక ప్రపంచ పౌరుని, డా.అబిద్‌హుసేన్ లో గుర్తించి 'శ్రీ రాజా–లక్ష్మీ' పురస్కారంతో సత్కరిస్తున్నాం." రవీంద్రభారతిలో నవంబరు 19న జరిగిన శ్రీరాజా–లక్ష్మీ పురస్కార ప్రదానోత్సవ సభలో పైవిధంగా సాగిన సద్గురు శ్రీశివానందమూర్తిగారి అధ్యక్షోపన్యాసం ఉపనిషన్మధ్యపూర ధారా ప్రసంగమై సభాప్రారంభం చేసింది.

1979లో పదివేల రూపాయలతో ప్రారంభమైన శ్రీరాజా–లక్ష్మీ పురస్కారం ఈరోజు లక్షరూపాయలకు పెంచబడిందనీ, ఒకేఒక్క అవార్డు ఈరోజు నాలుగు ప్రతిష్ఠాత్మక అవార్డులుగా విస్తరించిందనీ, ఈ అభ్యుదయం ఫౌండేషన్ అధినేత శ్రీ రమణయ్యరాజా గారి వ్యక్తిత్వానికి నిదర్శనం అంటూ గౌ. అతిథి డా. బెజవాడ గోపాలరెడ్డి అభినందించారు. 89దాటి 90లో అడుగుపెడుతున్న గోపాలరెడ్డి 69దాటి 70లో ప్రవేశించిన రాజాగారిని జరీకండువాతో సత్కరించారు.

**ఒకటి నాలుగైన వేళ:** 1979లో శ్రీశ్రీ గారితో శ్రీకారం చుట్టుకన్న ఒకే ఒక్క పదివేల పురస్కారం 1996లో లక్షరూపాయలయింది. ప్రధాన పురస్కారంగా నిలిచింది. తమ ప్రతిభతో జాతిజీవితాన్ని మలుపుతిప్పిన అనేకమంది శృంగాయమాన మూర్తులకు ఏటేటా నిరవధికంగా ప్రదానం చేయబడుతూ వస్తున్నది.

ఒకే అవార్డుతో తృప్తిచెందని 'రాజా' తమ షష్టిపూర్తి సంవత్సరం 1987లో సాహిత్యానికి పదివేల రూపాయల ప్రత్యేక పురస్కారం ప్రారంభించారు. 1994లో శ్రీమతి లక్ష్మి గారి షష్టిపూర్తి కానుకగా పదివేల రూపాయల వైదిక పురస్కారం ప్రారంభించారు. ఆర్షవిజ్ఞానం, వేదవేదాంగాలూ శాస్త్రాలూ ఔపోసన పట్టిన ఘనాపాటిలకిచ్చే ఈ అవార్డు 'లక్ష్మీ రాజా' వైదిక పురస్కారం. అమెరికాంధ్రులు డా.రామకృష్ణ జొన్నాడ, సావిత్రిజొన్నాడ గారల సౌజన్యంతో 1996 నుండి 10వేల రూపాయల 'గురువును గుర్తించండి' పురస్కారం ప్రారంభించబడింది. ఈనాలుగు పురస్కారాలకు అర్హులను లక్ష్మి గారి జన్మదినం ఆగస్టు 15న ప్రకటిస్తారు. రాజాగారి జన్మదినం నవంబరు 19న ప్రదానం చేస్తారు.

**ప్రధాన పురస్కారం:** పారమంటిన పరిపాలనాదక్షత, భారతీయ మానవతాదృక్పథంతో విదేశాలను ప్రభావితంచేసిన రాజనీతిజ్ఞత, మూర్తీభవించిన డా.అబిద్‌హుసేన్ గారిని, ఒక లక్షరూపాయలు, శాలువ, పూలదండ, సన్మాన ఫలకంతో శ్రీరాజాగారు సహకరిస్తుండగా, సద్గురు శివానందమూర్తి గారు సత్కరించారు. డా.పి.యస్.యన్ మూర్తి సన్మానపత్రం చదివారు.

డా. అబిద్‌హుసేను, కలెక్టర్ నుండి కార్యదర్శి వరకు, అమెరికా రాయబారినుండి ఐక్యరాజ్యసమితి డెలిగేటు వరకు జాతీయ అంతర్జాతీయ సంబంధాలలో మానవతా పరిమళాలు ప్రసరించి, తాను సందర్శించిన అన్ని దేశాలలోను తెలుగుజెండాను సమున్నతంగా ఎగరేసిన ప్రతిభాశాలి. వారి చేతిచలువతో ప్రపంచదేశాలతో భారతవాణిజ్యం, పరిశ్రమాభివృద్ధి, సాంకేతిక బదలాయింపు వంటి రంగాలలో మనదేశం గణనీయమైన అభివృద్ధి సాధించింది. శ్రీ రాజా–లక్ష్మీ పురస్కారం పొందిన ఈ ప్రపంచ మానవునికి అమెరికాలో న్యూజెర్సీలో తెలుగు కళాసమితికి చెందిన డా. కె.వి.రావు, డా. జ్యోతిరావుల రెండువేల డాలర్లూ, కొలరేడో స్ప్రింగ్స్‌కు చెందిన డా. సోమయాజుల చలపతిరావు గారి ఐదువందల డాలర్లూ విశ్వ పురస్కారంగా అమెరికాలో అందించబడతాయి. అమెరికానుండి వచ్చిన శ్రీ చలికొండ రామకృష్ణ దంపతులు డా. అబిద్ హుసేన్ గారిని సభాముఖంగా ఆహ్వానించారు. డా. దీనబంధు పుష్పమాలాలంకృతులను చేసారు.

గత సం. సభాధ్యక్షులుగా, అమెరికానుండి డా. కిడాంబి రఘునాథ్ వచ్చారు. వారు ఈ సంవత్సరంనుండి, ఈ అవార్డు గ్రహీతకు అమెరికా రౌండ్‌ట్రిప్ టికెట్టు తానే భరిస్తానని ప్రకటించారు. ఈ అర్హతపొందిన మొదటి అవార్డుగ్రహీత డా. అబిద్‌హుసేన్.

**సాహితీ పురస్కారం:** ఒక అర్థశతాబ్దం పాటు 'ఆంధ్రప్రభ' వారపత్రికలో ఒకేఒక కాలమ్ 'ప్రమదావనం' ద్వారా లక్షలాది పాఠకులను తమ అనంతమైన వైవిధ్యమైన ప్రతిభతో ప్రభావితంచేసిన రచయిత్రి శ్రీమతి మాలతీ చందూర్ గారికి, 1996 శ్రీ రాజా–లక్ష్మీ సాహితీ పురస్కారం ప్రదానం చేయబడింది. డా. పప్పు వేణుగోపాలరావు సన్మానపత్రం చదివారు. తెలుగుపెద్ద డా. బెజవాడ గోపాలరెడ్డిగారు శాలువతో పూలదండతో సత్కరించారు. శ్రీ రాజా–లక్ష్మీ పురస్కారం 15 వేల రూపాయలతో పాటు, మిత్తింటి ఆదినారాయణ, మిత్తింటి అన్నపూర్ణమ్మల 'మాన్ మాఫ్' అవార్డు 10 వేల రూపాయలు, శ్రీ కలశపూడివారి 5 వేల రూపాయలు, డా. కొచ్చెర్లకోట కృష్ణ, డా. జనని గారి చెరి 10 వేల రూపాయలు, మొత్తం 50 వేల రూపాయల పురస్కారం మాలతీ చందూర్ గారికి బహూకరించబడింది.

**వైదిక పురస్కారం:** చదుర్వేది, స్వాధ్యాయరత్న, వేదభాషాచార్య, శ్రౌతభాస్కర బ్రహ్మశ్రీ అగ్నిహోత్ర సోమయాజి ఘనాపాటి గారికి 10 వేల వైదిక పురస్కారం, ఆధ్యాత్మికభాస్కరులు సద్గురు శ్రీ శివానందమూర్తి గారి చేతులమీదుగా బహూకరించబడింది. శ్రీ కలశపూడి శ్రీనివాసరావుగారి 5 వేల పురస్కారం, శాలువా, పూలదండ కూడా వారి చేతులమీదుగానే అందుకున్నారు. శ్రీ రామకృష్ణ శాస్త్రి సన్మానపత్రం చదివారు. బ్రహ్మశ్రీ దెందుకూరు అగ్నిహోత్ర సోమయాజిగారు సోమయాగము, పాండరీకము, త్రిసాహస్ర మహాగ్నిచయనము, సముద్రపాండరీకము, సర్వతోముఖ వాజపేయ యాగములను నిర్వహించిన అధ్వర్యులు.

**'గురువును గుర్తించండి':** అమెరికాంధ్రులు డా. రామకృష్ణ జొన్నాడ , సావిత్రి గారి సౌజన్యంతో ఈ సంవత్సరమే ప్రారంభించబడిన 'గురువును గుర్తించండి' పురస్కారం ప్రథమంగా శ్రీకాకుళం జిల్లా టెక్కలి ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ పప్పు హనుమంత రావు స్వీకరించారు. మద్రాసు సీనియర్ జర్నలిస్టు శ్రీ బి.యస్.ఆర్. కృష్ణవారిని శాలువతో పూలదండతో సత్కరించారు. శ్రీ జొన్నాడ సీతారామయ్య 10 వేల రూపాయల చెక్‌ను బహూకరించారు. శ్రీ హనుమంతరావు గత మూడు దశాబ్దాలుగా అనేక గ్రామీణ, గిరిజన పాఠశాలలలో పనిచేసి వేలాదిమంది జీవితాలకు వెలుగులు ప్రసరించారు.

ఆంధ్రవిశ్వవిద్యాలయం ప్రొఫెసర్ ప్రసన్నకుమార్ తమ పురస్కార ప్రసంగంలో డా. అబిద్ హుసేన్ గారి ఔన్నత్యాన్ని పదచిత్రాలుగాచేసి, వారి బహుముఖీన ప్రతిభావిశేషాలను అద్దంపట్టి సభాసదులకు చూపించారు.

**కృతజ్ఞతా పరిమళాలు :** "యం యం కామయతే పురుష స్తం స్తం వేదేన సాధయేత్." అంటూ వేదములు సమస్త పాపములను పోగొట్టి, పవిత్రతను చేకూరుస్తాయని వివరిస్తూ, అవార్డులన్నిటితోపాటు వైదికపుస్కారం కూడా ప్రారంభించిన ఫౌండేషన్ వారి ఆర్షధర్మాభిమానాన్ని ప్రస్తుతిస్తూ శ్రీ దెందుకూరి

అగ్నిహోత్ర సోమయాజి తమ కృతజ్ఞత చెప్పారు.

సాహితీ పురస్కార గ్రహీత డా. మాలతీ చందూర్ "రాజకీయ నాయకులకీ, సినిమావారికీ మించిన సృజనాత్మకజీవులు రచయితలు. సామాజికచేతన వారి చిత్రణలో దర్పణన్యాయం పొందుతుంది. రచయితలపట్ల అవగాహన, గౌరవం కలగాలంటే, సాహిత్యపిపాస తెలుగు ప్రజలలో కలగాలన్నదే నాస్వప్నం." అంటూ, రచయితలతో పాటు రచయిత్రులను కూడా ప్రోత్సహిస్తున్న శ్రీ రాజా-లక్ష్మీ ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలియచేశారు.

**కదిలించిన ఔదార్యం :** ఆర్ద్రత నిండిన మనసుతో, ఆప్యాయత నిండిన మాటతో, ఆనందం, కృతజ్ఞతా ఔదార్యం ముప్పిరిగొంటే గుండె లోతుల్లోంచి వచ్చిన అనిర్వచనీయమైన అనుభూతితో, డా. అబిద్ హుసేన్ గారి ప్రసంగం సభాసదులను కదిలించింది. "భారతదేశం వైభవోపేతమైన భవిష్యత్తువైపు ప్రయాణం చేసున్నది. మన ప్రజాస్వామ్యం గ్రామీణ ప్రాంతాలలో వేళ్ళూనుకొని బలపడుతున్నది. ఆర్థికంగా మరికొద్ది సంవత్సరాలలో నాదేశం ప్రపంచదేశాలలో అగ్రగామి అవుతుంది. సర్వతోముఖంగా భారతదేశం అభివృద్ధి చెందుతున్నందుకు గర్విస్తున్నాను. కాని అత్యంత సంపన్నదేశంగా ఈదేశానికి ఎప్పుడూ గౌరవం లభించదు. దీనికి గొప్ప చరిత్ర ఉంది, నాగరికత ఉంది, సంప్రదాయం ఉంది, సంస్కృతి ఉంది. మన సంస్కృతి తరతరాలుగా ప్రపంచదేశాలకు ఆదర్శంగా నిలిచింది. ఈ సంస్కృతిని గుర్తుంచుకొని నిరంతరం మన సంస్కృతీపరిరక్షణ కొనసాగించాలి." తరగెత్తిన గోదావరిలా సాగుతున్న డా. అబిద్ హుసేన్ తమ ప్రసంగం క్షణం నిలిపి, తమకు పురస్కారంగా బహూకరించబడిన లక్ష రూపాయలను ఆంధ్రప్రదేశ్ తుఫాను బాధితుల సహాయనిధికి తమ విరాళంగా అందించమని శ్రీ రాజాగారికి చెక్ అందించినపుడు సభ ఆర్ద్రమైంది. కృతజ్ఞత సభాసదులను ముంచెత్తింది. డా. అబిద్ హుసేను గారి అనూహ్యమైన ఔదార్యంతో వాతావరణం రవంత చలించింది.

**నందమూరి అందెల సందడి :** సభాకార్యక్రమానికి ముందు ఆహూతుల మనసులకు నందమూరి తారకరామ్ (ఎన్.టి.ఆర్. మనవడు) అందెలసందడి గిలిగింతలు పెట్టి స్వాగతం పలికింది. చిరుతప్రాయంలోనే కూచిపూడి నాట్యభంగిమలలో అతడుచూపిన పరిణతి అందరినీ అలరించింది. 'జయము జయము' పూజానృత్యంతో మంగళప్రదంగా ప్రారంభమైన శ్రీ రాజా-లక్ష్మీ పురస్కార ప్రదానోత్సవ సభ చి॥రాజేష్ ప్రతిపాదించిన వందన సమర్పణతో మంగళాంతమైంది.

తెలుగువారికే ప్రతిష్ఠాత్మకమైన ఈ అవార్డులు భాగ్యనగరంలో నిర్వహించి రాజధాని కళాభిమానులకు పాల్గొనే భాగ్యం కలిగించిన రాజాగారికి హైదరాబాదీయులు మనసులోనే కృతజ్ఞత తెలియచేసుకున్నారు.

సభాసదులకు స్వాగతం పలికిన డా. పప్పు వేణుగోపాలరావు గారికీ, కొంతభాగం వ్యాఖ్యాతగా నిర్వహించిన నాకూ, ఉడతాభక్తి సహాయంచేసే అవకాశం కలిగినందుకు ధన్యులం..........




## పచ్చటి తీగెల్లోంచి పువ్వుల్ని నడిపించే శక్తి


పచ్చటి తీగెల్లోంచి ప్రవహించి
పువ్వుల బతుకుల్ని నడిపించే బిజిలీ
నాకాలాన్నీ శాసిస్తుంది
పొగరు వృక్షాల్ని వేళ్ళంట పెకలించే శక్తి
నా రోజుల్ని క్రమంగా హరిస్తుంది
ఈ ముసలి రోజాపువ్వు చెవిలోకి వంగి వెర్రిగా అంటాను
నీ రెక్కల్ని మాడ్చిన వడగాలి సుడిలోనికే సుమా
నా నవ యౌవనవనం అల్లాడి రాలేది

వరడు కొండల కింద జలధార సృష్టించే శక్తే
నా ధమనుల్లోంచి రక్తాన్ని పీల్చేది
హిమనీ నదాలకై గంగోత్రి వెలిరాళ్ళు కరిగించే వేడి
నా మృదువైన హృదయాన్ని
వయసు మరలో పోసి పాషాణాలుగా మార్చేది
ఉన్మత్త దృక్కులకు వెక్కిళ్ళు జతచేసి గుసగుసలు పోతాను
ఈ కొండ సెలఏళ్ళు ఇగిరిగిరి పోతున్న నా కన్నీళ్ళు

వానకీ వరదకీ ఉప్పు తుంపరగాలి వింజామరలు వీచు ఆ చేతిలోనే
సందేహ వార్ధిలో తడబడే నా పడవ తెరచాప
రాతి పెదవుల రాత్రి కవ్వింతలోనికే బేలగా నడుస్తూ
కడసారి మాటల్ని దోసిళ్ళలో నింపి షాజహా శిథిలాలయం చెంత-
మిత్రమా!
నీ సౌందర్య హర్మ్యాన్ని మట్టి పాల్చేసిన ఆ పురుగే
నా ఆదర్శ శిల్పాన్ని లోనుండి గుట్టుగా తొలిచేది

– కనక ప్రసాద్,
Gainesville, FL

(మూలం: Dylan Thomas
"The force that through the green fuse drives the flower")



# DAMA VENKAIAH ASSOCIATES



## TAXES, INSURANCE & PENSION SERVICES (T.I.P.S)

## EXPERTISE ON ESTATE TAXES

**140-14 Laburnum Avenue**
**Flushing, NY 11355**

(718) 762-7173, (718) 961-3654, (908) 463-1220
Fax: (718) 359-7384

Seminars on Estate Taxes, Insurance & Pension
Call for convenient locations

# A half century of low cost

**20-year dividend histories**
**Whole life, Male age 35, Issues 1921-1970**

| Year: | Ranked first: | NML rank: |
|---|---|---|
| 1941 | Metropolitan | 2 |
| 1942 | Northwestern Mutual | 1 |
| 1943 | Northwestern Mutual | 1 |
| 1944 | Northwestern Mutual | 1 |
| 1945 | Northwestern Mutual | 1 |
| 1946 | Mutual Life Assurance, Canada | 2 |
| 1947 | Northwestern Mutual | 1 |
| 1948 | Teachers Insurance & Annuity | 2 |
| 1949 | Mutual Life Assurance, Canada | 2 |
| 1950 | Mutual Life Assurance, Canada | 2 |
| 1951 | Mutual Life Assurance, Canada | 2 |
| 1952 | Mutual Life Assurance, Canada | 2 |
| 1953 | Mutual Life Assurance, Canada | 3 |
| 1954 | Great West, Canada (non-par) | 3 |
| 1955 | Manufacturers (non-par) | 4 |
| 1956 | Metropolitan | 2 |
| 1957 | Metropolitan | 2 |
| 1958 | Northwestern Mutual | 1 |
| 1959 | Metropolitan | 3 |
| 1960 | Metropolitan | 2 |
| 1961 | Metropolitan | 2 |
| 1962 | Northwestern Mutual | 1 |
| 1963 | Northwestern Mutual | 1 |
| 1964 | New York Life | 2 |
| 1965 | Mutual of New York | 7 |
| 1966 | Mutual of New York | 7 |
| 1967 | John Hancock | 3 |
| 1968 | John Hancock | 2 |
| 1969 | John Hancock | 2 |
| 1970 | Northwestern Mutual | 1 |
| 1971 | Northwestern Mutual | 1 |
| 1972 | Northwestern Mutual | 1 |
| 1973 | Northwestern Mutual | 1 |
| 1974 | Northwestern Mutual | 1 |
| 1975 | Northwestern Mutual | 1 |
| 1976 | Northwestern Mutual | 1 |
| 1977 | Northwestern Mutual | 1 |
| 1978 | Northwestern Mutual | 1 |
| 1979 | Northwestern Mutual | 1 |
| 1980 | Northwestern Mutual | 1 |
| 1981 | Northwestern Mutual | 1 |
| 1982 | Northwestern Mutual | 1 |
| 1983 | Northwestern Mutual | 1 |
| 1984 | Northwestern Mutual | 1 |
| 1985 | Northwestern Mutual | 1 |
| 1986 | Northwestern Mutual | 1 |
| 1987 | Northwestern Mutual | 1 |
| 1988 | Northwestern Mutual | 1 |
| 1989 | State Farm | 2 |
| 1990 | Northwestern Mutual | 1 |

**Source: Best's Review, Best's Flitcraft Compend**

With Best's first study using historical 20-year interest-adjusted cost indexes in 1973, Northwestern began an unprecedented 16 consecutive first-place rankings.

But what happened before Best's 20-year actual histories using interest-adjusted cost indexes?

Northwestern Mutual's Actuarial Department, compiled an independent study of policies issued as far back as 1921 — 50 years of 20-year dividend histories. Included were companies ranked among the current top 25 in assets, among them several companies issuing nonparticipating policies. Their research shows 28 first-place rankings by Northwestern in the last 50 years.

Companies ranking first with the lowest 20-year interest-adjusted surrender cost index since 1941 are:

| Company | 1st-place rankings |
|---|---|
| Northwestern Mutual | 28 |
| Metropolitan | 6 |
| Mutual Life Assurance, Canada | 6 |
| John Hancock | 3 |
| Mutual of New York | 2 |
| Great West Life, Canada | 1 |
| New York Life | 1 |
| Teacher's Insurance & Annuity | 1 |
| Manufacturers | 1 |
| State Farm | 1 |

**Northwestern Mutual Life®**

The Quiet Company.® Where actions speak louder than words.

# ఇరవయ్యవ శతాబ్దపు తెలుగు కవులు (1)

–కల్లూరి శ్యామల, New Delhi

ఇరవయ్యవ శతాబ్దపుఆఖరి దశకం లోనుంచి ఇరవై ఒకటవ శతాబ్దపు పొలిమేరలు కనిపిస్తుంటే మనిషి అడవులు, కొండలు, ఎడారులు దాటి వూరి పొలిమేరలు కనిపిస్తుంటే ఎల్లాంటి వుత్సాహాన్ని పొందుతాడో అలాంటి వుత్సాహం అందరికీ కలుగుతుంది. ఆ మలుపు దగ్గిర వుండగలగడం ఆ అనుభూతిని పొందాలనుకోవడం ప్రతి మనిషికీ అంతరాంతరాలలో వుండే ప్రగాఢమైన ఆకాంక్ష. ఆ వరం అందరికీ లభించక పోవచ్చు. అదుగో, ఆఖరి ఐదు మైళ్ళే అన్నట్టు, ఆఖరి ఐదు సంవత్సరాలే! మలుపును చేరుకోబోతున్నాం అనుకుంటూంటే విధి హఠాత్తుగాకన్ను మూసి కన్ను తెరిచేంతలో మనిషిని ధరాతలంనుంచి మాయం చేసెయ్యవచ్చును. జీవితాంతం కలసి నడుస్తాం అని అనుకున్న సహచరులు, సహచారులూ నిలువునా అర్థాంతరంగా మాయమైపోవచ్చును. చూస్తున్న వాళ్ళు చూస్తూనే వుండిపోతారు. అయితే ఆ మలుపును చేరుకున్న వాళ్ళ మాటేమిటి? అని మీరడగ వచ్చును.

ఆ మలుపు వస్తోంది! సుదీర్ఘ ప్రయాణం తర్వాత ఇల్లు చేరుకుంటున్నాం అన్న ఆలోచన కలిగించే తొందర, మూసివున్న తలుపుల లోపల ఏముందో అన్న కుతూహలం కలిగించే తొందర, మలుపు అవతల మనకి తెలియని భవిష్యత్తు మనకోసం ఏమి దాచి వుంచిందోనన్న తెలియని భయం, ఒక శతాబ్దం లోనుంచి వేరే శతాబ్దంలోకి నడిచి వచ్చామా అన్న ఆశ్చర్యం, అన్నీ కలగా పులగంగా కలిసి పోయిన ఒక వింత అనుభూతి, అనుభవం ఆ మలుపు.

అయితే ఇదే సమయంలో ప్రతి మనిషికీ రానున్న శతాబ్దం మనకేమి ఇస్తుందోనన్న భయం కుతూహలంతో పాటు వెళ్ళిపోయిన వంద సంవత్సరాలు ఏమి మిగిల్చాయి అన్న ప్రశ్న వుదయించక మానదు. ఈ సమయంలో ఒక జాతి పొందిన సంస్కృతీ వికాసం పర్యావలోకించ బడుతుంది. రిటైరయిన ఒక వ్యక్తి మర్నాటి నుంచీ తన గడచిన జీవిత అనుభవాలనీ, మైలు రాళ్ళనీ పదేపదే నెమరు వేసుకుంటూ వుంటాడు. క్రొత్త సంవత్సరం వస్తోందంటే ప్రతి పత్రికా గడచిన సంవత్సరంలోని విశేషాలని గుర్తు చేస్తుంది. పుట్టిన రోజునాడు ప్రతి వ్యక్తి వచ్చే సంవత్సరం జాతక ఫలాలతో పాటు గడచిన సంవత్సరంలో ఏమి జరిగింది అని మననం చేసుకుంటాడు.

ఎవరైన ఒక వ్యక్తి ఇల్లాంటి పర్యావలోకనం చెయ్యాలంటే మొత్తం ప్రపంచ చరిత్రని చెయ్యలేడు. తనదైన ఒక పరిధి ఏర్పాటు చేసుకుని అందులో ఎంత లోతుగా వెళ్ళ గలిగితే అంత లోతుగా పరిశీలిస్తాడు. మనకి సంబంధించిన కొన్ని నిజాలని గురించి మాత్రం మనం అధికారంతో మాట్లాడగలము.

ఈ శతాబ్దం రెండు ప్రపంచ యుద్ధాల్ని చూసింది. అంతకు ముందు కనీ వినీ ఎరుగని అణుబాంబుల విస్ఫోటాల్ని చూసింది. భారతదేశంతో సహా ఎన్నో దేశాలలో ముఖ్యంగా ఆఫ్రికా, ఆసియా ఖండాలలో స్వాతంత్ర్య పోరాటాలు జరిగాయి. కొన్ని దేశాలలో హింసలు, మారణ హోమాలు జరిగితే భారతదేశంలో స్వతంత్ర పోరాటం అహింసే పరమావధిగా జరిగింది. కొందరు అనన్య సామాన్యులైన వ్యక్తులు అపూర్వమైన మార్పులని నాగరికతా వికాసంలో మనకి చూపించి మానవ చరిత్రని తిరగ రాసి మనకి మార్గ దర్శకులైనారు. స్వేచ్ఛవేపు, పురోగతివేపు మనిషి వేసిన ప్రతి అడుగు అతను సృష్టించిన చిత్రం, సాహిత్యం, సంగీతం తదాది కళల్లో ప్రతి ఫలించింది. మహాత్మాగాంధి, మార్టిన్ లూథర్ కింగ్, జాన్ కెన్నెడి, నెల్సన్ మండేలా ఎలా కవిత్వంలో కళల్లో నివాళులందుకున్నారో, అల్లాగే హిట్లర్, ఇదీ అమీన్, సద్దామ్ హుస్సేన్ లాంటి నేతలు కవుల కళాకారుల ఆగ్రహానికి గురి అయ్యారు. ఇలా రాజకీయ రంగంలోనే కాక, సామాజిక, సాంఘిక, నైతిక కళా సాహిత్య రంగాలలో మనిషి మనస్సు మీద ముద్రలు వేసిన మహానుభావులెందరో అందరికీ సాహిత్యం చోటు కలిపించింది. నివాళులర్పించింది. మనిషి సిగ్గుతో తలవంచుకునేలా చేసిన ఎన్నో సంఘటనల్ని ఖండించింది.

ఈ శతాబ్దపు తెలుగు కవిత్వ పోకడల్ని పరిశీలిస్తే, ఒక విషయం మనకి తేట తెల్లమవుతుంది. ప్రపంచ చరిత్రలో జరిగిన అన్ని రాజకీయ, సాంఘిక చైతన్యాలు, మార్పులు, మన దేశంలోనే జరిగిన స్వాతంత్ర్య పోరాటం, గాంధీ ప్రభావం, సాంఘిక దురాచారాల పట్ల తిరుగుబాటు, పాశ్చాత్య సాహిత్య ప్రభావంతో తెలుగు కవులు పొందిన చైతన్యం, స్ఫూర్తి, వ్యవహారిక భాషా వుద్యమం, స్వాతంత్ర్యానంతర దేశ చరిత్ర, మత కల్లోలాలు, ఆర్థిక సంక్షోభాలూ, విప్లవ, తిరుగుబాటు ధోరణులు, అనుభూతి కవిత్వాలు, ఆకలి కవిత్వాలు ప్రబోధ కవిత్వం ఒకటేమిటి సమస్తం తెలుగు కవిత్వంలో చోటు చేసుకున్నాయి. స్వాతంత్ర్య పోరాటం, గాంధీ జీవితం, చరిత్ర ప్రభావం, సాంఘిక దురాచారాల పట్ల తిరుగుబాటు, నిరసన మొదటి అర్థ శతాబ్దంలో జరిగితే, స్వతంత్ర దేశంగా స్వేచ్ఛ వాయువులు పీల్చిన తర్వాత కొన్నేళ్ళు మితి మీరిన తృప్తి, నెమ్మదిగా ఆర్థిక సంక్షోభం కలిగించిన అసమానతలు, తిరుగుబాట్లు, విప్లవాలు, మతోన్మాదం నేడు కలిగిస్తున్న ఉన్మాద స్థితి, మళ్ళీ అనుభూతి కవిత్వం వేపు అడుగులు వేస్తున్న జాడలు ఈ శతాబ్దపు రెండవ భాగంలో జరిగిన, జరుగుతున్న ధోరణులు.


ఈ వివిధ ధోరణులని దృష్టిలో పెట్టుకుని ఆ పంథాలలో రాసిన కవులని సాహిత్య పరంగా పరిశీలిస్తే ఇరవయ్యవ శతాబ్దపు తెలుగు కవిత్వాన్ని సమీక్షించినట్లవుతుంది. ప్రతి కవిని తీసుకుని ఇతను దేశభక్తి కవి, ఇతను విప్లవ కవి, ఇతను అనుభూతి కవి అనే ముద్రలను మనం వేయడం కంటే ఈ కవులను సమగ్రంగా ఒక్కొక్కరినీ పరిశీలిస్తూ పోతే మనకి ఒక అవగాహన ఈ శతాబ్దపు సాహిత్యం పట్ల ఏర్పడుతుంది. ఈ శతాబ్దంలో జీవించిన తెలుగు కవులనీ ఒక్కొక్కరిని పరిచయం చెయ్యాలనే వుత్సాహం కలుగుతున్నది. ఇదీ వీరు రాసిన కవిత్వం అని అధికారంగా చెప్పటానికి తగినంత సాహసం నాకు లేదు. కనుక కేవలం హృదయ పరంగా నాకు నచ్చిన కవుల్ని, నేను మెచ్చిన వారి కవితల్ని మీముందు వుంచుతాను. వీరు వచ్చే శతాబ్దంలో కూడ మిమ్మల్ని స్ఫూర్తితో పలకరించ గలిగిన చేవ వున్నవాళ్ళు అని ఘంటాపథంగా చెప్పవచ్చును. కవిత్వం యొక్క మంచి చెడ్డల్ని విశ్లేషించటానికి 'సహృదయ హృదయమేవ ప్రమాణమ్' అని మన పెద్దలు చెపుతారు. 'ఏది సహృదయం?' అని ప్రశ్నించుకుంటే కవి యొక్క రసానుభూతితో సమానంగా స్పందించగలిగిన హృదయము అని నేను అనుకుంటూ వుంటాను.

కవుల్లో అనేక రకాలు! ఎన్ని రకాల కవులో అన్ని పోకడలూ! చలం చెప్పినట్లు ప్రపంచం బాధలు తమవి అనుకున్న కవులు కొందరూ, తమ బాధలన్నీ ప్రపంచానివీ అనుకున్నవారు కొందరూ! అయితే బాధ, వేదన కవిత్వానికి మూలం! వేదనలో మగ్గిన మనిషి ఆవేదనలోనుంచి పైకి లేచి, తన బాధని తన నుంచి విడదీసి, విశ్లేషించి దాన్ని ఒక తపస్సుగా, ఒక ధ్యానంగా జీవించి ఆ బాధ ద్వారా మానవాళికి బ్రహ్మానందానుభూతిని ఇచ్చే స్రష్టలు, ద్రష్టలు కవులు. అలాంటి కొందరిని గురించి వచ్చే సంచికల్లో తెలుసుకుందాం!........................ (ఇంకా వుంది)

మీా యింటిపై ఋణాలను తగ్గించవలెనన్నా , మీా వసతిసౌకర్యాలను ఉచితంగా చర్చించదలచుకున్నా

శ్రీ ఎర్రమిల్లి సత్యనారాయణమూర్తిగారిని సంప్రదించండి

కొత్త నివాసాన్ని కొనదలచుకున్నా, ప్రస్తుత నివాసపు ఋణాలను పొదుపుచేయదలచుకున్నా ఎన్నో ప్రణాళికలనివ్వగలము.




**BUYING OR SELLING A HOME ?**
BEFORE YOU PICK UP THE PAPER PICK UP THE PHONE CALL AND ASK FOR

## MURTHY YERRAMILLI

YOUR COMMUNITY REALTORS AT

## WEICHERT REALTORS ®


908-297-0200 908-821-7309
908-405-8863 (PAGE 24 HOURS)

**For your residential, commercial and business needs.**

We also offer free market analysis, free pre-qualification and free school reports.

I am a notary public too.

# Home Owners



$ave $50,000 to $100,000

ON YOUR EXISTING HOME LOAN

*Without* **REFINANCING !!!**

FREE INFORMATION AND A FREE COMPUTER MORTGAGE ANALYSIS

CALL:
908-297-0200 908-821-7309
908-405-8863 (PAGE 24 HOURS)

# సత్యవాక్కు

– శంకరమంచి శ్యాంప్రసాద్
Palakurthi, AP

(ఆట వెలది పద్యములు)

స్నేహభావమనెడు సేతువు నిర్మింప
విశ్వశాంతి యెల్ల వెల్లి విరియు
శాంతిలేని నాడు సర్వమ్ము నరకమ్ము
శ్యాము పలుకు వాక్కు సత్యవాక్కు

వేల భాషలందు వెదకి జూడంగను
తేనెకన్న తీపి తెలుగు భాష
అట్టి భాష మరచు ఆంధ్రుండు అంధుండు
శ్యాము పలుకు వాక్కు సత్యవాక్కు

ఆంధ్రదేశమందు అవధాన విద్యకు
మంచి రోజులొచ్చె మహితముగను
అబ్బురంబు పరచె అమెరికా నావిద్య
శ్యాము పలుకు వాక్కు సత్యవాక్కు

కోనసీమలోని కొబ్బరి చెట్లన్ని
కూలిపోవ రైతు కుమిలి పోగ
వరద వలన ఆంధ్ర వల్లకాడయ్యెరా
శ్యాము పలుకు వాక్కు సత్యవాక్కు

సానుభూతి జూప సమసిపోయెడు నట్టి
బాధ కాదిదియును గాథకాని
అట్టి గాథ చెరుప అందించు అర్థమ్ము
శ్యాము పలుకు వాక్కు సత్యవాక్కు

గాంధి పేరుజెప్పి బ్రాంది షాపులు పెట్టు
'పెద్ద' మనుషులంత పేరు కొరకు
ప్రజల సేవపేర పరిగెత్తుకొచ్చిరి
శ్యాము పలుకు వాక్కు సత్యవాక్కు

నమ్మకమ్ము లేక నాకంబుకేగినా
సుఖము నొంద గలమె సుధను గ్రోల
ఎదుటి వారిలోన ఎంచుకోమంచిని
శ్యాము పలుకు వాక్కు సత్యవాక్కు

కలిమిలేములందు కలిసి మెలగునట్టి
మంచివారి నెపుడు మరువబోకు
ఏరుదాటి తెప్ప ఎగదన్నరాదురా
శ్యాము పలుకు వాక్కు సత్యవాక్కు

కత్తి నిలువబోదు కలము ముందెపుడును
ఖడ్గ బలముకన్న కలము మిన్న
కలము గలుగు వాడె కాళున్ని యెదిరించు
శ్యాము పలుకువాక్కు సత్యవాక్కు

విశ్వనాథ కవిత వేనోళ్ళ కీర్తించె
తెలుగు విభవమెల్ల తేజరిల్ల
స్ఫూర్తి యొసగువాడె సూర్యుడై వెలుగొందు
శ్యాము పలుకు వాక్కు సత్యవాక్కు

ప్రతిభ గలుగువాడు పదివేల రీతుల
కార్యభారమోర్చి ఖ్యాతిగాంచు
కల్లి బొల్లి వలన కాలంబె హరణంబు
శ్యాము పలుకు వాక్కు సత్యవాక్కు

కులము మతము పేర కూడుట కంటెను
కష్ట సుఖములందు కలుసు కొనుట
పరమ హితుడుగాగ పరమాత్మకింపగు
శ్యాము పలుకు వాక్కు సత్యవాక్కు

ప్రజల బాధనెల్ల పట్టించు కొనుచును
న్యాయమెరుగు వాడె నాయకుండు
దీన జనులయందు దివ్వెయై వెలుగొందు
శ్యాము పలుకు వాక్కు సత్యవాక్కు

విఱ్ఱ వీగబోకు విద్యార్థి దశయందు
నేర్చుకొనుట కెంతొ నేర్పుజూపు
గర్వమున్న వాడు సర్వమ్ము కోల్పోవు
శ్యాము పలుకు వాక్కు సత్యవాక్కు

దేశ సేవకొరకు దేహమ్ములొసగిన
ధర్మవీరులెపుడు ధరణిపైన
వెలుగుచుంద్రుగాక వెయ్యేళ్ళవరకైన
శ్యాము పలుకు వాక్కు సత్యవాక్కు

అమ్మయన్న పలుకె అమృతంబు నొసగుచు
పిలిచినంతలోనె ప్రియము గూర్చు
తల్లినైన నేడు తలుచురా తెలుగులో
శ్యాము పలుకు వాక్కు సత్యవాక్కు.

# శ్రీ మెహెరు బాబాను

శ్రీ మెహెరు బాబాను దర్శించరండి
శ్రీరస్తు శుభమస్తు మీకౌనుసుండి ॥శ్రీ॥

పదునాల్గు భువనాలు పాలించు తండ్రి
భవమును దాటించు పరమాత్ముడండి
దుష్టులరావించి శిష్టులగావించు
మస్తుల గాలించి ప్రేమగ లాలించు ॥శ్రీ॥

అహల్య బ్రోచిన శ్రీరాముడండి
అక్రూర వరదుడు శ్రీకృష్ణుడండి
త్రికరణ శుద్ధికి జోరాష్టరండి
భ్రాతృత్వమునకు శ్రీ బ్రహ్మాదండి ॥శ్రీ॥

సత్యమహింసకు సిద్ధార్థుడండి
పతితుల పాలిటి ప్రభువేను సుండి
ప్రేమకు దయకు పెట్టింది పేరండి
ఆర్తావనుడి అవతారుడండి ॥శ్రీ॥

మాయలు లేవండి మర్మము లేదండి
మౌనముగా ఉండి మేల్కొల్పునండి ॥శ్రీ॥

– మంత్రవాది శ్రీరామమూర్తి
**Edison, NJ**

# ప్లీజ్!........ హెల్ప్!!

ఎర్రగా పొడిచిన
సూరీడు
నీ ఎర్రని పెదాల్ని చూసి....
తెల్లబోయాడు!
ఉక్రోషం పట్టలేక,
వేడెక్కిపోయి
తన
తీక్ష్ణ కిరణాలతో
నన్ను వేధిస్తున్నాడు!!
చెలీ!
నీ చల్లనిచూపుల్తో
వెన్నెల్లాంటి
నీ చిరునవ్వుజల్లుల్తో
నన్ను
సేద తీర్చవూ?

--– దివాకర్ పేరి
Fords, NJ

# మెఱుపులు : “సారమతిన్”

–వేమూరి వేంకట రామనాథం, Piscataway, NJ

“ సారమతిన్ గవీంద్రులు ప్రసన్న కథా కలితార్థ యుక్తి లో
నారసి మేలునా, నితరు లక్షర రమ్యత నాదరింప, నా
నా రుచిరార్థ సూక్తి నిధి నన్నయ భట్టు తెనుంగునన్ మహా
భారత సంహితా రచన బంధురుడయ్యె జగద్ధితంబుగన్.”

ఇది భారత రచననారంభించు ముందు నన్నయ వ్రాసిన ఉత్పలమాలా వృత్తము. ఈ పద్యానికిగల ప్రశస్తి, నాదృష్టిలో, బహుళము, విశిష్టము. నన్నయ తెనుగులో ఆదికవి అయితే, భారతం తెలుగులోని ఆదికావ్యం అయితే, ఆ కావ్యంలోని ఆది పద్యాలలోనిది యీ వృత్తం. అంతకుమించిన అభినందనపాత్రమైన గుణమొకటి ఉన్నది యీ పద్యంలో: కవిత్వము ఎలా ఉండవలెనో దరిదాపు నిర్వచించటం. ఇది నన్నయ తలచి వ్రాశాడో, లేక ఆ మహా పురుషునినోట స్వచ్ఛందంగా ఆపలుకు తీర్పులు ఉట్టిపడ్డాయో మనం చెప్పలేము కాని, ఒపికతో విచక్షణాచక్షువుతో పరిశీలిస్తే ఈ పద్యంలో ఇమిడి ఉన్న మహత్తరభావాలు విపులమవుతాయి.

ఇందులోని మొదటిపదం “సారమతిన్.” ప్రస్తుతానికి “శ్రేష్ఠమయిన మనసుతో” అని దీనికి అర్థం చెప్పుకుని, అదిగల కవులకు కవితలో ఏమేమి గోచరించవలెనో ఈపద్యం సూచించిన తీరు గమనించుదాం. కవితకు కావలసిన మౌలికగుణం ప్రసన్నత. నేను క్రొత్తగా ఉపాధ్యాయవృత్తి స్వీకరించిన రోజులలో శ్రీ పింగళి లక్ష్మీకాంతం గారు కవితాప్రసక్తి వచ్చినప్పుడు, “పద్యం ప్రసన్నంగా ఉండవలెనోయి,” అంటూ ఉండటం ఇప్పటికీ నా చెవులలో గింగురుమంటూ ఉంటుంది. ఈపదానికి నిఘంటువు అర్థం “నిర్మలము, సంతుష్టము” అని ఉన్నది; కాని ప్రసన్నత అనగానే ఒకవిధమైన సద్యోమార్దవస్ఫూర్తి, ఆకర్షణీయత, మనకుతోస్తుంది. తేనెటీగను విచ్చిన విరితెక్కలు దగ్గఱకు లాగుకొనగల గుణం ప్రసన్నతలో ఉంది. ఇది “యిది అది” అని ఎంత చెప్పినా చివరకు మన హృదయాన్ని తటాలున స్పందింపజేసే ప్రజ్ఞ గా దీనిని అర్థం చేసికోవాలి. నేను నైరోబీలో ఒకశిశువుకు ఫోటో తీశాను. అదిచూసిన ప్రతివారు క్షణం ఆలోచనలేకుండా “అచ్చబొమ్మలాగా ఉన్నదండి” అనేవారు. (తల్లి, పాపం, పిల్లకు “ధిష్టి” తీసేది.) మఱి, ఎన్ని ఇతరచిత్రాలు చూడము, శిశువులవి; కాని అన్నీ అలా అనిపించవే “బొమ్మలాగా” అని. ప్రసన్నత వివరణలో ఇదొక పిట్టకథలాంటిది అనుకొనండి.

ఈ ప్రసన్నత ఎలా ఉద్భవిస్తుంది అన్నది సమంజసమైన ప్రశ్నయే. కొంతవఱకు సాంకేతికంగా సమాధానం చెప్పవచ్చును–కొంతవఱకే సుమా. ఈపద్యంలోనే మనకు కావలసిన పదార్థాలు చాల ఉన్నాయి. వినండి.

తనరచనలో వాంఛితమైన ప్రత్యేకాంశం ఒకటి పేర్కొన్నాడు నన్నయ: కథా కలితార్థయుక్తి. ఇందులో మూడు ఉపభాగాలున్నాయి. మొదటిది కథను చెప్పేతీరు. నేను ఇంతకుముందు వ్రాసిన ఒకవ్యాసంలో కథాకథనము గూర్చి ముచ్చటించాను. నన్నయది ఇందులో పెద్దచేయి: నలదమయంతి – ఉపాఖ్యానం చదవండి. భారతమంతా కథలపుట్ట గదా, మొదటి పుటనుండి తుదివఱకు కథన చాతుర్యానికి అవకాశమే కాక ఆవశ్యకత కూడ బహుళంగా ఉంది. ఇది నన్నయకు తెలుసు. సరే, “కథ” వంటిది లేని కవిత్వంపట్ల ఈగుణం ఎలా వర్తింపచేస్తాము అని సదనమైన ప్రశ్న ఉదయించవచ్చును. ఏ ఋతువర్ణనమో, విహంగ మిధునపు సల్లాపమో, సాగరశయ్యలో, కవితావస్తువు అయినప్పుడు “కథ” ఏమి ఉంటుంది అని సందేహం ఒదమవచ్చును. ఇక్కడ సమన్వయం ఏమంటే, ఈ రచనలలో కూడ విషయాన్ని ప్రవేశపెట్టి, దానికి “చిలవలు పలవులు” కల్పించి ప్రసన్నత కూర్చేతీరు అంటూ ఒకటి ఉంటుంది, దానినే “కథన” గుణంగా పరిగ్రహించాలి.

రెండవ ఉపభాగం గమనించండి, యీ విషయానికి నార్లుపోస్తుంది. చెప్పేతీరు “కలితం” గా “కలితార్థ” స్ఫోరకంగా ఉండాలి. ఈ “కలిత” శబ్దంమీద విమర్శలోకంలో కొంత అభిప్రాయభేదం పొడమింది. అది “కలిత” యా లేక “కవిత” యా, అని. అది “కలిత” అని తీర్మానించటమే కవితంగా ఉంటుందని చాలమంది అభిప్రాయం. అంటే చెప్పేది రమ్యంగా చెప్పవలెనన్న ధ్వని ఉన్నదిందులో.

మూడవది “యుక్తి.” కథనము తీరుకు ఈ శబ్దానికి సాన్నిహిత్యం ఉన్నది. వ్రాతలో కొంత ఉపాయం ఉండాలి అని ఇందలి అర్థం. ఆవేశమే కవితకు మూలమని, అదిలేని కవిత రసవంతంగా ఉండదని మనం అంగీకరించినా, అర్థవంతము, ఫలవంతము అయిన కవితలో యుక్తికూడ ఉండక తప్పదు. ఇది కొందఱికి స్వత: వస్తుంది; కొందఱు ప్రయత్నంచేసి అలవరచుకొనవలసి ఉంటుంది.

కవీంద్రులు ఈ “........యుక్తి” ని “లో నారసి” “మేలునా”: ఇదొక ధ్యేయంగా నన్నయ వ్రాశాడు. అంటే ఆ వ్రాత తమలోని స్పందనమనే త్రాసులో విచారించి వ్యాఖ్యానించి “మేలు” “మేలు” అనునట్లు ఉండాలి. చదువరి స్పందనకుగల ప్రాముఖ్యం ఇందులో స్ఫురిస్తుంది. ఈవిషయం వ్యాసం చివరిభాగంలో తిరిగి ప్రస్తావిస్తాను.

ఈ అంశం వదలేముందు ఒక సబబైన ప్రశ్నను సూచించి, దానికి సమాధానంకూడ ఇస్తాను. నన్నయ వ్యాసభారతాన్ని తెనుగులోకి భాషాంతరీకరించారు గదా– ఇలాగే తిక్కన, ఎఱ్ఱనలు కూడ; మఱి వారికి కథనంలో మిగత రచనావిధానాలలో స్వాతంత్ర్యం ఏమున్నది, వ్యాసులవారి శ్లోకానికి తెనుగులో పద్యం వ్రాయటమే గదా వారి కబ్బము, అని పృచ్ఛ చేయవచ్చును. నిజానికి, కవిత్రయం వారి రచన కేవలం భాషాంతరీకరణమే కాదు, ఎన్నో భాగాలలోను, కథన కవిత యుక్తిలోను. స్వతంత్ర రచనలాగా సాగింది. మఱొకవిధంగా చెప్పవలెనంటే వారిలోని కథనయుక్తి మొదలయిన స్వాతంత్ర్య చిహ్నాలు విశిష్టంగా పరిమళించినవి కాబట్టి వారి రచనలు తర్జుమాలలా కాక స్వతంత్ర కావ్యాలులాగా విలసిల్లినాయి. ఈ అంశంపైన విశదీకరణ కావలెనని కోరినవారు శ్రీ గుఱ్ఱం సుబ్బరామయ్య గారి “కవిత్రయ కవిత్వ విమర్శనము” అన్న పుస్తకం చదవండి. అది నేను ఇంటర్‌మీడియేట్‌లో చదివాను. ఆరోజులలో అలాంటి పుస్తకాలు పాఠ్యగ్రంథాలుగా నిర్ణయించేవారు. సందర్భ సాదృశ్యం కారణంగా ఇక్కడ శ్రీ విశ్వనాథ సత్యనారాయణ గారి రామాయణం మాట యెత్తవలసి ఉంది. వాల్మీకి శ్లోకాలు తనకు మూలమయినా, పలుతావులలో రచనను స్వతంత్రకల్పనగా సాగించారు విశ్వనాథ వారు. ఒక ఘట్టం నాకు (అదృష్టవశాత్తు) చదివి వినిపిస్తూ ఆయన అన్నారు, “చూడండి. దీనికి మూలం వాల్మీకిలో ఒక్కశ్లోకం. నేను ముప్పది పద్యాలు వ్రాశాను.”

ఇక మఱికొందఱు కవితలోని “అక్షర రమ్యత” ను ఆదరించునట్లు ఉండాలి; ఇదికూడ నన్నయ ధ్యేయమే. అక్షరంమీద ఆధారపడింది కవిత; రచన – చిత్రకళ, శిల్పకళ, సంగీతము, కళాత్మక వ్యాయామములవలె కాక–అకర్షశక్తి వలన రూపమొందటమేకాక, స్వరూపం కూడ సంపాదించుకొంటాయి. అందువలన అక్షరములు, వాటి కూర్పు “రమ్య” ముగా ఉంటే కవిత మఱింత రమ్యంగా ఉంటుంది. ఇక్కడ ఒక అపార్థావకాశం గుఱించి ప్రస్తావించవలసి ఉంది. అక్షరాలను, పదాలను రమ్యంగా చేయవలెనన్న ఊహతో, ఒడలంతా పైడి తొడుగులు తొడిగిన పడతిలాగా రచనను తీర్చవలెనని అనుకుంటారేమో, కాదు కాదు. నిజానికి భూషణాలులేని సహజసౌందర్యం గల కన్య ఎంతో ఆనందకారకంగా ఉంటుంది; వివేకంతో చెవికి, ముక్కుకు, మెడకు, కాలివ్రేళ్ళకు, ద్యుతివంతమైన నగలు తవిల్చితే, ఆమె సౌందర్య స్ఫురణకు కొంత దోహదం కల్గుతుంది. ఈరీతిని అక్షరాలను

రమ్యంచేసే చాతుర్యం ఉండాలి కవికి. తెలుగు పద్యంలో మిగత భాషలలోకన్న ఎక్కువగా అక్షర రమ్యత కలిగించే అవకాశాలు ఉన్నాయి. ఛందోవకాశాలు ఒక ఘట్టంమాత్రమే. తెలుగు పదాల ఎన్నికలో, తెనుగు–సంస్కృత పదక్రమాల హంస చలనంలో, అక్షరముల విఱుపుతో శ్రవణానందం భావవైశిష్ట్యం కల్గించటంలో, కవియొక్క ప్రజ్ఞ ఇమిడి ఉంటుంది. ఒక హెచ్చరిక: అక్షరాలను పదాలను కృత్రిమంగా కలపటం అయుక్తం. భావానికి ఉపయుక్తమైన అక్షరసమీకరణమే ధ్యేయం. పద్యంలో, మాత్రాబద్ధమైన గేయంలో, ఈ సహజావకాశం ఎక్కువగా ఉంటుంది; కాని ఆ ఛందోలయను మించిన గుణం నన్నయ సూచించిన "అక్షర రమ్యత." దానికొక చిన్న పాయ "ధార" అని మనం ప్రశంసించే గుణం. అన్ని వృత్తాలలోను, సీసాలలోను, కందాలలోను, గీత పద్యాలలోను ఛందోదత్తమయిన లయ కొంత సర్వసామాన్యంగా ఉన్నా, కొన్ని రచనలలో "ధార" బాగా ఉన్నదనిపిస్తుంది; కొన్నింటిలో అది కుంటుపడినదని తోస్తుంది. కాబట్టి ఛందోనిబంధనకు అక్షర రమ్యతకు ఎంతో భేదం ఉన్నది. మొదటిది పద్యం చేస్తుంది, రెండవది కవిత్వం చేస్తుంది.

అక్షర రమ్యత సందర్భంలో శబ్దాలంకారాలను మనము గుర్తు చేసుకోవాలి. కోమలంగా సాగే కవితలో రకరకాల శబ్దాలంకారాలు నృత్యంచేస్తూ ఉంటాయి.

తరువాతి చరణంలో కవితకు ప్రాణప్రాయమైన గుణం పేర్కొనబడ్డది: "నానా రుచిరార్థ సూక్తి." అనగా అనేక విధములుగా ఇంపైన అర్థములనిచ్చే పలుకులు. అట్టి పలుకులకు తాను నిధియని పేర్కొన్నాడు నన్నయ. ఈ పలుకుల అంతరార్థం ఏమంటే, భావం హృదయంగమంగా విశిష్టంగా ఉండాలి, అది వెలిబుచ్చే విధానంలో ఎన్నో మనోహరమైన అర్థాలంకారాలు ఉపయోగించబడి ఉండాలి, ఆ అలంకారాలను భేదించి ఆ భావం వ్యాఖ్యానించిన కొలది అందలి ఉద్దేశ్యంలోని లోతు, వైవిధ్యము బైటపడాలి. ఈ ప్రజ్ఞ ఎంత ఉత్కృష్టంగా ఉంటే అనగా కవి యిందులో ఎంత "నిధి" అయితే, ఆకవిత అంత సౌందర్యాన్ని చిప్పిలిస్తుంది.

ఇక చివరి చరణంలో భారతాన్ని "సంహిత" గా పేర్కొన్నాడు. ఇది వేదానికొక పర్యాయపదం. (శాస్త్రము అని కూడ నిఘంటువులో అర్థం ఉన్నది.) భారతంలోని విషయ బాహుళ్యము. జీవ–ఆత్మల పారస్పర్యం సందర్భంగా భగవానుడు వాక్రుచ్చిన గీతవంటి ఉపభాగాలు, భీష్మ యుధిష్ఠిర విదురాదుల భాషణలలోని నీతి స్ఫురణలు, అన్నీచేరి భారతాన్ని పంచమవేదంగా ధ్వనింపచేస్తాయి. ఇది నన్నయ తనకవితలో అనుక్షణము మనసునందు ఉంచుకొన్న నిర్మలత్వపు స్థాయి. సర్వ సాధారణంగా కవితనుగూర్చి చర్చించునప్పుడు ఈవిధంగా మాత్రం మనం చెప్పుకోవచ్చును: రచయిత దృష్టి పవిత్రంగా ఉండవలెను, అని.

చిట్టచివరి పదం చూడండి: "జగద్ధితంబుగన్" అని ప్రయోగించాడు. అనగా తనరచన జగత్తునకు హితకారిగా ఉండవలెనని ఉద్దేశించాడు. ఉత్తమకవితకు అంతిమధ్యేయం విశ్వహితమే. దానిలోని భావసూక్తులు ప్రజకు క్షణమాత్రంగా ప్రియంగా ఉండటమే కాకుండా, శాశ్వతంగా వారికి హితంకూర్చేట్లు ఉండాలి. ఎంతోకొంతగా ఇతరులకు హితము కలుగచేసే ప్రయత్నం కవి చేయవలెనని యీ పద్యము అంతం మనకు హెచ్చరిక చేస్తున్నది.

వ్యాసం ముగించేముందు మొట్టమొదటి "సారమతిన్" గూర్చి రెండుమాటలు చెప్పాలి. కవిత ఎలా ఉండవలెనని పద్యమంతా ధ్వనించిందో, అదంతా ఒక యెత్తు; ఈ "సారమతి" ప్రయోగం ఒక్కటి మఱొక యెత్తు. పైన పేర్కొన్న కవితయుక్తిని, అక్షరరమ్యతను, రుచిరార్థసూక్తిని, "ఆరసి" గమనించగల చదువరి "సారమతి" యై ఉండాలి. ఎంత ఎక్కువ సారం గల మతి అయితే, కవితలోని సౌందర్యం, ఔచిత్యం అంత ఎక్కువగా అంత తొందరగా అనుభవిస్తాడు. ఒకవిధంగా ఇందలిభావం కవితను చదివేవానికి కొంత తాహతు ఉండాలి, అని. "సార" మన్న పదానికి మామూలు సంభాషణక్రమంలో కూడ "చేవ" "బలిమి" అని అర్థంగదా. పొలం "సార" వంతమంటాము. కొన్ని పొలాలు సహజంగా సారంకల్గి వేఱుగా ప్రత్యేకంగా నీరుకాని, ఎరువులు కాని అవసరంలేకయే చక్కని ఫలదాయం అందిస్తాయి. కొన్ని–చాల–పొలాలకు ఈసాయం అవసరం; అది ఎంత పరిమాణంలో ఎంత త్వరితగతిని దక్కితే పంటకు, సారానికి అంతమంచిది. కవితను చదివేవానిలో కూడ సారమతి పెంపొందవలెనంటే తగినప్రయత్నం అవసరం. భాషావిషయకంగా–అనగా శబ్ద పరిజ్ఞానంలో–సత్యమని మనకు సులభంగా తట్టుతుంది. నిజానికి పెంపొందించుకొనవలసిన సారం భాషలోకన్న భావగ్రహణంలో. జగద్ధితమేదో ఒనమాల స్థాయిలో కూడ "ఆరయు" లేని – లేక గ్రహించలేని – చదువరికి ఉత్తమ కవిత్వంలోని ఔన్నత్యం అవగాహన కాదు. తన విజ్ఞానమే కాక, జ్ఞానం, ఆధ్యాత్మికత ఎంతగా పెరిగితే తానంతగా సారమతి అవుతాడు, కవిత్వం చదివి ఆనందించే శక్తి అంతగా ఇనుమడిస్తుంది.

ఈ శక్తి మాటలను గుఱించి, సంస్కృత పద ప్రయోగాలను గుఱించినది గాదు. అది ఎక్కువగా లేకపోతే నిఘంటువు రక్షిస్తుంది; కాని భావగ్రహణంలో, హృదయనైర్మల్యంలో, ఆధ్యాత్మికచింతనలో సారం పెరగకపోతే, ఉత్తమకవితను ఆనందించే, అభినందించే అర్హతకాని ఉత్సాహంకాని నీరసిస్తుంది. ఈసారం పెంచుకొనటం సాంకేతిక శాస్త్రాలలో విజ్ఞానం పెంచుకొనటంకన్న కష్టం, కాని అసంభవం కాదు. ఇదే మఱొకవిధంగా చెప్పవలెనంటే, లోతైనకవిత్వం చదువరినుండి భావగ్రహణంలో హృదయనైర్మల్యంలో, ఆధ్యాత్మికతలో కొంత శక్త్యర్హతలను కోరుతుంది.

ఇప్పుడు అంగీకరిస్తారుగదా, "సారమతిన్" అన్న నన్నయ పద్యం ఎంత మకుటాయమానమైనదో. మహనీయుడు, శక్తిమంతుడు, తానెలావ్రాయాలనుకున్నాడో చెవుతూ, కవితారచనాస్వరూపమే నిర్వచించాడు.

నా ఇటీవలి "సుమతీ" వ్యాసంలో ఈపద్యం టూకీగా పేర్కొన్నాను. అది పుల్లంగా వ్యాఖ్యానించవలసిన ఉత్తమపద్యమన్నభావంతో ఈ ప్రత్యేకవ్యాసం వ్రాశాను....... ✪.


తెలుగు వారికి ప్రత్యేకంగా
తెలుగులోనే సంప్రదింపులు

**TASNEEM, M.D.,**

PEDIATRICS

Infants, Children and Adolescents

**Office Hours By Appointment**

**136-30 Sanford Avenue, Suite B**
**Flushing, NY 11355**

**(718) 358-3100**

## WHY IRREGULARITY IN THE DAYS IN EACH OF THE TWELVE CALENDAR MONTHS IN A YEAR

Though the subject under the above caption might not be of much importance I am quite sure , at the same time, it will be quite interesting to the readers. As known to everybody a year is a time that passes as the earth , a planet of the sun , completes its orbit about the sun . There are 365 days in a normal year and 366 days in a leap year. The word " CALENDAR " is from the language of ROMANS. It came from the Greek word " KALEND " which means " I CRY " It was a word used by the town crier in the ancient city of Rome to announce important events which would occur in the days ahead . It was his duty to announce the beginning of the month and to tell the people when the market days would be. He obeyed the orders of the rulers of Rome. Those were the days when there was no calendar of the one existing now.

### TODAY'S CALENDAR , ITS HISTORY AND DEVELOPMENT

There were many calendar plans of ancient world . Due to oddities in the built of the calendar and their varied approaches to the measurement of time , those ancient plans some of which were lunar based and some were solar based , found as not workable.

### JULIUS CAESAR AND THE CALENDAR

In the year 63 B.C, Julius Caesar became the Pontifex Maximus or the chief of Pontifices apparently at his own request. At that time, he was noted for his military accomplishments and his skill in organizing . With his seriousness and interest, he made some small changes in the calendar . In 46 B .C, as s ruler of Roman empire, he announced the establishment of a new Roman calendar to replace the old one. He thoroughly studied the calendar plan of THOTH of Egypt , one of the reputed astronomers , during his Egyptian military campaign .

As per the THOTH's plan , each of the twelve months had the same number of days, 30 . Caesar must have seen a problem in this Egyptian manner of counting the extra 5 or 6 days ( i.e.)365 or 366--( 30x12)= 5 or 6 at the year's end.These days were not counted in business records and were not placed in any month. So business men of Egypt found the situation difficult to manage.

Caesar studied the Egyptian calendar plan very fully with SOSIGENES, a famous astronomer of Egypt . At the end of the Egyptian military campaign , he took the astronomer to Rome to aid in the building of the new calendar for the Roman world .

### DETAILS OF CAESAR'S CALENDAR

The new calendar did not copy that of Egypt. The chief difference was in the 5 or 6 extra days that THOTH grouped at the end of the calendar year and had not counted as belonging to any month. CAESAR divided these extra 5 or 6 days over 360 days , among the 12 months by adding one day to every alternate month . He counted MARCH(in which vernal equinox falls in Northern hemisphere ) as the first month of the year , because that was the way it had also been done in the old Roman calendar. Thus MARCH rceived the first of the extra days giving it a length of 31days. From that point , the remaining odd numbered months received extra days , each having , as a result , a total of 31 days. The six even numbered months kept the 30 day lenth of Thoth's months.February was the last of even numbered months .Its lenghth was also 30 days , but only on a leap year . In ordinay year there would be ,five , not six ,extra days to be divided . So FEBRUARY at the end of an ordinary year , would have only 29 days . But the order of the month is different in present modern calendar .

The following is the listing of the old calendar months which were not changed by the Caesar.

| | | |
|---|---|---|
| 1)Martius ( MARCH) | 5)Quintilis (FIFTH) | 9)November (NINTH) |
| 2)Aprilis ( APRIL ) | 6)Sextilis (SIXTH) | 10)December (TENTH) |
| 3)Malus (MAY) | 7)September (SEVENTH) | 11)Ianarius (JANUARY ) |
| 4)Iunius ( JUNE) | 8)October (EIGHTH) | 12)Februarius (FEBRUARY) |

In 44 B.C, after the calendar was used for two years, the name of the month Quintilius was changed to JULIUS ( JULY ) to honor the name of JULIUS CAESAR , who had been killed a short time before.

## CHANGE OF CALENDAR AGAIN DURING THE RULE OF AUGUSTUS

Augustus followed Julius Caesar as the highest ruler of the Roman Empire . In the year 8 B.C , during the rule of Augustus , an alternate even numbered 30 days month of SEXTILIS (SIXTH) was changed and renamed Augustus (AUGUST) in honor of the ruler , Augustus . In addition to the name change , the month's length was also changed from 30 days to 31 days , by taking a day from February . For the four months following August , the added days were moved along as shown in List ( 2 ). The following two lists in tabular form gives at a glance picture of calendar changes in periods of CAESAR and AUGUSTUS .

### ARRANGEMENT ( 1)

CAESAR's ARRANGEMENT of ROMAN CALENDAR SHOWING HOW THE EXTRA DAYS OF EGYPTIAN CALENDAR WERE DIVIDED AMONG THE 12 MONTHS

| Month Number | JAN 1 | FEB 2 | MAR 3 | APR 4 | MAI 5 | JUN 6 | QUI 7 | SEX 8 | SEP 9 | OCT 10 | NOV 11 | DEC 12 | Total no. of days in an ordinary and leap Years 365 and 366 respectiveely |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| Days added to 30 in the dividing | 1 | 0 | 1 | 0 | 1 | 0 | 1 | 0 | 1 | 0 | 1 | 0 | |
| Total for the Month | 31 | 29* or 30 ! | 31 | 30 | 31 | 30 | 31 | 30 | 31 | 30 | 31 | 30 | |

Remarks :-- IANUARIUS = Year begins (46 B.C ) at the time of the first new moon following the Winter Solstice , hence JANUARY became the first month of the calendar year .

* Ordinary year. ! Leap year

### ARRANGEMENT ( 11 )

ROMAN CALENDAR ARRANGEMENT DURING THE TIME OF AUGUSTUS

| MONTH Number | JAN 1 | FEB 2 | MAR 3 | APR 4 | MAY 5 | JUN 6 | JUL 7 | AUG 8 | SEP 9 | OCT 10 | NOV 11 | DEC 12 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| Days by Caesar's arrangement | 31 | 29* or 30 ! | 31 | 30 | 31 | 30 | 31 | 30 | 31 | 30 | 31 | 30 |
| Arrangement by AUGUSTUS | 31 | 28 * or 29 ! | 31 | 30 | 31 | 30 | 31 | 31 | 30 | 31 | 30 | 31 |

FEBRUARY received less number of days than any other month , because, it is the last of all twelve months ( From MARCH to FEBRUARY ) It has the balance of days after deducting the total number of 337 days ( being the number of days of the other 11 months from March to January ) from the year's total of 365 or 366 days

Remarks:- * Ordinary year ! Leap year . Total number of days in ordinary and leap years :- 365 & 366 .

This arrangement of days and months made during the period of AUGUST is followed by almost all the Nations without any change . It appears that Augustus to his whims and fancies and also to show his originality over his previous ruler , Caesar , changed unnecessarily the month of August also as 31 days in par with the just previous month of July, by picking up a day from February , thus disturbing certain regularity of Caesar's arrangement , besides making us follow blindly , since more than 20 centuries what the peculiar ruler of Roman Empire made .

Source of this information: "THE CIRCLE OF DAYS: MEASUREMENT OF TIME" ((Original Title: 365 days) A Bantom book published by arrangement with Thomas Y. Crowell Company). Bantam Pennant Ladder edition published November 1996.

Sent in by: **Mr. Penta Venkatarama Rao, Mahwah, NJ**

# భయం

– 'మాధవ్', Sharjah, UAE

రా(త్రి దాదాపు 12 గంటలయింది. రైలు అదేదో "ఎవరికిపుట్టిన బిడ్డరా వెక్కెక్కి ఏడుస్తోంది" అని సామెతచెప్పినట్లు దేనిగురించీ పట్టనట్లు నిదానంగా నడుస్తోంది. వెధవది వెధవది అంటూ దాదాపు వందవసారి రైలునీ అందులో ఇలా రా(త్రిపూట (ప్రయాణించాల్సిన నా (ప్రారబ్ధాన్నీ తిట్టుకొని వుంటాను. ఇది గుంటూరునుండి రేపల్లెకు వెళ్లే ఆఖరిరైలు. అర్ధరా(త్రిపూట నడుస్తుంది అందుకే 'దొంగలబండి' అనిగూడా పిలుస్తారు.

కంపార్టుమెంటులో నేనూ నా ఎదురుగా కూర్చున్న బుంగమీసాల రౌడీ మొహంవాడూ తప్పనిచ్చి ఎవరూ లేరు. అందుకే అంత నిశ్శబ్దంగా వుంది. నా ఎదురుగాకూర్చున్న బుంగమీసాలవాడిని తల్చుకోగానే మళ్లీ చిరాకు పుట్టుకొచ్చేసింది. 'గుంటూరులో రైలు ఎక్కినప్పట్నించీ చూస్తున్నాను. కంపార్టుమెంటులో (ప్రయాణిస్తుంది మేమిద్దరమే గదా కనీసం మొహమాటానికయినా పలకరించడు. పైగా మొహంమీద పులిపిరికాయ ఒకటి - భయంకరంగా అదేదో సినిమాలో విలన్‌వేషంలోని ఎస్వీఆర్ లాగా పెద్దపోజుపెట్టి కూర్చున్నాడు.' రైలు కీచుమంటూ శబ్దాలుచేస్తూ పల్లెకోన స్టేషనులో ఆగింది. అయినా ఈ రా(త్రిపూట దొంగలబండిలో ఎవడు ఎక్కుతాడనీ బండి ఈ స్టేషనులో ఆపడం.

నా ఎదురుగా కూర్చున్నవాడు లేచి (క్రిందకి దిగివెళ్లాడు. హమ్మయ్య దిగిపోయాడు కదా అనుకుంటే రైలు కదులుతూండగానే మళ్లీ ఎక్కాడు. రైలు ఎక్కిన దగ్గిర్నుంచీ చూస్తున్నాను వీడి వ్యవహారం నాకు ఎందుకో నచ్చటంలేదు. అయినా ఇంకేముందీ ఒక పదినిమిషాలు (ప్రయాణంచేస్తే రేపల్లె వచ్చేస్తుంది. హాయిగా ఇంటికి వెళ్లి వేడినీళ్లతో స్నానంచేసి శు(భంగా ని(ద్రపోవచ్చు. పైగా పార్వతి నాకోసం ఎదురుచూస్తూంటుంది. పార్వతి గుర్తురాగానే అంతవరకూ రైలు(ప్రయాణంలో పడుతున్న ఆందోళనను మర్చిపోయాను. పార్వతి నా భార్య కావడం నేను చేసుకున్న అదృష్టం అనే అనుకుంటాను. అన్నిటికీ సమర్థించుకుంటూ వస్తూంటుంది. లేకపోతే నేనొక్కడినే ఇంటిసమస్యలన్నీ పరిష్కరించుకుంటూ రావడం నావల్ల అయేపనేనా! పార్వతిని అడగందే నేను ఏపనినీ చేయడానికి ఇష్టపడను. అందుకే నన్ను కొంగుచాటు మనిషి అంటారుగానీ నాకేమీ అభ్యంతరంలేదు. పార్వతి సలహా అంతగొప్పదని నా నమ్మకం.

ఇలా ఆలోచించుకుంటూనేవున్నాను రైలు మెల్లగా పుణ్యకాలం పూర్తయిందన్నట్లుగా రేపల్లె స్టేషనులోకి వచ్చి ఆగింది. బండిదిగి స్టేషను బైటికి వచ్చి చుట్టూతా చూసాను. సహజంగా వుండే రిక్షావాళ్లు ఒక్కడుగూడా లేడు. గవర్నమెంటువాళ్ల కరెంటుకోత (ప్రభావమో లేకపోతే మున్సిపాలిటీవాళ్లు వారానికి 5రోజులసెలవుకోసం సమ్మెచేస్తున్నారో ఒక్కవీధిబల్బూ వెలగడంలేదు. వెధవది వెధవదని మళ్లీ రైలునీ నా రైలు(ప్రయాణాన్నీ తిట్టుకున్నాను. నా ఇల్లు స్టేషనునుండి మెయిన్ రోడ్డులో వెళితే ఒక 2 కిలోమీటర్లుంటుంది. అడ్డదారి సందులలో గుండా వెళితే దాదాపు పదినిమిషాల నడకలో చేరిపోవచ్చు. చేసేదేముంది, ఇంటికి తొందరగా వెళ్లాలి అనుకుని అడ్డదారిగుండా వెళ్లడం మొదలుపెట్టాను. సహజంగా నేను ఇంతధైర్యం చేసేవాడినిగాను కానీ ఇల్లుచేరుకోవాలనే తాప(త్రయంతో గబగబా నడవడం మొదలుపెట్టాను.

అనుకోకుండా ఎందుకో నా మనసులో సందేహంబయల్దేరింది ఎవరో నన్ను వెన్నాడుతున్నట్లుగా - ఇలా అనుకోగానే నా గుండె గతుక్కుమంది. నడకవేగం తగ్గించి మెల్లగా తలతిప్పి వెనక్కుచూసాను. దూరంగా ఎవరో ఆకారం నావైపే పరిగెత్తివస్తున్నట్లు కనిపించింది. "హరి భగవంతుడా! ఇదేంకష్టం తెచ్చిపెట్టావు. నా వెన్నెముకలోంచి మెల్లగా వణుకుబయల్దేరింది. నా భయంనాకు తెలిసివస్తోంది. వాడు నాకు ఫర్లాంగు దూరంలోకివచ్చేదాకా నేను భయంతోటి బిగుసుకుపోయేవున్నాను. తీరా వాడి ఆకారంపోల్చుకోగానే భయం రెట్టింపయింది. వాడే నాతోపాటు రైలులో (ప్రయాణంచేసిన రౌడీవెధవ ఆగమంటూ సైగలుచేస్తూ పరిగెత్తి వస్తున్నాడు. పైగా వాడిచేతిలో ఏదో వుంది.

"కత్తేమో... నన్ను చంపటానికి వస్తున్నాడేమో..." ఇలా అనుకోగానే ఎక్కడలేని హడలుపుట్టుకొచ్చింది. అంతే నేనూ పరిగెత్తి పారిపోవడం మొదలెట్టాను. నా కాళ్లు భయంతోటి వణికిపోతున్నాయి. నేను పరిగెత్తడం వాడికి ఆశ్చర్యం కలిగించినట్లుంది. ఆగిపోయి చూడడం మొదలుపెట్టాడు. అయినా నేను వాడికి అందుతానా! కాలేజీలో రన్నింగ్ ఛాంపియన్‌ని దొంగలు తరిమితే పారిపోలేనా! పైగా కరాటేగూడా నేర్చుకున్నాను. ఎవరో నన్ను అడిగారు కరాటే ఎందుకు నేర్చుకున్నావూ అని. పదిమంది కొట్టటానికివస్తే కనీసం పారిపోవడానికి ఉపయోగపడుతుందికదా అని నేర్చుకున్నాను. మా ఇల్లు వున్న వీధిమలుపు దగ్గరికివచ్చేదాకా నా గుండె దడ ఆగలేదు. హమ్మయ్య మా ఇల్లువచ్చేసింది ఇంక భయంలేదు అనుకుంటూ వెనక్కుతిరిగి చూసాను. వాడే రెట్టింపువేగంతో సైగలుచేస్తూ పరిగెత్తి వస్తున్నాడు.

ఓరి వీడిధైర్యం మండిపోనూ.. నా వీధిలోకొచ్చి నన్నే దోచుకుందామనుకుంటున్నాడూ... అయినా ఆ సైగలేమిటీ! పిచ్చాడేమో! వాడు పిచ్చివాడేమో అనుకోగానే నాకు స్పృహతప్పుతున్నంత పనయింది. పార్వతి గుర్తువచ్చింది. అంతే మరింతవేగంగా మా ఇంటివైపు పరిగెత్తడం మొదలుపెట్టాను. ఇంటిముందరికివచ్చి కాలింగ్‌బెల్లు నొక్కడం మొదలుపెట్టాను. పార్వతీ పార్వతీ అంటూ పెద్దగా పిలవడం మొదలుపెట్టాను. వాడూ సందుమలుపుతిరిగాడు ఇప్పుడు నాకు స్పష్టంగా కనబడుతున్నాడు. నేను మాఇంటిముందర ఆగడం చూసినట్లున్నాడు పరిగెత్తడం ఆపి నిదానంగా నడిచివస్తున్నాడు. వాడిని చూస్తూంటేనే నాకు గుండాగిపోయేటట్లుంది. నరనరాల్లోనూ ఎక్కడలేని భయమూ నిండిపోయింది. అనుకుంటూనేవున్నాడు వాడు దగ్గరికి వచ్చేసాడు. నాకు మరింత దగ్గరికి వచ్చేసాడు. వాడి సంచీలో చేయిపెట్టాడు. వాడు సంచీలో చేయిపెట్టగానే "ఇంకేముందీ, కత్తితీస్తాడు నన్ను చంపేస్తాడు" ఇలా అనుకోగానే మెదడంతా మొద్దుబారినట్లు అయిపోయింది అంతే 'పార్వతీ' అని పెద్దగా అరుస్తూ స్పృహకోల్పోయి పడిపోవడం మా(త్రమే గుర్తు.

పొద్దున్నే పాలవాడు నీళ్లల్లో పాలు ఎక్కువపోసి తెచ్చినందుకుగానూ వాడి ధర్మబుద్ధిని అతి పెద్దగొంతుతో పార్వతి పొగుడుతుండగా మెలుకువవచ్చింది. మెల్లగా మంచందిగి ముందు హాల్లోకి వచ్చాను. నన్ను గదిలోంచి బైటికి రావడం చూసినట్లుంది "లేచారా!" ఉండండి కాఫీ పట్టుకొస్తాను అంటూ పార్వతి వంటింట్లోకి వెళ్లింది.

పేపరుతీసుకుని హాల్లో కుర్చీలో కూర్చున్నాను. వీధిగుమ్మం దగ్గర ఎవరో వచ్చి నిలబడ్డట్లుంటే తలతిప్పి చూసాను. మళ్లీవాడే... రా(త్రి నా వెంటబడ్డ రౌడీవెధవ ఇవాళ పట్టపగలు నా గుమ్మంముందర నుంచొని

వున్నాడు. వాడిని చూడంగానే నాకు రాత్రి జరిగిందంతా గుర్తువచ్చింది. అంతే "పార్వతీ" అంటూ పెద్దగా పిలిచాను.

నా పిలుపు విని పార్వతి వంటింట్లోంచి పరిగెత్తుకువచ్చింది. "పార్వతీ! వాడే దొంగవెధవ రాత్రి నా వెంటపడ్డాడు. పట్టపగలు మళ్లీ ఇల్లుదోచుకుందామనివచ్చాడు తలుపెయ్యి పోలీసులకి ఫోనుచెయ్యి" పెద్దగా అరవడం మొదలుపెట్టాను. నా అరుపులువిని వాడు ఒక రెండడుగులు వెనక్కివేసాడు. "అయ్యోరామ! ఇంత హడావుడిచేస్తారేంటండీ. ఉండండీ" అంటూ పార్వతి అతనివంక తిరిగి "నువ్వు లోపలికి రావయ్యా" అంటూ పిలిచింది. పార్వతి పిలవగానే వాడు నాకు నమస్కారంపెడుతూ లోపలికివచ్చాడు.

పార్వతి ప్రవర్తన అర్థంగాక నేను ఆశ్చర్యపోయి నిలుచున్నాను. "మీరు రాత్రి ట్రైనులో మీ పర్సు మర్చిపోయివచ్చారు. పాపం ఇతను మీతోటి ప్రయాణంచేసాడట. మీరు పర్సు మర్చిపోవడంచూసి మీకు దాన్ని ఇద్దామని మీవెంటపడ్డాడు. మీరేమో వాడిని భూతమో దయ్యమో అనుకున్నట్లున్నారు ఇంటిగుమ్మంముందరికొచ్చి పడిపోయారు. రాత్రి అతనుగానీ లేకపోతే ఒక్కరైనే మిమ్మల్ని ఇంట్లోకి మోసుకురాలేక చచ్చుండేదాన్ని..." పార్వతి నామీద విసుక్కోవడం నాకు స్పష్టంగా అర్థమయింది. పాపం అమాయకుడిని పట్టుకుని దొంగ అన్నందుకు పార్వతికి కోపంవచ్చినట్లుంది.

"అలాంటప్పుడు అరిచి చెప్పచ్చుగా... అలా సైగలు చేయడంఏమిటి అదేదో రహస్యంగా పర్సువాపసుఇవ్వడానికి ప్రయత్నిస్తున్నట్లు..." బింకంగా పార్వతికి సమాధానం చెప్పాను.

"పాపం! ఇతను మూగవాడండీ. మాట్లాడటం తెలిసుంటే మిమ్మల్ని అరిస్తూ పిలిచేవాడేనేమో! కానీ మూగవాడవడంవల్ల సైగలు చేయాల్సివచ్చింది. మీరేమో అదిచూసి దడుసుకున్నారు, మీరు రాత్రి పడిపోవడం చూసి నాకు సహాయం చేసాడుగదా, మీరు ఎలావున్నారో అని పొద్దున్నే చూడడానికి వచ్చాడు."

పార్వతి ఇదంతా చెప్పడంతో నాకు సంగతంతా అర్థమయింది. ఇంకేం చెప్పాలో అర్థంగాక సిగ్గుతో తలవంచుకున్నాను. పార్వతే లేకపోతే నేను ఎలాబ్రతకగలను అని ప్రేమగా మనసులో అనుకున్నాను.

## Does this sound familiar??

(Courtesy of to Abby and Star Ledger)

**Dear Abby:** I have planned my last party. Out of 45 invitations mailed out, we had three RSVPs! The invitations clearly stated a date by which we needed a response, and still only a tiny percentage complied.

My husband and I would not have been as upset if those 42 people had called with their regrets. But sitting around and wondering how many, if any, people are going to show up is nerve-wracking. I had no idea how many people to prepare for, or whether we needed to rent tables, chairs, etc.

The same thing happened with our wedding invitations. They included a response card and a self-addressed, stamped envelope (all they had to do was indicate whether they were coming or not, and put it in the mail), but many people never responded to the invitation. Some showed up without letting me know they were coming, and others failed to show when they said they would.

Has something changed? Why do people think it's OK not to respond to an invitation when specifically asked to do so?

**— Fed Up in Milwaukee**

**Dear Fed Up:** Nothing has changed. "R.S.V.P." stands for "repondez s'il vous plait," and translates to "please respond." To ignore an invitation, and neither accept it nor politely refuse, is inexcusable. It takes only a moment to make a call or return a written reply. However, if people haven't responded in a reasonable period of time, I see nothing wrong with calling them and asking if their decision is "yea" or "nay." As a host or hostess, you need to know how many guests to prepare for.

**NU DESIGNS**
Where Creativity Blooms!
Parsippany, NJ

**Professional Decorating Service for Weddings, Parties & Special Occasions**

*Wedding Mantapams
*Distinctive Arches & Props
*New Innovative Fresh Floral Design
*Unique Hall & Stage Decorations
*Custom Silk Floral Designs
*Balloon Arches and Centerpieces
*Customized Gifts

**Specialized Decorations & Favors for: Sweet 16, Anniversaries, Bridal & Baby Showers**

***Unbeatable Wedding & Reception Packages Available***
Experienced decorator and designer to guide you in making your special event really SPECIAL!
Call Malini Chandrasekhar **(201) 884-0885**



Corals, Pearls, Jade, Crystals
Turquoise and Costume Jewelry
AT DISCOUNT PRICES

NEETHA CORALS

IMPORTER

Call: Neeta Acharya
34-36, 70th Street
Jackson Hts. NY 11372

* 4 Blocks from Sam & Raj
* 2 Miles from Hindu Temple via Northern Boulevard
* Open 7 days by appointment
* Mail Orders Welcomed

**(718) 779-2947**

**LAKSHMI VADAPALLI, M.D.**

Board Certified in Internal Medicine

* SPECIALIZING IN DIABETES *

New Patients Welcomed

Accept Co-Med, Medicare, Pru-Care, Aetna
Metlife

**(908) 821-0873**

**3084 Highway 27**
**Kendall Park, NJ 08824**

Call for Hours and Appointment
Weekend and Evening Hours Available

**THE TELUGU FINE ARTS SOCIETY, INC.**
(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)

తెలుగు కళా సమితి

TELUGU FINE ARTS SOCIETY

## MEMBERSHIP APPLICATION FORM

19___(New/Renewal)

MEMBER: (Dr./Mr./Mrs./Ms.) ______________________
Last First

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) ______________________
Last First

______________________
Maiden Name

CHILDREN/: DATE OF BIRTH ______________________

______________________

ADDRESS: ______________________
No. Street

______________________
City State/Zip Code

PHONE: ______________________
Home Office

OCCUPATION: ______________________
Member's Spouse's

**I do not have any objection to publish my name/spouse's name/children's names/chilrdren's ages/dates of birth/address/phone number/my occupation/spouse's occupation/ in TFAS annual directory. (PLEASE STRIKE OUT UNWANTED ITEMS)**

SIGNATURE:______________________ DATE:__________

**MEMBERSHIP: ( ) LIFE $150 ( ) FAMILY $25/YR**
**US RATES ONLY ( ) SINGLE $20/YR ( ) STUDENT $15/YR**
**CANADA: ADDITIONAL $50 FOR LIFE AND $10 FOR OTHER MEMBERSHIPS**

**Please make checks to TELUGU FINE ARTS SOCIETY and mail along with duly completed application form to:**
D 450 Westend Ave. # 60, North Plainfield, NJ 07060

Children of the members automatically becomes members of the TFAS Youth Association. Children above 18, working and living away from home should seek membership separately.

Telugu Jyothi is being sent every month to the members of the Telugu Fine Arts Society by THIRD CLASS BULK MAIL. The US Postal Authorities told us that it normally takes one to three weeks to deliver. We cannot afford to send it by First Class Mail as it costs $0.98 per issue. **The Post Office will not redirect the Third Class Mail unless specific instructions are given to the mail person.** When the magazine is returned to TFAS, it is charged $0.30 - $0.45 for each such returned issue. **Therefore it is imperative on the part of the members to send in their CHANGES IN ADDRESSES.** Telugu Jyothi is the only Telugu Magazine published in the United States and distributed nationally to all members since 1984 without fail. Please help us to help you.

*********************************************

Change in Address:
Name:______________________
Address:______________________

City/State/Zip Code______________________

______________________

**Matrimonials.................................** **January 1997**

**F96098405:** Parents invite alliance from South Indian families, a suitable, highly educated professional male for their beautiful US-MD daughter, 25, 5'4", doing residency in US. Please send returnable photo, biodata and horoscope to the following address.

**F96098505:** Telugu Brahmin Physician family invites correspondence for their daughter, brilliant, accomplished, US-raised 25/5'8", beautiful, professional from tall, handsome medical/professionals. Please respond with photo and biodata to the address given below.

**F96118603:** Alliance invited from employed and professional boys for 28 yrs/5'2", BDS from educated Naidu/Balizj family. Currently in Bangalore and planning to be in USA during Spring'97. Reply w/photo and biodata to: P.O.Box 5306, Beaverton, OR 97006.

**F96118703:** Uncle well settled in US invites corrspondence from well settled Vaishnava boys for a beautiful 22 yrs, 5', BVSC & AH, graduating in March 1997 in India. Pl. reply with photo to the following address.

**F96118803:** Uncle, well settled in US invites correspondence fromwell settled vaishnava boys for a beautiful 23, yrs. 5'2", Diploma in Computer Sciences and working in India. Pl. reply with photo to the following address.

**F97018901:** Telugu Arya Vysya brother invites alliance for sister who has Ph.D. (Mol. Biology) age 31, 5'3", currently doing post doctoral research. Please reply wiht biodata to O.K., 5676 Broadview Rd. #0635, Parma, OH 44134-1642.

**F97019001:** Father invites correspondence for his B.Sc., M.C.A., daughter 25, 5'2", fair, slim, computer progr.r, on H-1, Greencard in process. Innocently divorced after a brief marriage. No issues. Understanding men 25-32, no bars.

**M96096405:** Parents seeking suitable alliance from highly educated girl, 24-27, from USA for their US-MD tall, handsome son doing third year residency. Please send returnable photo, biodata and horsocope to the address given below mentioning the box number.

**M96096505:** Telugu Brahimin Physician family invites correspondence for their son, smart, handsome, athletic, US-raised, 27/5'11" professional (MBA) from tall, beautiful professional girls. Please reply with biodata and photo to the address given below mentioning the box number.

**M96096605:** Telugu Brahmin Vaideeki Bharadwaja parents invite alliance for their son, 24 yrs, traditional, 5'4", in Medical School graduating in June 1998. Please respond with family data, horoscope and phto to the address given below.

**M96116703:** Telugu Arya Vysya parents invite correspondence from well educated, employed, US settled girls for their son, 30, 5'8½", fair complexion, green card holder, software systems qualified and working for an international company in Atlanta. Pl.Cl. (610) 391-1473.

**M96116803:** Telugu brahmin parents (Atreyasa Gotram) currently in USA are looking for a match for their son, 29 yrs. B.Tech IIT, MS in Mech. Engg. and Computer Sciences and employed near San Francisco. The girl should be from Telugu Brahmin Family, 23-27 yrs. and studying or working in USA. Pl. Cl. (573) 445-3162 or (314) 928-6780.


**M96126902:** Parents invite correspondence from Telugu Brahmin girl for alliance for their son, 31 yrs, computer consultant in a reputed firm in Long Island, NYC. Call (516) 928-9868.

**Address for correspondence when the advertisers request to send to an address:** 1 Woodlake Drive, Piscataway, NJ 08854. When responding to this address please send us the particulars of the respondent. TFAS, TJ or any of its members are not responsible for any consequences arising out of this column.

For members of TFAS of good standing (for their immediate family like brothers, sisters, daughters and sons) the matrimonial ad appears SIX consecutive times free of charge. If they would like to continue the ad for another six times in a batch, a written request has to be made. This is only to avoid repetition for a longer period. For non-members, the ad donation is $5 per insert per month. We request the members not to insert on behalf of not-immediate family.

**Coding: 1st ltr: Male or Female; Next two digits: Year, Next two digits: Month in which the ad appeared first. Next two digits: Serial number; Next digit: Number of times it appeared.**



## కాటువేసిన కాలం

హోరున గాలి వీస్తే
గుడిసెల పైకప్పు లేస్తే
పంటపొలాలు దెబ్బతింటే
ప్రకృతిలో ప్రళయం వస్తే
ఎవర్ని దూషించాలి!
తప్పు ఎవరిదనుకోవాలి!

ఏ యింటజూసినా ఆర్తనాదాలు
ఏమూల చూసినా అనాథశరీరాలు
ఆంధ్రదేశాన తుఫాను ఆగడాలు
కన్నుమూస్తే చాలు, భయం
తల్లుల్ని పోగట్టుకున్న చిన్నారులు
నేలరాలిన పెద్దవృక్షాలు
రైతన్నల అరణ్యరోదనాలు
ఎవర్ని దూషించాలి!
తప్పు  ఎవరిదనుకోవాలి!!

కాలం కాటువేసిందనా!!!!

–దూపాటి శేషుకుమారాచార్యులు
**Sarapaka, AP**

## SOMETHING CALLED LOVE

by Bulusu Lakshman

When the blue violets
endear the honey-bee,
there is something called love.

When the piano plays in the dark,
a few strings,
there is something called love.

When the passionate dawn
opens its arms
to embrace the golden rays,
there is something called love.

When the lover bedecks his beloved
amid a symphony of music,
there is something called love.

When the wanderer sings the blues
to quench his wander-thirst,
there is something called love.

When the poet immortalises his nibs
to produce a string of pearls,
there is something called love.

Lovely and sweet, something called love.

* * * * * *

## శతావధానం

పారిజాత సుమములే పృథివిపై
జలజల రాలిన సమయం
దత్తపదులనేక వృత్తములై
చకచక యేతెంచిన తరుణం
ఆణిముత్యములు ఆశువులై
వడివడిగా దొరలిన సమయం
సరిగమల స్వరముల ఉత్తరాలుగా
పదుగురు ప్రశ్నలు వేసిన తరుణం
తెలుగు భారతి మూర్తీభవించి
కనులముందు నిలిచిన పర్వదినం
భాషానురక్తుల స్వప్నాలే భువి
బంగరమై పండిన సమయం
విన్నాణముగా నాగము కవితా
వేదికపైనాడిన తరుణం
నాగఫణము రత్నరాసులను
నవ్వుతూ అందించిన సమయం
విషము బదులు క్షీరధారలే కవన
ధారలుగ కురిసిన తరుణం
శతరూపులై  అవధానం శర
వేగముతో సాగిన సమయం
మనసును తాకి ఆకవితాశరములు
మల్లెలుగా విరిసిన తరుణం

– సుప్రభ
**Morristown, NJ**





• 22 kt. GOLD SETS
EXCLUSIVELY DESIGNED
With.
- Precious & Semi Precious Stones
- Ear Rings, Rings, Bangles,
- Bracelets, Pendants, etc.
- Both South & North Indian Designs.

24 kt. GOLD BANGLES,
• CHAINS, COINS etc.
• PEARLS • CORAL
• JADE • GARNET
• CRYSTALS etc.

• FASHION JEWELRY SETS
(Gold Plated) In Semi Precious Stones, For All Occasions.

CORAL & JADE NOVELTY INC.
80-35 159th STREET, JAMAICA N.Y. 11432
CALL SHANTA BHAT • 718-591-5154


## క్రొత్త చిగుర్లు

మోడువారిన కొమ్మకు
క్రొత్తచిగుర్లు వేస్తానన్నావు
ఎదనింగిలోని అనురాగపు మబ్బులు
చిలికిన కన్నీటిచుక్కలు
ఎండిన గుండెపై స్వాతిచినుకులు
నీ ఊహే వెల్లువగా
ఈ నీలికళ్ళలోనీ ఆశలే
మిణుకు మిణుకు నక్షత్రాలై
నిన్ను అన్వేషిస్తున్నాయి
నీ కోసం బ్రతుకును త్యాగం చేస్తా
మనసును హారతి పడతా
నీ లాలనాలహరిలో ఒ
వెన్నెలకిరణమై పల్లవిస్తా
అనుభూతులు కలల పరదాలపై
కదలిపోతూంటే
రేగిన భావతరంగాలు గుండెగదిలో
నిక్షిప్తమవుతున్నాయి
కలం, కాగితం అలకసాగిస్తే
ఆకాశం అంచుమీద ఇంద్రచాపం
కుంచెతో అందాలు చిత్రిస్తా!
వెన్నెల గవ్వలపై చుక్కల్ని
పొదిగి నీకు అర్పిస్తా
చూపులలో చిరునవ్వు
రంగరించి నీకు సమర్పిస్తా
నీ జీవనగమనంలో
గమ్యందాకా నడచివస్తా
గగనమైనా, గరళమైనా
నీతోనే సాగిపోతా
మబ్బులమాటున
గాలితెమ్మెరవైతే
హిమశిఖమై నిన్నందుకుంటా
పచ్చని పచ్చికపై పిల్లగాలివైతే
విరిజనై దిగివస్తా
అనంతవిశ్వం నీ
జీవిత చదరంగమైతే
పాలపుంతై దారిచూపుతా
ఎడారితో ఒంటరివైతే
ఒయాసిస్సునై ఒదార్పునిస్తా!
కళ్ళుమూసుకుంటేనే
కలలనుకున్నా
కళ్ళుతెరచినా పగటికలలై
వెంట తరుముతున్నాయి.

--పి. సునీత
Hyderabad, AP

## రంగవల్లి

-శ్రీమతి చాముండేశ్వరి కనకరాజు వల్లూరి, No. Brunswick, NJ




# KALA-BHAVAN

( School of Indian Dances )



is glad to announce that
***KUCHIPUDI*** dance
classes are being conducted by

**Indira Sree Ram**
(Disciple of Vempati Chinna Satyam)

***at New Jersey, Queens,
Long Island and Connecticut***

**We are also holding a "KUCHIPUDI" DANCE SUMMER CAMP.**
**Please call for further information and for the nearest location to you.**

**516-775-1389** **203-847-3785** **908-985-5156**

# ఎవరురా గతి నీకు?

–ఓగేటి ఇందిరాదేవి, **Hyderabad A.P.**

అడ్రసు సరి చూసుకుంటూ వచ్చాడు కరుణాకరం. ఇంటి ముందు చిన్న షామియానా వేసి వుంది. ముందు గదిలోనించి మంగళ వాయుద్యాలు వినిపిస్తున్నై. మంచి బట్టలు కట్టుకున్న ఆడవాళ్ళు ఒక్కొక్కరే వస్తున్నారు.

సంగతేమిటో అర్థం కాలేదు కరుణాకరానికి. పట్టు పరికిణీ కట్టుకుని ఇంట్లోకెళ్తున్న ఒక అమ్మాయిని ఆపి 'అమ్మాయీ! ఇది మంగళాంబగారిల్లేనా?' అని అడిగాడు.

'ఔనండి, ఇవాళ రాత్రికి వాళ్ళమ్మాయి పెళ్ళి. ఇప్పుడు పెళ్ళికూతుర్ని చేస్తున్నారు. మీరు మగపెళ్ళివారా?' అని అడిగింది.

ఇంతలో ఎవరో పిలవటంతో వెళ్ళిపోయిందా అమ్మాయి. పవిత్ర పెళ్ళా? తనని పసిపిల్లగా చూసి నిన్న మొన్న అయినట్టుంది. తనకూతురు పెళ్ళి కూతురుగా ఎలా ఉందో? రక్త సంబంధం అంటే ఇదేనేమో. చాలాకాలంగా భార్యా పిల్లల్ని చూడాలని తపించి పోయినా రాలేకపోయాడు. సరిగ్గా పిల్ల పెళ్ళి సమయానికి వచ్చాడు. కానీ మంగళ తనని లోపలికి రానిస్తుందా? కనపడితే మొహాన పేడనీళ్ళు కొట్టదూ?

............

'వెళ్ళు, వెళ్ళిపో ఇక్కడ్నించి. పెళ్ళామంటే తంతే నోరెత్తకుండా పడివుండాలి. నీకన్నీ ఆరాలు కావలిటే! నేను మగవాడ్ని ఎంతోమంది ఆడవాళ్ళతోనైనా తిరుగుతాను. నా జీతం నా ఇష్టం వచ్చినట్టు ఖర్చు పెట్టుకుంటాను. పండక్కి నీ పిల్లలకి బట్టలు కుట్టించలేదని అంత గొడవ చేస్తావా ఇంతోటి పిల్లలకి? కన్నావులే ఈసురోమంటున్న పిల్లలిద్దరు. చూడూ ఇంక ఈ ఇంటి ఛాయలకి రాకు. అర్థమైందా పో. నీ దిక్కున్న చోట చెప్పుకో.' అని మంగళని నెట్టి తలుపు వేసుకున్నాడు కరుణాకరం. ఉయ్యాల్లో వున్న పవిత్ర కిటికీ లోనించి అంతా చూస్తున్న కశ్యప్ పెద్దగా ఏడవటం మొదలు పెట్టారు.

మంగళ కడుపులో పేగులు మెలితిప్పినట్లైంది. అసలే పిల్లలకి సరైన పోషణ లేదు. కాసిని పాలల్లో బోలెడు నీళ్ళు కలిపి పిల్లలకిస్తున్నది ఆకలేసి వాళ్ళు ఏడుస్తుంటే. నీళ్ళు పోసేటప్పుడు సబ్బు లేక ఒక్కోసారి శనగపిండి కూడా లేక చర్మ వ్యాధులొస్తే, చిరిగిపోయిన బట్టలు వేసుకుంటే, ఆ పిల్లల్ని అంతా దూరంగా ఉంచేవాళ్ళు 'ఛీఛీ మా ఫ్రెండ్స్ పిల్లలు గుమ్మడి పండులా ఉంటారు. ఈ దరిద్రగొట్టు ముదనష్టపు పిల్లల్ని కన్నావేమిటే?' అని పెళ్ళాన్ని తిట్టేవాడు కరుణాకరం. గిలగిలలాడి పోయేది మంగళ.

పిల్లల్ని మాడ్చి తను కడుపు మాడ్చుకుని మొగుడికి మాత్రం సుష్టుగా వండి పెట్టాల్సొచ్చేది ఆమెకి. అతని సుఖాల విషయంలో ఏమాత్రం అజాగ్రత్తగా వున్నా, మంగళ వీపు పగిలిందన్నమాటే.

పిల్లల్ని దభీదభీమని బాదుతున్నాడు కరుణాకరం. 'అమ్మా! అని ఏడిచారంటే చీరేస్తాను.' అని అరుస్తున్నాడు. మంగళ గభాల్న దొడ్డివేపు పరిగెత్తింది. నయమే వంటింటి తలుపు తీసివుంది. పక్కనే వున్న పచ్చడి బండ ఒక చేత్తో పట్టుకుని దానికి చీర చుట్టింది. లోపలికి వెళ్ళింది. పిల్లలు 'అమ్మా అమ్మా' అని చుట్టుకున్నారు తల్లిని.

'నా పిల్లల్ని నాకిచ్చెయ్యండి తీసుకెళ్ళిపోతాను.' అన్నది. కరుణాకరం ఆశ్చర్య పోయినాడు. పిల్లల్తో పాటు మీ దగ్గరే పడివుంటాను' అని బతిమాలటానికి లోపలికొచ్చిందేమో అని ఆశపడ్డాడిందాక. పిల్లల్ని తీసుకుపోయి ఎలా పోషిస్తుందో దీని ఎస్సెల్సీ చదువుకి? పుట్టింటివాళ్ళు కటిక దరిద్రులు. ఏమిటో దీని ధైర్యం అనుకున్నాడు.

'ఇవ్వనని చెప్తే వినపట్టంలా? దొంగలా వచ్చావా ఇంట్లోకి, చచ్చినా ఇవ్వను పిల్లల్ని.' అన్నాడు బెదిరింపుగా పైకి. ఎందుకంటే ఆమె ఇంట్లో చేసినంత చాకిరీ ఏ వంటమనిషీ పనిమనిషీ కూడా చెయ్యరు. పైగా చాలా పొదుపు, చాలా సాధువు ఇట్లాంటి నౌకరు ఎంత డబ్బిచ్చినా దొరకదని లోపల తెలుసతనికి. తనతో తిరిగే ఆడవాళ్ళంతా డబ్బు కోసమే అనీ తెలుసు.

'ఇంకోసారి అడుగుతున్నా పిల్లల్ని ఇవ్వరా?' అంది. బూతులు మాట్లాడుతూ కొట్టటానికి వచ్చాడతను. మెరుపు వేగంతో పచ్చడి బండ తీసి భర్త తలమీద కొట్టింది. 'అబ్బా' అని అతను ఒరిగిపోగానే పిల్లలిద్దర్నీ రెండు చేతుల్లో ఎత్తుకుని బయటికి పరుగెత్తింది మంగళ. ఎట్లా వెళ్ళిందో గాని, తనంటే సానుభూతి చూపించే కామాక్షి టీచర్ గారింటిదాకా వెళ్ళి స్పృహ తప్పి పడిపోయింది. పిల్లల ఏడుపులకి బయటికి వచ్చిన టీచర్ మంగళని తోటి వాళ్ళ సాయంతో ఇంట్లోకి తీసుకెళ్ళింది. ముందు మొహాన నీళ్ళు చల్లి తర్వాత ఇంత కాఫీ ఇచ్చిందావిడ. పిల్లలకి పాలు కలిపి ఇచ్చింది.

అప్పటికి కాస్త తేరుకున్నది మంగళ ఏడుస్తూనే సంగతంతా చెప్పింది. మా ఆయన మనిషి కాదు పశువు కంటే హీనుడు.

'సరే నేనిప్పుడే మనిషిని పంపి అతను బతికున్నాడో లేదో చూసి రమ్మంటాను' అని ధైర్యం చెప్పింది.

పక్కింటబ్బాయి వచ్చి కరుణాకరం గారు తలకి కట్టు కట్టించుకోవడానికి హాస్పిటల్‌కి వెళ్ళారని కబురు తెచ్చాడు.

'అమ్మయ్య చావలేదు, నా మీద హత్యానేరం పడలేదు. కామాక్షమ్మగారూ! నన్నిప్పుడేం చెయ్యమంటారో చెప్పండి. మీరు తప్ప నాకు దిక్కు లేదు.' అని అడిగింది మంగళ.

'ఆడవాళ్ళకి ఆర్థిక స్వాతంత్ర్యం చాలా అవసరమమ్మా దానికి చదువే మార్గం. మీ వాళ్ళు ఎస్సెల్సీతో చదువు ఆపు చేయించి పెళ్ళి చెయ్యకపోతే బావుండేది. సరే గత జల సేతు బంధనం దేనికి గాని, నువ్విక్కడున్నావని మీ ఆయన పసిగడితే ప్రమాదం. చంపినా చంపుతాడి సారి. నిన్ను ప్రజ్ఞకి పెళ్ళాడాడు గాని కూడుబెట్టటం కులానే లేదన్న తత్వం అతనిది. నువ్వు మా పుట్టింటికెళ్ళు. అడ్రసిస్తాను.' అన్నది కామాక్షి. ఆవిడ పుట్టింట్లో వంట చేసి పెట్టేది మంగళ. అంబర్ చరఖా సెంటర్లో చేరి వడకడం నేర్చుకున్నది. ప్రైవేట్‌గా పరీక్షలకి కట్టి పాసవుతూ వచ్చింది. ఆమెది ఒకటే దీక్ష, తపస్సు. తను చదువుకుని ఉద్యోగం చెయ్యాలి. తన పిల్లలకి కడుపునిండా అన్నం పెట్టుకోవాలి. వాళ్ళు పెద్దవాళ్ళయ్యాక తనలాగ కష్టపడకూడదు. అని మంగళ రాత్రింబవళ్ళు శ్రమ పడింది. కామాక్షి ఎప్పటికప్పుడు మంగళ కష్టసుఖాలు కనుక్కుంటుండేది. కామాక్షి భర్త కూడా చాలా మంచివాడు. నడి పాతబడ్డ చీరల్ని మంగళకిచ్చేదామె. కామాక్షి పుట్టింటివాళ్ళు కూడా ఆమెని ఆప్యాయంగానే చూసుకోవటం మంగళ అదృష్టం. ఆమె హాస్టల్లో వంట చేసేది. అటెండరుగా పనిచేసింది. కామాక్షి సహాయం సలహాల ద్వారా పిల్లలిద్దర్నీ హాస్టల్లో చేర్పించింది. వాళ్ళూ బాగానే చదువుకుంటున్నారు. నిరంతరం పిల్లలకోసం శ్రమ పడుతూ పది హేడేళ్ళు వేగించింది మంగళ.

కామాక్షి కొడుకు కిషోర్ ఆ సంవత్సరమే బాంక్ ఉద్యోగంలో చేరాడు. సెలవులకి అమ్మమ్మ గారింటికెళ్ళినప్పుడల్లా కశ్యప్, పవిత్రలతో ఆడుకుంటూ వుండేవాడతను. వయసు వచ్చే కొద్దీ కుందనపు బొమ్మలా మెరిసిపోతున్న పవిత్ర అంటే ఇష్టం పెరిగి పెళ్ళిదాకా వెళ్ళింది. అది గ్రహించిన కామాక్షి తనంతట తానే వెళ్ళి మంగళనడిగింది 'నీకూతుర్ని మా అబ్బాయికి ఇచ్చి పెళ్ళి చేస్తావా?'అని.

ఆనందంతో, కృతజ్ఞతతో భావావేశంతో కామాక్షి కాళ్ళ మీద పడిపోయింది మంగళ. 'ఆ!ఆ ! వియ్యపురాలు కాళ్ళ మీద పడిపోవాలని ఏమన్నా ఆనవాయితీ వుందా మంగళా! అయితే నువ్వు లే మరి నీ కాళ్ళమీద నేను పడతాను' అంటూ నవ్వింది కామాక్షి

'నాపాలిట కంచి కామాక్షీ! దేవతలకి దణ్ణాలు పెడతారు గాని భక్తులకెవరూ పెట్టరు. కాని ఈ బీద వియ్యపురాలి దగ్గర లాంఛనాలివ్వడానికన్నా డబ్బు లేదే, ఏ ముద్దూ ముచ్చటా తీర్చలేదే. ఏదో గంతకి తగిన బొంత చాలదుటమ్మా నా కూతురికి' కన్నీళ్ళు తుడుచుకుంటూ అన్నది మంగళ.

"చదువుల సరస్వతి, అపరంజి బొమ్మ నీ కూతురు. నాకు లాంఛనాలూ కట్న కానుకలూ అన్నీ నీ కూతురే. నువ్వు పెట్టిన ఆంక్షల్లో, నీ క్రమశిక్షణలో పెరిగిన పిల్ల, బుద్ధిమంతురాలు. ఊరికే ఇన్‌ఫీరియారిటీ ఫీలవకు. మూడు నెలల్లో మంచి ముహూర్తం పెట్టిద్దాం. ఆ రిజిస్టర్డ్ మారేజ్ అంటే బానే వుంటుంది గాని మా అబ్బాయి, మా వారూ ట్రెడిషనల్ మారేజ్ అంటే ఇష్టపడుతున్నారు. ఆడంబరంగా వద్దు. వీలైనంత సింపుల్‌గా చేద్దాం. మా అన్నా వదినా కన్యాదానం చేస్తారులే. ఆ దిగులు పెట్టుకోకు. చీరలు మా కోడలికి నేనే కొంటాను.' అని చెప్పింది కామాక్షి.

'నీ ఇష్టం వచ్చినట్లే కానీండమ్మా. నీ కోడలూ, నీ కొడుకూ నీ సంబరంలో నేనూ పాలు పంచుకొంటాను. అన్నట్లు కశ్యప్ చండీఘర్ వెళ్తున్నాడు ఉద్యోగంలో చేరటానికి తెలుసుగా' అన్నది మంగళ.

'ఇప్పుడెక్కడి కెళతాడు, చెల్లెలి పెళ్ళి అయ్యాకే అన్నగారి ఉద్యోగ ప్రయాణం. స్నాతకంలో గడ్డం కింద బెల్లమ్ముక్క పెట్టి బతిమాలద్దూ కశ్యప్ మా అబ్బాయిని?' అన్నది కామాక్షి.

మంగళ చాలా ఏళ్ళ తర్వాత పకపకా నవ్వింది. హాయిగా నవ్వింది.

'సెలవు పెట్టి వస్తాళ్ళే చెల్లెలి పెళ్ళికి' అన్నది ఆనందంగా.

......

గుర్తొచ్చింది గతం అంతా. కళ్ళు తుడుచుకుని శాలువా కప్పుకున్నాడు. లోపలికి వెళ్ళాలా వద్దా? అని తటపటాయించేంతలో ఒక చక్కని చుక్క, పట్టు చీర కట్టుకున్న అమ్మాయి బయటికొచ్చి స్నేహితురాళ్ళని రిసీవ్ చేసుకుంది. నవ్వుతూ మాట్లాడుతోంది.

'పెళ్ళి కూతుర్ని చేసే టైము అయిందటమ్మాయ్ తొందరగా రామ్మా' అంటూ బయటికొచ్చింది మంగళ. పెద్ద జరీ అంచు నేతచీర కట్టుకున్నది మంగళ. ముడి వేసుకుని పూలు పెట్టుకుంది. ఎంత కళకళలాడుతున్నది. ఈ మాణిక్యాన్ని చేజేతులా పోగొట్టుకున్నాడు. ఇచ్చకాల మాటలు చెప్పిన వాళ్ళు, డబ్బంతా తీసుకున్నవాళ్ళు, తన చుట్టూ తిరిగిన వాళ్ళూ, అందరూ వదిలేశారు. అనుబంధానికి దూరమైపోయాడు. ఆత్మీయతకి మొహంవాచి పోయినాడు. రత్నాల్లాంటి పిల్లల్ని కాల దన్నుకున్నాడు. ఈ ముసలి తనంలో ఒక్క పలకరింపుక్కూడా మొహం వాచి పోవాల్సి వచ్చింది ఆ మంచి డ్రెస్సులో హుందాగా అటూ ఇటూ తిరుగుతున్న అబ్బాయి తన కొడుకు కశ్యప్. ఆ బంగారు తల్లి పవిత్ర తన కన్న బిడ్డ. ఒర్పుకి మారు పేరైన మంగళ తన ఇల్లాలు. కాని ఇప్పుడు తనకెవరూ లేరు. కాదు తనే ఎవరికీ లేడు. ఏడుపొచ్చింది అతనికి................ ✿


# CALL INDIA FOR 59¢ / MIN

ANYTIME 24 HRS. / DAY - 7 DAYS / WK.

| Country | ¢/minute | Country | ¢/minute |
|---|---|---|---|
| Australia | 49 | Japan | 59 |
| Canada | 29 | Singapore | 59 |
| Hong Kong | 59 | UK | 39 |
| Bahamas | 59 | Norway | 59 |
| France | 59 | Switzerland | 59 |

(Minimum Purchase $100 & $5
Processing fee = 170 Minutes to India)

No Activation Fees
No Added Surcharge
No Switching Present Carrier
No Monthly Fees
No Fine Print
No Minimum Usage Required

SEND YOUR CHECK OR MONEY ORDER TO:

U.S. Universal INC.
N5152 Summit Drive
Fond du Lac, WI 54935

1-800-929-9996
Tel: 414-929-8696
Fax: 414-922-7024

Laxman Kailas, President

DOMESTIC LONG DISTANCE LOW RATE CARDS ALSO AVAILABLE

# VIJAYA CORALS

CORALS/PINK CORALS,JADES,PEARLS

*AMERICAN DIAMONDS,RUBIES,SAFFIRES,EMERALDS*
*TURQUOISE,TIGER EYE,HEMATITE,GARNETS*
CORAL ROSES,JADE LEAVES
GRADUATED CULTURED PEARL NECKLACES
*OTHER COSTUME JEWELRY*

AT DISCOUNT PRICES

CALL VIJAYA
BY APPOINTMENT ONLY
MAIL ORDERS ACCEPTED
(718) 523-4022

*With Best Compliments from* THOGA VISWAM

# Viswam Financial Services

Financial Strategies for the 90's

✦ Business ✦ Executive
✦ Professional ✦ Personal

**Compensation**
**Benefit**
**Investment**
**College Funding**
**Pre-Retirement**
**Estate**
**Planning**

## VISWAM FINANCIAL SERVICES

25 Mechanic St.
Red Bank, NJ 07701
☎ (908) 530-9312

826 Inman Ave.
Edison, NJ 08820,
☎ (908) 396-4860

Our *Financial Services Team* is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer) quality PROFESSIONAL, FINANCIAL, INVESTMENT AND INSURANCE SERVICES.

We are associated with the NORTHWESTERN MUTUAL LIFE and a large number of other *Quality* Insurance carriers and Investment Firms.

### INSURANCE PRODUCTS

- Life Insurance
- Insured Savings Plan
- Disability Income Plan
- Children's Education Plan
- Health Insurance Plan
- Visitors' Medical Insurance

### RETIREMENT PLANS

- IRA and Keogh Plans
- Pension Plan
- Profit Sharing Plan
- 401(k) Plan
- Funding Options - Securities and CDs


### INVESTMENT PRODUCTS

- Stocks, Bonds, Mutual Funds
- C.Ds, Money Market Funds, Zero Coupon Bonds

### ANNUITIES

- Fixed & Variable

You can call us with complete confidence that you are getting the best.
Our mission is to enhance the overall financial well-being of our clients.



Sekhar Vemparala MBA, CFP

# American Express Finanical Advisors Inc.

# When You Empty Your Desk, Should You Empty Your 401(k)?

Regardless of why you left your job, don't leave your 401(k) behind; it could limit your options and restrict your financial flexibility at a time when you may need it most.

Discuss your changes and your options with someone who's part of your future, not your past. Call today for a free, no-obligation consultation.

*Personal advice for personal change.*


**Sekhar Vemparala MBA, CFP**

61, South Paramus Road, Mack Center IV, Paramus NJ 07652

**(800) 437-8526**


AMERICAN EXPRESS®

FINANCIAL ADVISORS

# Shanthi Travel, Inc.

194 DIAMOND BRIDGE AVENUE
HAWTHORNE, NEW JERSEY 07506

**Phone: (201) 423-4444**
**Fax: (201) 423-4459**

AUTHORIZED AGENT FOR AIR INDIA
DELTA, LUFTHANSA & SINGAPORE AIRLINES

FRIENDLY & COURTEOUS SERVICE

FULLY COMPUTERIZED

WE SPEAK TELUGU, HINDI, KANNADA & URDU

ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL

TICKETS SENT BY FEDERAL EXPRESS FOR NEXT DAY DELIVERY

COMPLETE VACATION & BUSINESS TRAVEL

Please call
**Satyam Srikonda CTC**
**Shanthi Srikonda CTC**

**HOURS**

Mon. – Fri. : 10 am - 6 pm
Saturday : 10 am - 2 pm

PLEASE CALL (201) 423-4444 ANY TIME FOR EMERGENCIES

AMERICAN EXPRESS **Travel Agency** Representative

Member
ASTA
American Society of Travel Agents